


# త్రిశతి బాష్యాలు -సంధ్యా యల్లాప్రగడ

# శ్రీమాత్రే నమః

కామేశ్వరీ పరామీడే కాదిహాది స్వరూపిణీ।
మాతృకావర్ణ లిప్తాంగే మహా శ్రీచక్ర మధ్యగాం॥

వందే గురు పదద్వంద్వం అవాఙ్మనస గోచరమ్ !
రక్తశుక్ల ప్రభామిశ్రం అతర్క్యం త్రైపురం మహః !!

సృష్టికి మునుపు పరమేశ్వరుడు ప్రకాశరూపుడై ఉన్నాడు. ఆయనకు సృష్టి చెయ్యాలన్న కోరిక కలిగింది. ఆ కదలికే శక్తి. ఆమె విమర్శరూపిణి. పరమేశ్వరుని కోరికే కామము. కాబట్టి ఆయన మహాకామేశ్వరుడయ్యాడు.
అమ్మవారు కామేశ్వరయ్యింది.
ఆ తల్లి త్రిపుర సుందరి. ఆమె గురించి చెప్పేది త్రిపురసుందరీ విద్య.
త్రిపురాలంటే మూడుపురాలు. మానవ జీవితంలోని అన్నీ మూడులను అమ్మవారే నడుపుతారు. అవి స్థూల సూక్ష్మ కారణ శరీరాలు, జాగ్రత్, స్వప్న, సుషుప్తి, సత్వరజోతమో గుణాలు ఇలా ఎన్నో మూడులను ఆ తల్లి శాసిస్తుంది.
అమ్మవారిని గూర్చి చెప్పే విద్య శ్రీవిద్య. విద్యలలో విశిష్టమైనది కాబట్టి "శ్రీ" విద్య. మహోన్నతమైన విద్య అన్నమాట. ఇదే ఆత్మవిద్య.
లలితానామాలలో చెప్పారు కూడా వశిన్యాది దేవతలు "ఆత్మవిద్య మహావిద్య శ్రీవిద్య" అని.
అందులో ముఖ్యమైన మహా మంత్రం పంచదశి. ఇది గుప్తగాయత్రి.
పంచదశి అంటే పదిహేను అక్షరాలు.
ఈ అక్షరాలన్నీ అమ్మ స్వరూపాలే. ఇవి మహా శక్తివంతమైనవి. గురువు ద్వారా ఉపదేశం పొంది సాధన చెయ్యాలి.

ఈ మంత్రరాజ్యం మూడు ఖండాలుగా ఉంటుంది. వాగ్బవ కూటం, కామరాజ కూటం,శక్తి కూటం అంటారు. అమ్మవారి స్వరూపమే ఈ మహామంత్రం.

అమ్మవారి లలితా సహస్రనామాలు ఎంత ముఖ్యమైనవో అంతే ముఖ్యమైనవి త్రిశతి నామాలు.
త్రిశతి అంటే మూడు వందలు. పదిహేను అక్షరాల మహామంత్రంలో ప్రతి అక్షరానికీ ఇరుపై నామాలు చొప్పున మొత్తం మూడు వందల నామాలతో అమ్మను ధ్యానించటము.
ఈ త్రిశతి నామాలు హయగ్రీవుస్వామి అగస్త్యులవారికి చెప్పారు. ఇవి రహస్యాతి రహస్య నామాలు.
వీటిని శ్రద్ధగా జపించుకుంటే సాధకులు మోక్షం పొందటం తథ్యం. అంటే స్వస్వరూప జ్ఞానమిచ్చే నామాలన్న మాట ఈ నామాలు

ఇవి మనకు బ్రహ్మాండపురాణంలో కనపడుతాయి. సంస్కృతంలో ఉన్న ఈ c జగద్గురువులు శంకరభగవద్పాదులు రచించారు.

మా పూజ్య గురుదేవులు కంచిలో కామాక్షీ అమ్మవారి సమక్షంలో ఒక్కసారి ప్రవచించారు.
ఈ త్రిశతి నామాలన్నీ ధ్యానానికి లభ్యం. అంటే ఏ నామానికైనా మనం ఓం ముందు నమః చివర కలుపుకొని  సాధన చేసి జీవికను పండించుకోవచ్చునని పెద్దల మాట.

ఈ విద్యను లోకంలో రకరకాలుగా సాధన చేస్తారు. అందులో పన్నెండు రకాల విధానాలున్నాయి.
వీటిలో  ముఖ్యమైనవి
కాది విద్య, సాదినిద్య, హాది విద్య.

క అక్షరంతో మొదలైతే మంత్రము అది కాది విద్య.  హ అక్షరంతో మొదలవుతే అది హాది విద్య. హది విద్య లోపాముద్రాదేవి సాధన చేసింది.
కాది విద్య  మన్మథుడు సాధన చేశాడు.
మనకు ప్రచారంలో  కాది విద్య యే ఉంది.
ఈ స్తోత్రం కూడా కాది విద్య పరంగా చెప్పబడింది.

ధ్యానం
అతిమధురచాపహస్తా
మపరిమితామోదబాణసౌభాగ్యమ్॥
అరుణామతిశయకరుణా

మభినవకులసుందరీం వందే॥

చెరుకువిల్లు, పూల బాణాలు ధరించిన
అతిశయించిన కరుణయే రూపు దాల్చిన ఆ త్రిపురసుందరికి నమస్కారం.

కకార రూపా కల్యాణి కల్యాణగుణశాలినీ।
కల్యాణ శైలనిలయా కమనీయా కలావతీ॥

1. కకారరూప...
అక్షరం అమ్మ స్వరూపం.
అమ్మ "క" వర్ణ రూపిణిగా చెప్పబడింది.
కకారం తో మొదలయ్యే విద్య/మంత్రం ఏది ఉన్నదో ఆ స్వరూపం అమ్మ. అంటే పంచదశి మంత్ర స్వరూపమే అమ్మవారు.
శంకరులు రచించిన మాతృకా మంత్రమాలస్తవం కూడా కకారంతో మొదలవుతుంది.
క- వర్ణమంటే జ్ఞానప్రధాత. అంటే విద్య ను ప్రసాదిస్తుందని మరో అర్థం చెప్పుకోవచ్చు.
మాతృకావర్ణ రూపిణి అని అమ్మ నామం.
అన్ని అక్షరాలు అమ్మ స్వరూపమే.

యజ్ఞం, యోగం, యతుల
హృదయమందు ఏ శివరూపం కామించబడుతుందో అది క,ఆకారరూప శివరూపం అని త్రిపరతాపనిఉపనిషత్ లోచెప్పబడింది. మరి శివుడు కాముడా కామదహననడా?అంటే కృపారూపమైన కాముని రూపమైన పరమేశ్వరుడు వలన సృష్టి జరిగింది. సమాధి స్థితిలో కామదహననడు అయ్యాడు ఆ పరమేశ్వరుడు. ఆయన సత్యకాముడు, సత్యసంకల్పమైన వాడు పరమేశ్వరుడు. ఆయన శక్తి కామేశ్వరి.
కాముని నుంచి మాతృకా వర్ణాలు వచ్చాయి. అంటే అన్ని శబ్దాలు ఆ పదిహేను అక్షరాల నుంచి పుట్టాయి.
ఈ పదిహేను అక్షరాలలో మొదటిది కకారం. సృష్టికి మొదలుపెట్టినది కకారం తో యని అర్థం.
సృజనాత్మకశక్తియే కకారము.
హిరణ్యగర్భుని కూడా "క" అంటారు. అనగా బ్రహ్మ దేవుడే.

క అంటే శిరస్సు అని అర్థం. శిరస్సు అంటే సహస్రారం మూడు అడుగుల పైన పరమేశ్వరుడు నిలయమై

ఉంటాడు. అక్కడ అమ్మవారు శివునితో కూడి ఉంటుంది. అంటే శిరస్సులో అమృతముంటుంది. అంటే అందరి శిరస్సులలో ఉన్న అమృత స్వరూపమే ఆ తల్లి కకారరూపి.
ఓంకకారరూపాయైనమః అని ధ్యానం చెయ్యవచ్చు ఈ నామాన్ని.

@@@@@@@@@@

2. కల్యాణి

కల్యాణి అంటే ఆనందం, సుఖం. ఆనందమే రూపం దాల్చిన అది కల్యాణి. విజ్ఞానమానందం బ్రహ్మ యని ఉపనిషత్తులో చెప్పబడినట్లు బ్రహ్మం విజ్ఞాన స్వరూపం, ఆనందం స్వరూపం. శృతులు చెప్పిన బ్రహ్మ లక్షణాలు కూడా ఇవే.
ఆనంద స్వరూపంలో ఏది ఆనందం అంటే, మనకు ఆనందం గురించి తైత్తిరీయంలో చెప్పబడింది. బ్రహ్మనందం గొప్ప ఆనందం. అటువంటి ఆనందం ఇస్తుంది కకారరూపిణి అయిన అమ్మవారు.
కల్యాణి అంటే వేదం. వేదవిద్య యే కల్యాణి.
కల్యం అంటే శబ్ధం అన్న అర్థమున్నది. శుభంకరమైన శబ్ధంను ఎవరు పలికిస్తున్నారో వారే కల్యాణి.
పరబ్రహ్మ స్వరూపిణి అయిన అమ్మవారు వేదమే. వేదసారమూ ఈ తల్లే. ఆ ఆనందస్వరూపం కల్యాణి.
ఓం కల్యాణ్యే నమః అని ధ్యానం చెయ్యవచ్చు.

--------------------------------

కల్యాణగుణశాలినీ

కల్యాణ గుణములు కలది. కల్యాణ గుణములను ప్రకాశింపచేయునది.
మాయ అమ్మవారి మరో రూపం. మాయతో కలిసి చేసే ఆరాధన సగుణ బ్రహ్మం. మాయలేనిది నిర్గణ బ్రహ్మం. మనము ఉపాసించే బ్రహ్మం కల్యాణ గుణములతో ప్రకాశించే గుణములన్న అమ్మవారిని సేవించాలి. ఆ దివ్యగుణములు ఆ ఉపాసకునికి కూడా వస్తాయి. అలాగే ఎవరు ఆ గుణములు తెలుసుకోగలడో అతనే అమ్మను సేవించుకుంటాడు. దైవీ సంపదను పెంచుకోవటమే సాధన. అప్పుడే అమ్మను గుర్తించగలడు.
కల్యాణ గుణములంటే సుఖకరములగు గుణములు. సత్యకామం, సత్యసంకల్పం, సర్వఈశాన్యత, సర్వాధిపత్యం,

వామనీత్వం- వామనీత్వం అంటే పుణ్యకర్మఫలంను ఇచ్చే గుణము వామనీత్వం. ఇవి కల్యాణ గుణములని ఉపనిషత్తు తెలుపుతున్నది.

ఈ గుణాలన్నీ అమ్మ వలన శోభిస్తున్నాయి.

కల్యాణగుణముచే శోభిస్తున్నది అంటే ఈ గుణము వలన శోభ కాదు, ఆ గుణములు అమ్మను ఆశ్రయించి శోభిస్తున్నాయి.

సాధకుడు జగన్మాత అయిన శుద్ద చైత్యాన్యాని ధ్యానిస్తూ తానే ఆ చైతన్యమవనతాడు తుదకు.

ఓం కల్యాణగుణశాలిన్యై నమః

———-

కల్యాణశైలనిలయా

శైల అంటే సాంద్రం. శైల అంటే శిల.

కల్యాణముంటే ఆనందం. అంటే ఆనందం శిలలా గడ్డకట్టుకుపోయింది.

ఆమె ఆనంద స్వరూపంగా ఉన్నది. ఆనందం వస్తువులలో లేదు. వస్తువులలో దొరుకుతుందని అనుకోవటం భ్రాంతి. ఆనందం శైలరూపంలో ఉన్నది. ఎక్కడ? కైలాసంలో ఉంది.

కైలాసం మంటే పరమ ఉన్నతం, అదే ఆత్మ.

మరొక అర్థం మేరు పర్వతం మధ్య ఉన్నది కల్యాణ శైలం అంటారు. అందుకే లలితా నామాలలో సుమేరు శృంగమధ్యస్థా అన్న నామముంది. ఆ భావన ఇక్కడ చేసుకోవచ్చు.

ఓం కల్యాణశైలనిలయాయే నమః.

—————-

కమనీయ

ఆనందకరమైనది కమనీయ. ఆమె పరమ ప్రేమాస్పద. కామించ తగినది కమనీయ. కోరుకోతగ్గది కమనీయ. వస్తువులో ఉన్న ఆనందం కోసం కోరుకుంటారు. కాబట్టి వస్తువుకు అతీతంగా ఆనందం సమానమే. అట్టి

ఆనందం శుద్ధరూపమే అమ్మవారి.

కమనీయ అంటే ఇష్టమైనది.

ప్రియమైనది అందరికీ ఆనందం కలిగిస్తుంది.

ఆనందం అను వస్తువను అనుభవించటం వలన రాదు. ఆ వస్తువు కు ఆత్మ వలన ఆనందం కలిగుతుంది.

ఓం కమనీయయ్యై నమః

———-

కలావతీ ;

ప్రకృతిలో వ్యాపించి ఉన్నది కలలున్నాయి. కల అంటే భాగాలు. అమ్మవారు ఈ కలలంతటా వ్యాపించి ఉంది. కానీ దేనికి అంటదు. ఈ కలలు పదిహేను. ఈ పదిహేను తిథులు.

పంచదశి పదిహేను అక్షరాలు. పదిహేను తిథినిత్యాదేవతలు. వారు కామేశ్వరి, భగమాలినీ, నిత్యక్లిన్నే, భేరుండే, వహ్నివాసిని, మహావజ్రేశ్వరీ, శివదూతి, త్వరితే, కులసుందరీ, నిత్యే, నీలపతాకే, విజయే, సర్వమంగళే, జ్వాలామాలిని, చిత్రే, మహానిత్యే. వీరు చంద్రకళా రూపాలు. వీరే కాలం. కల యే కాలం.

ఈ పదిహేను కలలే పంచదశి.

కల రూపంలో ఉంటూ కలలను నడిపిస్తూ ఉన్నది కాబట్టి కలావతి. ఈ పదిహేను తిథులే పంచదశీ మంత్రం లోని పదిహేను అక్షరాలు.

ఈ పదిహేను కలలు చంద్రుని బట్టి మారుతూ ఉంటాయి. ఈ కలలో ఉంటూ మారని కల షోడశి.

మారే కలలు మారని అమ్మవారితో ఉన్నాయి కాబట్టి ఆమె కలావతి.

ఆమె వలన ఈ మార్పులు కనిపిస్తాయి.

ఈ పదిహేను తిథినిత్యాదేవతలూ అమ్మ షోడశి చుట్టూ ఉంటాయి.

మారుతున్న కాలంలో మారని ఆమె అంతర్లీనంగా ఉంది. షోడశి అంటే ఆత్మ స్వరూపిణి.

అంటే ఈ పదిహేను కలలను ఉపాసించి మారని ఆ ఆత్మ అయిన షోడశిని పట్టుకోవాలి. అందుకే శ్రీ విద్య ను కలావతి విద్య అనికూడా అంటారు.

ఓం కలావత్యే నమః

-------------------.

2.కమలాక్షీ కల్మషఘ్నీ కరుణామృతసాగరా
కదంబకాననావాసా కదంబకుసుమప్రియా॥

కమలాక్షీ:

అమ్మవారి రూప ధ్యానం.
రూపములో కళ్ళు ప్రధానం. రూపంలో మనం ముందుగా గమనించేది కూడా అక్షులే.
అనంతమైన అక్షులు అమ్మవి. విశ్వమంతా చూస్తూ ఉంటాయి, కాబట్టి ఆమె విశాలక్షి.
కమలము వంటి కన్నులు కలది కాబట్టి కమలాక్షి.
'కమలా ఈక్షతేయేయ' - ఏ తల్లి లక్ష్మి దేవిని ప్రేరేపిస్తుందో, తన చూపుతో లక్ష్మలను ప్రసాదించునదో ఆమె కమలాక్షి. అంటే ఆమె తన చూపులతో మహదైశ్వరమును ఇస్తుంది. తన భక్తులను చూసుకోమని లక్ష్మికి చెబుతుంది. అంటే అమ్మను ధ్యానించటం ద్వారా సర్వలక్ష్మలూ లభిస్తాయి.
అక్షి అంటే వ్యాపించునది అని మరో అర్థం. కమలం అంటే సహస్రారం అని చెప్పబడుతుంది. అంటే సహస్రారంలో నివాసముండే తల్లి ఈమె. సహస్రారం వికసితమైన స్థితి జ్ఞానికుంటుంది. మూసుకున్న కమలం అజ్ఞానిని సూచిస్తుంది.
అందుకే చూడండి, బౌద్ధ శిల్పాలలో తల పైన విచ్చుకున్న పద్మం మనం గమనించవచ్చు. అంటే ఆయన జ్ఞాని యని అర్థం.

సరే, సహస్రారానికి వెళ్ళాలంటే చక్రాల గుండా వెళ్ళాలి. చక్రాలనే కమలాలు అంటారు. మూలాధారం నుంచి సహస్రం వరకూ వ్యాపంచిన చైతన్యం ఈ తల్లే.
సుగుణ అర్థం కమలముల వంటి కన్నలున్న తల్లి యని,
నిర్గుణ అర్థం సహస్రారంలో, అన్ని చక్రాలలో వ్యాపించినది అని అర్థం.

మనం సగుణ పరమైన అర్థం, నిర్గుణ పరబ్రహ్మ పరమైన అర్థం చూసుకోవాలి ప్రతి నామానికి. అదే సాధన. నామాలు జపించినంత మాత్రాన సరిపోదు. భావం గ్రహించి ధ్యానములో ఆ భావమును మననం చెయ్యాలి. ఈ నామాన్ని ఓం కమలాక్ష్యై నమః అని చెప్పుకోవాలి.

__________-

కలుషఘ్ని

కల్మషములను అంటే పాపములను పోగొట్టుతల్లి. శుద్ధి ఇస్తుంది అమ్మ. తరువాత సిద్ధి కూడా కలుగుతుంది. భగవద్గీతలో భగవానుడు చెప్పాడు "జ్ఞానాగ్ని సర్వ కర్మాణి భస్మసాత్ కురచే తథా" అని జ్ఞానం వలన సర్వ పాపాలు భస్మమవుతాయి.

అలాగే,

"అహం తా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి" యని కూడా చెప్పాడు స్వామి భగవద్గీతలో. అంటే జ్ఞానం వలన సర్వ కర్మలు పోగొట్ట బడుతాయి. సూర్యుడు ఉదయించటం వలన సర్వ చీకట్లు ఎలా పోతాయో, అలా జ్ఞానం వికసిస్తే సర్వ అజ్ఞానపు చీకట్లు తప్పుకుంటాయి. అమ్మ అంతటి జ్ఞానమివ్వగలదు. అంటే అమ్మ విద్య- బ్రహ్మ విద్యే.

మానవునికి మాలిన్యం మూడు రకాలు. అవి

అణవ మలం, మాయిక మలం, కార్మిక మలం.

ఆత్మను తెలుసుకోకుండా అడ్డు పడేదంతా మలమే అనగా కాలుష్యమే.

అనాత్మను ఆత్మ అనుకోవటం అణవ మలం.

అంతేకాదు జన్మ జన్మ పాపాలను అనుభవించటానికి జీవుడు తెచ్చుకున్నది అణవ మలం.

ఉన్న ఒక్క ఆత్మను వివిధ రూపాలుగా భావించటము, ఇతరులతో సంపర్కం వలన కలిగే మలం - మాయిక మలం.

కార్మిక మలం .. చేస్తున్న పనుల వలన కలిగే అజ్ఞానం. అంటే విహిత నిషిద్ధ క్రియల వలన కలిగే మాలిన్యం కార్మిక మలం.

మనం చేసే పనులతో కార్మిక మాయిక మాలిన్యం తొలగించుకునే ప్రయత్నం చేస్తే మూడన మాలిన్యం అమ్మ తొలగిస్తుంది.

ఓం కలషఘ్న్యై నమః

---

కరుణామృతసాగారా

అనంతత్త్వం అగాధత్వం ఉన్నది సాగరం.
కరుణచే, కృపను రూపంగా ఉన్న అమృతం, కరుణామృత సాగరమే అమ్మ.
అమృతం అనగా శాశ్వతం అని కూడా అర్థం. అమ్మ కరుణ శాశ్వతం. కరుణ అంటే ఆనందం. అమ్మ దయే ఆనందం. ఆమె కరుణే అమృతం.
తల్లి కృప వలన అమృతం లభిస్తుంది. బ్రహ్మవిద్యే అమృతం. మనం దొరకపుచ్చుకోలేము. కేవలం అమ్మ అనుగ్రహం వల్లనే దొరుకుతుంది.

కరుణచే లభించే అమృతం ను తన రూపంగా యున్న తల్లి అని మరో అర్థం.
ఓం కరుణామృతసాగర్యై నమః

---

కదంబకాననావాస

ఇది అమ్మ చిరునామా. అమ్మ కదంబ వనములో నిత్య నివాసముంటుంది. మనము లలితా నామాలు చదువుకుంటూ ఉంటే కదంబ వనవాసిని అన్న నామం కూడా చదువుతాము.

మణిద్వీపంలో కదంబవనంలో ఉంటుంది.
కడిమిచెట్టును కదంబం అంటారు. కదంబానికి నీటిని ఆకర్షించి ఆ నీటిని వానగా కురిపించే గుణముంది. అమ్మవారు మనకు అందని అమృతాన్ని మన మీద కురిపిస్తుంది. కాబట్టి ఆమె కదంబకాననావాసి

మరో అర్థంలో చూద్దాం-

కదంబం అంటే దహరాకాశం.

శ్రీచక్రంలో బిందువు త్రికోణం మధ్య ఉంది.

త్రికోణం కు మూడు+ఒకటి (Three dimensional image) కోణాలుంటాయి.

ప్రతికోణంలో ఒకటి చొప్పున లింగాలు మొత్తం

నాలుగు ఆ త్రికోణంలో ఉంటాయి. లింగం అంటే పరమాత్మ కరుణనను అనుభవంలోకి

తెచ్చుకోవటం. నాలుగు లింగముల సమూహం ఎక్కడ ఉందో దానిని కదంబం అంటారు. అది కదంబ వనం.

ఆ కదంబ వనంలో ఉంటుంది అమ్మ.

ఈ త్రికోణం, బిందువు దహరాకాశంలో ఉన్నవి. దహరాకాశమంటే హృదయాకాశము అని అర్థమని చెప్పాము కదా. అంటే అమ్మ మన హృదయాకాశమే ఇల్లుగా చేసుకొని ఉంటుంది. ఎక్కడో కానలలో కాదు. కాబట్టి ఆమెను ధ్యానించ వలసినది మన హృదయాకాశమందే.

ఓం కదంబకాననావాసాయై నమః

——-________

కదంబ కుసుమప్రియా

కదంబ పువ్వులంటే అమ్మవారికి ప్రీతి.

వికసించిన జ్ఞానము పుష్పమంటారు.

యోగభూమికలో వికసించిన జ్ఞానము కదంబ కుసుమము. అంటే యోగులచే పూజించబడే తల్లి యని అంతరార్థం తీసుకోవాలి.

ఓం కదంబకుసుమప్రియాయై నమః

_____------_______

కందర్పవిద్యా కందర్పజనకాపాంగవీక్షణా।

కర్పూరవీటిసౌరభ్యకల్లోలితకకుప్తటా॥

కందర్పవిద్యా

————————-

కందర్పుని విద్య ఈ తల్లి.

కందర్పుడు అంటే మన్మథుడు. మన్మథుడు ఇచ్చిన విద్య యని ఒక అర్థం. శ్రీవిద్య ఆత్మవిద్యే. ఇందు నిరూపించింది జీవబ్రహ్మైక్య విద్య అని అర్థం.

వేదంలో శివుడిని కామేశ్వరుడు కందర్పుడు యని చెప్పబడింది.

కామేశ్వరుడు ఇచ్చిన విద్య యని, కామేశ్వరుని గురించిన విద్య యని కూడా అర్థం.

మన్మథుడు ఉపాసించిన విద్య యని మరో అర్థం.

మొత్తం పన్నెండుగురు శ్రీవిద్యా ఉపాసకులు యని చెబుతారు.

వారు-

మనుశ్చంద్ర కుబేరశ్చలోపాముద్రాచ మన్మథః
అగస్తిరగ్ని సూర్యశ్చ ఇంద్రస్కంద శ్శివస్తథా।
క్రోధభట్టారకో దేవ్యా ద్వాదశాదో ఉపాసకాః॥

వీరిలో మన్మథుడు ఒకడు. అతను కొలచిన విద్య కందర్పవిద్య. అదే కాదివిద్య. లోకంలో బహుళప్రచారంలో ఉన్న విద్య కూడా కాది విద్యే.

శంకరులు తన సౌందర్యలహరిలో ఇలా చెబుతాడు

ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ పంచ విశిఖాః
వసంతః సామంతో మలయమరుదాయోధనరథః।
తథప్యేకః సర్వం హిమగిరిసుతే కామపి కృపాం
అపాంగాత్తే లబ్ధ్వా జగదిద మనంగో విజయతే॥

అమ్మా! నీ కన్నుల నుంచి కృపను పొంది తేలికైన పువ్వులనే బాణాలుగా మలచుకు తిరిగే మన్మథుని బాణాలకు అంత శక్తి వచ్చింది. అమ్మ కడగంటి చూపుతో విశ్వంలో వారు సర్వం పొందగలుగుతున్నారు.

ఈ అర్థము తరువాతి నామంలో కూడా కనపడుతుంది.

ఓం కందర్పవిద్యాయై నమః

కందర్పజనకాపాంగవీక్షణా

----------------------------------------------------------------------------

“హరనేత్రాగ్ని సందగ్ధకామసంజీవనౌషధః” అన్న లలితా నామం ఇదే నామార్థంచెబుతుంది.
కందర్పుని తిరిగి పుట్టించిన చూపులు కలది అని అర్థం.
మన్మథోత్పాదకమగ అపాంగ వీక్షణము కలది.
అపాంగములు అంటే వీక్షణము. కురూపులైన వారి పైన ఈమె ఒక చూపు చూడగా వారు మన్మథుని వలె అందంగా తయారవుతున్నారని మరో అర్థం. అమ్మవారి చూపు ఎవరి మీద పడుతుందో వారికి ఉన్నతమైన స్థితి వస్తుంది.
మరొక అర్థంలో కందర్పుడైన మన్మథునికి శ్రీమన్నారాయణుడు తండ్రి. ఆయన ఈమె యొక్క ఆజ్ఞతో జగద్రక్షాకార్యం చేస్తున్నాడని అర్థం.

ఓం కందర్పజనకాపాంగవీక్షణాయైసనమః

కర్పూరవీటి సౌరభ్యకల్లోలిత కకుప్తటా

------------------------------------------------------------------------------------------------

అమ్మవారి సేవలలో తాంబూలం అత్యంత ప్రధానమైనది.
ఆ తాంబూలంలో కస్తూరి, కర్పూరం వంటి సుగంధ ద్రవ్యాలతో చేసినది. ఆ తాంబూల పానం చేస్తుంటే అమ్మ, ఆ తాంబూల సుగంధం దిగ్గంతాలకు వ్యాపించినదట.

తాంబూల సేవనం గురించి త్రిపుటి పరంగా అర్థం చెబుతారు. మనం మన శరీరం మనస్సు ఆత్మ అన్న ఆకు, వక్క, సున్నం కలిపితే అరుణ వర్ణం రావటం అంటే తన ఉనికి కోల్పోయి అమ్మలో జీవైక్యం పొందటం.

అటువంటి తాంబూలం అమ్మకు అర్పిస్తే అమ్మ తన అనుగ్రహం చూపుతుందని చెప్పే అర్థానికి తాంబూలం చక్కని ఉదాహరణగా చూపుతారు.

మరొక అర్థం-

అమ్మవారి శరీరం మంత్రశరీరం.

ఆమె తాంబూల సేవనం అంటే వాగ్భవకూటం అని అర్థం. అంటే వాక్కు అదే జ్ఞానం. అంటే తాంబూలం అంటే జ్ఞానప్రదానం అన్న మాట.

అమ్మ తాంబూలం ప్రసాదంగా పొందిన మూకకవి ప్రపంచాన్ని నివ్వెరపరిచేకవిత్వం ప్రవచించాడు. వారి కవిత్వం దేశకాల అవధులు దాటింది.

ఇలా అమ్మవారి తాంబూలాన్ని సువాసనలు దిగ్గంతాలను వ్యాపించాయి.

అలా అమ్మ తాంబూల ధ్యానం చేసినా చాలు సర్వ లోకాలను మోహించే కవిత్వం , మాటలు చెప్పగలరు.

లలితా నామాలలో కూడా 'కర్పూరవీటికామోదసమాకర్షిదిగంతరా' అన్న నామము ఇదే భావం సూచిస్తుంది.

"ఓం కర్పూరవీటి సౌరభ్యకల్లోలిత కకుప్తటాయై నమః"

---

కలిదోషహర కంజనలోచనా కమ్రవిగ్రహా:

కర్మాదిసాక్షిణికారయిత్రీ కర్మఫలపద్రా॥

కలిదోషహరా, కలికల్మషనాశినే ఈ నామం కలిదోషాలు మన చుట్టూ మనలోనా కలవు.

తీసెయ్యవలసిన తల్లి ఉంటే ఆ దోషాలు ఉండవు.

స్తుతా, స్మృతా, పూజితా అయిన తల్లి కలిదోషాలు తీసేస్తుంది.

నామానికి అర్థం అంటే అమ్మ స్ఫురణలో ఉండటం. నామార్థం వలన ధ్యానం జరుగుతుంది.

ఆ దివ్య మంగళ మూర్తి స్ఫూర్తితో ఉండటం.

తెలిసీ చేసిన పాపం,తెలియక చేసిన పాపాలు తెలియీ తెలియక చేసిన పాపాలు అన్నీ అమ్మ నామసంకీర్తనతో అంటే అమ్మ నామాలు తలుచుకోవటంతో పోతాయి .

కలహాలు, కలి యుగంలో లక్షణం. కలహం కోలాహలం గందరగోళం... ఉండటం.

సాధనలో కూడా గందరగోళం కలి దోషం. ఈ దోషం అమ్మ నామాల స్ఫురణతో పోతుంది.

రకరకాల అభాసలు వలన పరమాత్మ తత్త్వం తెలియకుండా పోతోంది. ఈ నామాల వలన ఆ దోషం పోతుంది.

కొందరు వేదాలకు విపరీతార్థం చెప్పి దేశాలను పాడుచేసినవారున్నారు. అది ఈ నామాల వలన పోతుంది.

ఓం కలిదోషహరాయై నమః

---

కంజలోచన

పద్మముల వంటి లోచనములు కలది.

కంజలోచనా అంటే కమలాక్షి వలననే. కంజం అంటే పద్మం అని లోకంలో ఉంది. వేదంలో కంజం అంటే సూర్యుడని అర్థం. పుష్ప శబ్దం సూర్యచంద్రులకు వాడబడింది.

అమ్మవారి నేత్రాలు మూడు. త్రినేత్రి కదా అమ్మ. సూర్య చంద్ర అగ్నులే అమ్మ నేత్రాలు.

అమ్మ నేత్రాలను ధ్యానించటమంటే సూర్యున్ని చూసినా, చంద్రున్ని చూసి అమ్మ మనలను చూసుకుంటోదని భావన చెయ్యాలి. అంటే అలా అమ్మ చూస్తోంది అనుకుంటే మన కెంతో ధైర్యం. అమ్మ మనలను గమనిస్తుందని.

అంతే కాదు కాల స్వరూపంగా అమ్మ జగత్తుని నడుపుతున్నదని అర్థం.

ఓం కంజులోచనాయై నమః

---

కమ్రవిగ్రహః

మనోజ్ఞమగు విగ్రహం కలది.

సుందర విగ్రహం యని ఒక అర్థం. అనగా సర్వసులక్షణమైన విగ్రహం. సులక్షణ లక్షణాలు గాంభీర్య, ధైర్యం, మాధుర్యము  అన్న కలిసి  ఆనంద రూపమే అదే దివ్య గుణం. ఆ రూపం ఆనందం కలిగిస్తుంది.

ఆనంద రూపం బ్రహ్మం. అమ్మవారి తత్త్వం ఆనందరూపం. ఆ ఆలోచనలను ధ్యానిస్తే ఆనందం కలుగుతుంది.

దేవతా నామాలలో ఋషులు జ్ఞానం నిక్షితపరిచారు . ఆ నామాలను విచారణ చేస్తుంటే జ్ఞానం కలుగుతుంది.

దేవతల గురించి చెప్పాలంటే విస్తారంగా అవుతుంది. అది నామాలలో కూర్పు చేస్తే నామ విచారణ

చేసినప్పుడు  ఆ నామం గురించి జ్ఞానం వస్తుంది. ఆ నామాలు విన్నప్పుడు ఆ నామం గురించినది గుర్తుకు వస్తుంది. అలా మననం చేసుకుంటే మోక్షహేతువు.

ఓం కమ్రవిగ్రహాయై నమః

---

కర్మాదిసాక్షిణి.

కర్మాదులకు ఈమె సాక్షిణి.

ప్రతి కర్మలను భగవంతుడు చూస్తూ ఉంటాడు. ఎక్కడ్నుంచి పరమాత్మ చూస్తున్నాడంటే హృదయంలో ఆత్మగా ఉండి చూస్తున్నాడు. కర్మలు పరమాత్మ చెయ్యడు. సాక్షిగా చూస్తుంటాడు. అంతే కాదు శక్తినిస్తాడు. కాని అవి ఆత్మకు అంటవు. అంటేసమ్యక్ వీక్షణ అమ్మది. అంటే సంపూర్ణ దృష్టి. దేశకాలపరిక్షిణా అయిన అమ్మ కాబట్టి.

సాక్షీ అంటే అసంగత్వా సంపూర్ణత్వం. కర్మలు, కర్మలు వంటివి వాటికి సాక్షిగా చూస్తుంది. కర్మలను ఆచరించటానికి శక్తినిస్తుంది.  అమ్మ చూస్తుంది అంటే కర్మలు చేసేవాడు జాగ్రత్తగా చేస్తాడు.  ఎన్ని చేసినా అపరాపరా విద్యలు శ్రీవిద్యలో ఉన్నాయి. అంటే బహిర్ అంతర సేవలు. అపరా అంటే బహిర్ యాగం. పరా అంటే అంతర్యాగం. అపరా సంపూర్ణం కాదు.

పరా తేలిక కాదు. కాని అపరా చేసేటప్పుడు పరాను బావన చేస్తూ చెయ్యాలి. అంటే రెండింటినీ కలపేది దహరాకాశంలో. మూడు అవస్థలకు సాక్షి, కర్మ సాక్షిణి. తురీయ అవస్థ లో సాక్షిగా ఉన్న అమ్మ మిగిలిన అవస్థలలో చూస్తున్నది.

ఓం కర్మాదిసాక్షిణ్యై నమః

---

కారయిత్రి

కారయితృత్వము అంటే “చెయి” అని ఆజ్ఞాపించటం.  జీవుల బుద్ధులను ప్రేరేపిస్తున్న తల్లి.

చేయించే తల్లి ఆమె. ధ్యానించినా, చెయ్యకపోయినా ప్రేరేపిస్తుంది.

ప్రతివారికి ప్రచోదనం కలిగిస్తున్నది ఆ తల్లి. కర్మ చెయ్యమనే సంకల్పం కలిగించి, ఆ పనికి శక్తి ఇచ్చి, కర్మలను చేయించే సాక్షిగా చూస్తుంది.

అమ్మను నమ్మినవారికి తన కృపతో ప్రేరిపిస్తుంది. ప్రతివారిని మాత్రం వారి కర్మలను అనుసరించి ప్రేరేపిస్తుంది. సూర్యుడు రాగానే ప్రకృతి ఎలా వికసిస్తుందో అలాగే తల్లి ప్రేరేపిస్తుంది చిచ్ఛక్తిలా. త్రిమూర్తులను తన పనులను చేయించేది కూడా తల్లే.

ఓం కారయిత్ర్యై నమః

---

కర్మఫలప్రదా

చేసిన కర్మలకు ఫలమిచ్చేది ఆ తల్లే. కర్మలు జడము. కాని జగన్మాతను సేవించిన వారికి ఆ తల్లే ఫలమిస్తుంది. చేసేది చేయించేది ఆ జగన్మత అని తెలుసుకుంటే అహంకారమణిగి మరింతగా అమ్మను సేవిస్తారు.

ఓం కర్మఫలప్రదాయై నమః

@@@@@@@@

ఏకారరూపా చైకాక్షర్యేకానేకాక్షరాకృతిః
ఏతత్తదిత్యనిర్దేశ్యా చైకానందచిదాకృతిః॥

పదిహేను అక్షరాలలో ఏ అక్షరం తో మొదలుపెట్టినా మొదటి ఆ అక్షరరూపమని చెబుతారు ఈ స్తోత్రంలో.

---

ఏకారరూపా

ఏకారము రూపంగా ఉన్న తల్లి. అంటే మంత్రములో ద్వితీయ అక్షరం అయి ఉన్నది.
"ఏ" అన్న అక్షరం ఎవరి గురించి చెబుతోందో ఆ తల్లి.
ఓం ఏకారరూపాయై నమః

---

ఏకాక్షరి

ఏకమగు అక్షరం కలది. ఏకమనగా ఈశ్వరుని ముఖ్యమైనది అని అర్థం.
ఏకమగు అక్షరాలు అనేక మైన వాటికి మూలమైనది ప్రణవము మాత్రమే. ఆ ప్రణవ రూపమైన తల్లి అని ఒక భావన.
దేవనాగరి అక్షరాలు మంత్ర అక్షరాలు. "ఏ" అన్న అక్షరం దేవనాగరిలో త్రికోణంగా ఉంటుంది. అంటే త్రికోణరూపం అయిన తల్లి గా అర్థం తీసుకోవాలి. త్రికోణమనగా. ఇచ్చా, జ్ఞాన, క్రియాశక్తులు గా చెబుతారు. "ఏ" కారం ఈశ్వరుని గురించి చెప్పే అక్షరం.
వ్యాపక శక్తి ని ఏ-కారమని చెప్పబడింది. ఏకమగు(ఒక్కడే అయిన) ప్రణవము బ్రహ్మం.
బ్రహ్మం గురించి చెప్పిన ఏకారం "బ్రహ్మం ఒక్కడే" అని చెప్పింది. ఒక్కటే అక్షరం అంటే ప్రణవం. అది అఖండ చైతన్యం కూడా.

ఏకమై(ఒక్కటే) నాశరహితం, అయినవి అని మరో అర్థం. ఏక ప్రణవమంటే పరదేవత అన్న అర్థం ఉంది. అందుకే ఈమె ఏకాక్షరి.
అఖండ చైతన్యమైన పరమైశ్వరుడు, అక్షరుడు, అవినాశుడు తన అర్థ శరీరంగా కలది కాబట్టి ఏకాక్షరి.
హ్రీం, క్లీం మొదలైన అక్షరాలు అన్నీ ఏకాక్షరాలే. అలా అమ్మ బీజాక్షరాలన్నీ ఏకాక్షరాలే. అవి ఒక్కొక్కటే అయినా అవి అమ్మ గురించి తెలుపుతున్నాయి.
సర్వ జగత్ కారణమైనది ఏకాక్షర రూపం గల తల్లి అని భావన చెయ్యాలి.

ఆమెనే ఆ ఒక్క అక్షరం నుంచి వచ్చిన యాభై అక్షరాలు అమ్మ స్వరూపమే. అందుకే అమ్మ

మాతృకావర్ణరూపిణిగా కొలవబడుతున్నది.
ఏకం అనేకం అంటే ఏకమైన బ్రహ్మం అమ్మ. అనేకంగా ఉన్న జగత్తు లో ఉన్న చైతన్యం అమ్మే. చిన్న నదిగా పుట్టి పెరిగి వ్యాపించి మహానదిగా మారినట్లు ఏకంగా ఉన్న అమ్మవారు అనేకంగా కూడా ఉన్నది. అన్నీ అక్షరాలు అమ్మ స్వరూపమైనా ఆ అక్షరాలతో మనం బ్రహ్మమైన అమ్మను గూర్చి చెప్పలేము. అందుకే నామాలను ధ్యానించాలి.

ఓం ఏకాక్షర్యై నమః

---

ఏతత్తదిత్యనిర్దేశ్యా-

"ఇది" అని "అది" అని నిర్దేశింపలేనిది అమ్మ. ఈ కాలం, ఆ కాలం అని చెప్పలేనిది. సర్వకాలాలలో ఉన్న తల్లి.

"తత్" అంటే కారణం. జగత్ కార్యం. కార్య కారణం చెప్పలేనిది అమ్మవారు.
సత్-అసత్ , అంటే ఈ కార్యకారణాలలో ఉంటూ కూడా ఆ కార్యకారణాలు కానిది. మరి మళ్ళీ ఎలా తెలుసుకోవాలి? అంటే జ్ఞానం ద్వారా. అమ్మ నామాలను విచారణ ద్వారా కలిగిన జ్ఞానం ద్వారా, విద్య ద్వారా అంటే శ్రీవిద్య ద్వారా తెలుసుకోవచ్చుట.
అందుకే ఎన్ని యుగాలైనా అమ్మవారిని తెలుసుకోలేరు పూర్తిగా.
మరి ఎలా పట్టుకోవాలి అంటే అది వచ్చే నామంలో చెప్పబడింది.

ఓం ఏతత్తదిత్యనిర్దేశ్యాయై నమః

---

ఏకానంద చిదాకృతిః

ఏక ఆనందమే రూపంగా గలది.

లోకాలలో ఉన్న అనేకానందాలు కావు ఆమె ఏక ఆనందం. అంటే చిత్ శక్తి. ఆ చిత్రూపమే అమ్మ.

"విజ్ఞానం ఆనందం బ్రహ్మ" అని ఉపనిషత్ లో చెప్పబడింది. విజ్ఞానరూపమైన ఆనందరూపమే అమ్మ.

ఆనందమే బ్రహ్మమని తెలుసుకోవాలి. అదే అమ్మ స్వరూపం స్వభావం. మనము మునుపే చెప్పుకున్నట్లుగా తైతిరీయంలో ఆనందాల వివరాలలో బ్రహ్మానందం ఉత్తమోత్తమం.

"ఆనందం బ్రహ్మేతి వ్యజానాత్" అంది శ్రుతులు.

ఆనందరూపమే అమ్మ.

ఓం ఏకానందచిదాకృతయే నమః

@@@@@@@@@@@@@

ఏవమిత్యాగమాబోధ్యా చైకభక్తిమదర్చితా
ఏకాగ్రచిత్తనిర్ధ్యాతా చైమణారహితాదృతా॥

---

ఏవమిత్యాగమాబోధ్యా

అమ్మ ఇట్టిదని ఆగములు చెప్పలేదు.

అనిర్వచనీయమైన తత్త్వం అమ్మవారు కాని వేదసారమంతా అమ్మయే.

ఏకమగు ఆనందం యొక్క మరియు చిత్ యొక్క ప్రకాశం, చైతన్యం ఆకృతిగా కలది అని అర్థం చెప్పవచ్చు.

తైతిరీయంలో "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" అనగా బ్రహ్మం పుచ్ఛం వలే ఆధారమైయున్నది అని చెప్పబడింది.

ఏవం, ఇది అని చెప్పటానికి వీలుకానిదీ అమ్మవారు. అంటే పరబ్రహ్మ తత్త్వం ఇదే అని చెప్పటానికి వీలు కాదు.

ఏ రూపమైనా, ఏ అవతారమైనా లేదా అన్ని రూపాలూ బ్రహ్మం అయి ఉంటుంది.

మరి దీనికి ప్రమాణమేమిటి? అంటే ఆగమాలే.

ఆగమ నిమయాల బట్టి ఏ బ్రహ్మాంమైతే నడుపుతున్నదో ఆ బ్రహ్మాం అమ్మవారి స్వరూపమే అని చెప్పబడుతోంది నామంలో.

ఏవం - ఇట్టి విశేషాలు కలదీ అని ఆగమాలచే, వేదములచే చెప్పబడింది.

సాధకుల మనోభూమిక బట్టి పద్ధతులుంటాయి. అంటే ఒక్కొక్కరు ఒక్కో పద్ధతి,సంప్రదాయం అనుసరిస్తారు. అవి అన్నీ అమ్మకు చేరుతాయి.

ఏ పద్దతిలో ఉన్నా అమ్మవారిని ఆశ్రయించినవారికి పరతత్త్వ భావన లేకపోవటమే అమ్మ ఆరాధన.

అన్నీ జ్ఞానాలు అమ్మవారి గురించి చెబుతాయి.

అన్ని లక్షణాలు తనవిగా ఉన్మ అమ్మను ఏ లక్షణంతో అమ్మవారిని అర్చించాలి మరి?

తరువాతి నామం ఆ విషయం ప్రస్థానించింది.

ఓం ఏవమిత్యాగమాబోధ్యాయై నమః

———————-

ఏకభక్తిమదర్చితా

ఏకభక్తి కలవారు అమ్మను అర్చించాలి.

ఏ రూపం లేని తల్లి, సర్వ రూపాలు కల తల్లి, సర్వం తానైన తల్లిని, వేదాల సారమంతా తానైన ఆ తల్లి, ఏకభక్తితో కలవారితో అర్చించబడుతుంది.

ఏకభక్తి, చక్కటి మాట. కేవలం ఆనందం, ప్రేమ రూపంగా చెప్పబడుతుంది. పరమాత్మను తలుచుకుంటే కలిగే ఆనందమే ప్రేమ. ఆనందమే జ్ఞానంలా మారుతుంది.

తాను వేరు భగవానుడు వేరని ఆలోచన లేని వాడిది ఏకభక్తి అవుతుంది.
'నారుద్రోరుద్రమర్చయేత్" నాలోని రుద్రుడిని అర్చిస్తున్నాన్నారు కదా రుద్రం చదివే ముందు చెప్పుకుంటారు.
అంటే మనలో చైతన్యంను పరమాత్మగా గ్రహించాలి.
తనలో ఉన్న ఈశ్వర తత్త్వం గమనించుకుంటే పరమాత్మను పొందటం తేలికవుతుంది.
దీనినే అనన్యభక్తి అంటారు.
అంటే భగవానుడు తనకన్నా వేరుగా లేడన్న జ్ఞానం అనన్యభక్తి.
ఆ భగవానుడి గురించి వివరించి, స్వరూపనిరూప హేతువైన వాడు గురువు. అమ్మ గురువు ముఖతా మనకు చెబుతున్నది. అంటే అమ్మవారే గురురూపంలో వస్తున్నదని గమనించుకోవాలి. అది తప్ప అన్యం పట్టదు. ఒకే గురు పరంపరలో ఉండి సాధన చేస్తే ఉపాసన ఏకభక్తి అని చెప్పబడుతుంది.

ఓం ఏకభక్తిమదర్చితాయై నమః

---

ఏకాగ్రచిత్తనిర్ధ్యాతా

ఏకాగ్రచిత్తంతో అంటే ఏకమైన బ్రహ్మం యందు నిశ్చలమైన దృష్టి నిలిపి ధ్యానింపబడునది . ఈ ధ్యానం అష్టాంగం అని చెప్పబడింది.

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన సమాధి అన్న ఈ ఎనిమిది మెట్లు ధ్యానానికి యోగంలో చెప్పబడినాయి.
వీటితో సాధన చెయ్యాలి ఉపాసకుడు.
ఈ సాధన వలన, ఎనిమిది మెట్లు చేసుకుంటూ వెడితే ఏకాగ్రచిత్తం కుదురుతుంది. ఈ ఏకాగ్రచిత్తంతో మూడు జ్ఞానాలు కలుగుతాయి సాధకునికి. అవి ఋతంభర, ప్రజ్ఞాలోక, ప్రశాంతవాహితా.

ఋతంభర జ్ఞానమంటే బ్రహ్మం ఒక్కటే ఈ ప్రపంచానికి ఆధారమని ఎరుక కలుగుతుంది.
ఆ ఎరుక కలిగిన తరువాత పప్రంచం కలలా కనపడుతుంది.

ప్రజ్ఞాలోకమనగా ఋతుంభర జ్ఞానం వలన కలిగిన బ్రహ్మం మాత్రమే ప్రపంచమన్న ఎరుకతో మిగిలిన ప్రపంచం వైపు చూస్తే అది
స్వప్నమయంగా తోచటం. ఇది ప్రజ్ఞాలోక.

ఇవన్నీ అణిగిపోయి ప్రశాంత చిత్తుడవుట కలుగుతుంది.
ఇవన్నీ సమాధి వలన, ఏకాగ్రచిత్త ధ్యానం వలన కలుగుతున్నాయి.
అంటే ప్రపంచాని నడిపే బ్రహ్మం ఎరుకలోకి తెచ్చుకొని, మిగిలిన దృశ్య ప్రపంచాని ఇంద్రజాలంలా చూస్తూ ప్రశాంత చిత్తుడైన వాడుయోగి. అటువంటి యోగులచే ఈమె నిర్ధ్యాత. అంటే అత్యంత శ్రవణ మనన నిదిధ్యాసనములచే సాక్ష్యాత్కృతి అని అర్థం.

మంత్రాలను సాధన చేయ్యటంలో నాదం ప్రధానం. కాని చేసే మంత్రార్థం తెలుసుకోవటం ఉత్తమం. దాని వలన చేసే మంత్రానికి నిలకడ కలుగుతుంది.
ఏ మంత్రానికైనా అర్థాలు రెండు ఉంటాయి.
ఒకటి సాహిత్యార్థం. రెండు సంకేతార్థం.
కాని, అమ్మవారి మంత్రానికి సాహిత్యార్థం లేదు. కేవలం సంకేతార్థం మాత్రమే ఉంది.
అందు వల్ల ప్రతి ఒక్కరు ఒక్కో అర్థం చెప్పారు.
పరమాత్మ నుంచి పంచభూతాల జగత్తు ఏర్పడి, దానిలో మానవులు తిరిగి లయమవుటమే ఆ మంత్రార్థంగా చెప్పబడింది. అలా చాలా రకాల అర్థాలు చెప్పబడింది.
మంత్ర ఉచ్చారణ మీద దృష్టి పెట్టి అర్థాన్ని మననం చెయ్యటం ఉత్తమమైన సాధన.
అమ్మ మంత్రం మూడు కూటములుగా చెప్పబడింది.

మొదటిదైన వాగ్భవ కూటం ధర్మం, జ్ఞానం గురించి చెబుతుంది. ధర్మం ఏది పొందాలో చెబుతుంది. జ్ఞానం ఎలా పొందాలో చెబుతుంది. ఎలా విచారించాలో జ్ఞానం చెబుతుంది.
ఈ రెండూ చెప్పేది శాస్త్రం. శాస్త్రం అంటే అక్షరం, అనగా వాగ్భవ కూటం.

అర్థకామ పురుషార్థం చెప్పేది కామరాజకూటం.

మోక్షపురుషార్థం వివరించేది శక్తి కూటం.

అమ్మ రూప  ధ్యానమే మంత్రం, అది ధర్మార్థ కామ మోక్షాలను ఇస్తుంది.

ఇలా నిలకడగా క్షణం చెయ్య గలిగినా లక్షజప సంఖ్యకు  సమానం. ఆవృతిగా మంత్రం చేస్తుంటే మనిషి ప్రాణం శుద్ధి అవుతుంది. భావన చేస్తూ జపం చెయ్యాలి. అలా చెయ్యటమే ఏకాగ్రచిత్త నిర్ధ్యాతా.

ఓం ఏకాగ్రచిత్తనిర్ధ్యతాయై నమః

---

ఏషణారహితాదృతా

అమ్మవారిని ఆదరంగా అర్చించేవారు ఏషణ లేనివారు.  ఏషణ అంటే ఇచ్చ. చిత్తానికి(మనస్సుకు) కోరిక ఉండటం వలన భగవంతుని అనుభూతిని పొందలేరు.

కోరిక లేకుండా అమ్మను ధ్యానించేవారికి అమ్మ స్పృహ వుంటుంది.

నిస్సంగులు అమ్మను ఆరాధిస్తారు. ఏషణా /కోరిక లేకుండా అమ్మను ఆరాదిస్తారు.

"నిష్కామా కామ శ్రీవిద్యాసిద్ధిః." అని చెప్పినట్లుగా విద్యలో ఎటువంటి కోరిక లేని హృదయంతో అమ్మను ఆరాధిస్తారు.

ఓం ఏషణారహితాదృతాయై నమః

@@@@@@@@

ఏలాసుగంధిచికురాచైనఃకూటవినాశినీ

ఏకభోగా చైకరసా చైకైశ్వర్యప్రదాయినీ

---

ఏలాసుగంధిచికురా

ఏలా అంటే ఏలకుల వలె సువాసనలు గురించి చెబుతున్నారు.
ఏలకు మొదలైన సుగంధములు కల చికురములు(వెంట్రుకలు/కురులు).
అమ్మ కురులు సుగంధభరితములు.
ఇంద్రుని ఉద్యానవనంలో ఉన్న పారిజాతాలు అమ్మ కురులను ఆశ్రయించి సుగంధాలను పొందుతాయట.
అటువంటి విశేషమైన కురులు కల తల్లి. వాగ్భకూట ధ్యానమే చెయ్యాలి మనమిక్కడ.

ఓం ఏలాసుగంధిచికురాయై నమః

---

ఏనఃకూటవినాశినీ

పాపముల కూటములను  వినాశం చేయునది.
కూటం అంటే కూటమి లేదా గుంపు. ఏన అంటే పాపం. పాపముల కుప్పలు మనకుంటాయి.
మనం భయపడటం సామాన్యం, మనం అమ్మను ఆరాధించటానికి అర్హులమా? అన్న సందేహం
కలుగుతుంది.
అమ్మ నిప్పులా ఆ పాపాలను దహిస్తుంది.
కూటమంటే కపటం. పాపములకు కారణమైన అవిద్యను తగలబెడుతుంది అమ్మ.
మన పాపాలు కొండల వలె కుప్పలుగా ఉన్నాయట. భయపడుతున్న భక్తునికి అమ్మ. అభయమిస్తూ అవి
దూది కొండలు, అమ్మ నిప్పురవ్వలా క్షణంలో దగ్ధంచేసుంది.

ఓం ఏనఃకూటవినాశిన్యై నమః

---

ఏకభోగా

ఒక్కటే అనుభవం అమ్మది. అది ఆనందం. "ఏకేన" అంటే శివుడు. కామేశ్వరునితోడ.
భోగం అంటే భక్తి. స్వస్వరూపానందభావం లో ఉండటము అమ్మ స్వరూపం. ఆనంద స్వరూపమే అమ్మ.
ఇంద్రియాలతో ఆనందం అనేకం. ఇంద్రియాలను లోనికి త్రిప్పి చూసుకుంటే కలిగే ఆనందం ఒక్కటే. "ఏకాకీ నరమతే తతశ్చ పతిశ్చచాఽభవతామ్" అని బృహదారణోపనిషత్‌లో చెప్పబడింది. ఒంటరిగా ఉన్న శివుడు రమింపడు. అందుకని దంపతీరూపమొందాడు' అని చెప్పబడింది.
దంపతిగా ఉన్నా ఏకచైతన్యస్వరూపమది.
వారి ఉభయభోగం ఏకభోగమే. కాబట్టి ఈమె ఏకభోగ.

—————-

ఏకరసా

సమమైన అనుభూతి ఇద్దరికీ ఒక్కటిగా ఉంటుంది కాబట్టి ఏకరసా. ఏకుడైన శివునియండే ఆనందం పొందుతుంది కాబట్టి ఏకరసా.
"రసం హ్యేవాయం లబ్ధ్వాఽఽనందీ భవతీ" అని తైత్రీయంలో చెప్పబడింది.
రసమంటే బ్రహ్మానందానుభవము. రసం ఏకమై ఉంది. రకాలుగా లేదు. కాబట్టి ఏకరసా. అఖండరసమైన ఏకరసం అమ్మవారు కలిగి ఉంది.
అనేకాలలో ఏకంగా వ్యాపించిన రసమామే.
పరమేశ్వరుని యందు ప్రీతి అతిశయరూపంగా గలది ఏకరసం. అంటే పరమేశ్వరుని యందు మాత్రం మక్కువ కలిగిన ప్రతివతామ తల్లి. శివుడునూ ఆమె యందు ఆ ప్రీతి అతిశయం చూపుతున్నాడు. అది ఏకరసం.
సత్వగుణ ప్రధాన మాయోపాదికమగు చైతన్యకూరం కలది ఏకరసం.
ఓం ఏకరసాయై నమః

—————

ఏకైశ్వర్యప్రదాయినీ

ఏకమైన బ్రహ్మానందాన్ని ఇస్తున్నది అని అర్థం.
ఏక ఐశ్వర్యం ఇస్తుంది అమ్మ.
ప్రధానమైన ఐశ్వర్యమిస్తుందని మరో అర్థం.
భోగమోక్షకరీ శ్రీవిద్య అన్నారు బ్రహ్మాండపురాణంలో.
అధికారం కలిగియుండడమే ఐశ్వర్యం. అలా సర్వం అనుకూలమవుతాయట అమ్మవారిని శరణుకోరినవారికి.

ఓం ఏకైశ్వర్యప్రదాయిన్యై నమః

@@@@@@@

ఏకాతపత్ర సామ్రాజ్యప్రదా చైకాంతపూజితాః
ఏధమానప్రభా చైజదనేక జగదీశ్వరిః

ఏకాతపత్ర సామ్రాజ్యప్రదా

———————————-

ఏకాచ్ఛత్రాదిపత్యము నిచ్చునట్టిది.
ఆధ్యాత్మ, ఆదిదైవిత, ఆదిభూతములు, వీటి వలన కలిగే తాపాలను రక్షించునది.
ఆతపత్రము అంటే సర్వసంసార దుఃఖమును ఉపశింపచేస్తుంది.
ఆత్మజ్ఞానంతో వెలిగే యోగులకు సర్వత్రా కలిగే బ్రహ్మం చూడగలరు కాబట్టి దేనికీ భయపడటం లేదు, కాబట్టి ఏకాతపత్ర సామ్రాజ్యప్రదా అయినది.
తాపత్రయాలను నుంచి రక్షించి క్షేమంకరమగు స్థాయినిస్తుంది కాబట్టి ఆమె ఏకాతపత్ర సామ్రాజ్యప్రద అయినది.

ఓం ఏకాతపత్రసామ్రాజ్యప్రదయై నమః

————————————-

ఏకాంతపూజిత

ఏకాంతమున పూజిత. అద్వితీయము అంటే శోధితత్త్వం. ఉపాధి గాలి కూడా లేని చోట దీపం ఎలా ఉంటుందో అలా పూజించాలి. ఏకాంతమంటే అంతర్ముఖం.
ఏకాంతసాధన ఇతరులకు తెలియనీయ్యకూడదు. పరమాత్మ తప్ప ఇక పట్టనిది ఏకాంతపూజ. అటువంటి పూజ పూర్తిగా అమ్మకందుతుంది.

గురువు ద్వారా లభించిన పరంపరా విద్యను సాధన చేస్తూ, దాన్ని ఇతరులతో చర్చించక సాగటం ఏకాంతపూజిత. సాధన గాని, మంత్రం గానీ, సాధనలో అనుభవాలు కాని ఇతరులతో చెప్పరాదు కాబట్టి ఆమె ఏకాంతపూజిత.
శ్వేతోపనిషత్తులో చెప్పినట్లు "గుహానివాతాశ్రయేణప్రయోజయేత్" గుహా మొదలైన నివాసముండి ధ్యానం చేయు యోగులచే పూజింపపడునది ఏకాంతపూజిత.
కామేశ్వరునిచే ఏకాంతంలో పూజింప పడునది అనిమరో అర్థం.
బ్రహ్మంతో దగ్గరగా ఉండి చేసే పూజ. కాని మనము మాత్రం అంతర్ముఖత్వంగా పూజింప పడునది అని అర్థం తీసుకొని అంతరిముఖత్వంలో అమ్మను సేవించాలి.

ఓం ఏకాంత పూజితాయే నమః

---

ఏధమానప్రభా

వృద్ధినొందుచున్న కాంతి కలది.
ఏధమానము పెరుగుతున్న ప్రభ కలిగినది.
పరిపూర్ణత్వానికి పెరగటం ఏమిటి? అంటే సాధకుడు సాధన చేసే కొద్ది వానిలో అమ్మ కాంతి పెరుగుతూ పొంతుంది.
తపస్సు చేసే వారిలో అంతఃఖరణలో తేజస్సు పెరుగుతుంది. అది ఏధమానప్రభా.

అఖండమైన తేజుస్సులు ఉన్నాయి. వాటికి జ్యోతినిచ్చేది అమ్మవారు.

తేజస్సు ఉన్న సూర్య చంద్ర అగ్నులు.

ఓం ఏధమానప్రభాయే నమః

---

ఏజదనేకజగదీశ్వరీ

సర్వ ప్రపంచానికీ ఈశ్వరి.

ఏజగ అంటే కంపించునట్టి చేష్టమానములు, అంటే జీవించునట్టివి. అనేక అంటే వివిధములైన, జగత్తులు, జగములు. వానికి ఈశ్వరి.

పరిణామణం చెందే జగత్తు. మార్పుచెందుతూ ఉంటుంది. అనేకమైన వాటితో ఉంటుంది వీటికి ఈశ్వరి.

జంగమం, స్థావరం ఉన్నది జగత్తు. ఈ జంగమస్థావర జగత్తుకు ఈశ్వరి ఆమె.

ఓం ఏజదనేకజగదీశ్వర్యై నమః

@@@@@@@@

ఏకవీరాదిసంసేవ్యా చైకప్రాభవశాలినీ।

ఈకారరూపా చేశిత్రీ చేప్సితార్థప్రదాయినీ

---

ఏకవీరాదిసంసేవ్యా

సాధారణులు కానట్టి వారు ఏకవీరులు. మరో మాట చెప్పాలంటే పురశ్చరణం చేసి మంత్రాధిదేవతను సాక్షాత్కారం పొందిన  వారు ఏకవీరుడు. విజయాలు పొందిన అభ్యుదయశాలి.

అమ్మవారిని  గురించి సాధనచేసిన వారి ఏకవీరులు.

వీరులచే మంచిగా సేవించుకునేది.

రేణుకాదేవిని ఏకవీర అంటారు. వారాహీ దేవిని ఏకవీర అంటారు.

అన్యుల సహాయం లేకుండా విజయం పొంద గలువారు ఏకవీరులు.  అసాధారణ వీరుడు ఏకవీరుడు.  ఉత్తమ ఉపాసకులు అమ్మ తత్త్వాన్ని పొందగలరు. వారే ఏకవీరులు.

మంత్రాన్ని సిద్ధిపొందాలనుకోవాలంటే అన్ని విషయాల మీద విరక్తి పొంది దాని మీద నే శ్రద్ధగా సాధన చెయ్యాలి. మంత్ర నియమాలు పాటిస్తూ ఉండాలి.

ఇంద్రియనిగ్రహం వంటివి కలిగిన ఉపాసకుడు ఏకవీరుడు.

ఓం ఏకవీరాదిసేవ్యాయై నమః

-____________________

ఏకప్రాభవశాలినీ

ప్రభువు యొక్క ప్రాభవము. అనగా రక్షకత్వం. అఖండముగా రక్షించు సమర్థురాలు.

అనితరసాధ్యమైన ప్రభవముతో రక్షిస్తూ ప్రకాశిస్తూ ఉన్నది.

ఓం ఏకప్రాభవశాలిన్యై నమః

______-

ఈకారరూపా.

తృతియ అక్షరం. “ఈ” అన్న మాటనే అవతారం గా గల రూపిణి. ఈ కి నాదం కలిపితే హ్రీం  అవుతుంది.

యోగులు ఈకారాని శ్లోకాలలో కలిపారు.

ఈంకారం గుప్త ప్రకటమంటారు. అమ్మ చిచ్ఛక్తిని తెలిపేది. యోగులు ధ్యానించు శక్తి ఆమే.  ఈకారం ద్వారా తెలుపపడునది అని అర్థం.

ఓం ఈకారరూపాయై నమః

ఈశిత్రీ

ఈశ్వరరాలు. సర్వప్రేరిక. ప్రేరక శక్తి ఈమె. పంచకృత్యాలు జరుపుటకు ఈశ్వరుడ్ని సైతం ప్రేరేపిస్తుంది.

ఈశిత్ర్యై నమః

ఈప్సితార్థ ప్రదాయినా

ఈ విధమైనది అని నిర్దేశింప శక్యం కానిది.
ఇట్టి లక్షణాలు కలది, ఇట్టి పరిమాణం, స్వరూపం ధర్మాలు కలది అని చెప్పటానికి కుదరదు.
ఎందుకంటే బ్రహ్మం గురించి చెప్పేటప్పుడు ఇలా ఉంది అని చెప్పలేనికదా.

మరో అర్థం
వారి వారి అధికారం బట్టి వారికి పొందవలసినవి ఇచ్చేది అని మరో అర్థం. వారి వారి సామర్థ్యం పట్టి వారికి అందవలసినవి ఇస్తుంది. అర్హత కలవారికి మోక్షం కూడా ఇస్తుంది.

ఓం ఈప్సితార్థప్రదాయిన్యై నమః

@@@@@@@@@@@@@@@@@@

ఈదృగిత్యవినిర్దేశ్యా చేశ్వరత్వవిధాయినీ।

ఈశానాదిబ్రహ్మమయీ చేసిత్వాద్యష్టసిద్ధిదాః

ఈదృగిత్యవినిర్దేశ్యా

---

ఈ విధమైనది అని నిర్దేశింప శక్యం కానిది. ఇట్టి లక్షణములు కలది, స్వరూపం కలది, ధర్మలది అని చెప్పలేనిది. శ్రుతి చెప్పినా, బ్రహ్మం గురించి ఇది అని చెప్పలేము.

ఒక వస్తువును వివరించటానికి దాని లక్షణములు చెప్పగలరు. కాని సర్వత్రా వ్యాపించిన చైతన్యాన్ని వివరించటము సాధ్యమా?

సామాన్యులు ఆత్మను పట్టలేరు. కుశాగ్రబుద్ధితో, నేర్పరి అయి ధర్మాదులను పాటిస్తూ సాధన చేసిన వారు చెప్పినది గ్రహించగలిగినవారు విచారం చేసి అమ్మను గురించి అన్వేషణ చేస్తారు.

వేదమును ప్రమాణంగా వెతుకుతారు. వేదములు కపటంలేని మాటలు. వేదములకు పరమ తాత్పర్యమే పరమాత్మ. అట్టి వస్తువు అమ్మ పాదాలు.

ఓం ఈదృగిత్యవినిర్దేశ్యాయై నమః

++++++++++++++++++++

ఈశ్వరత్వవిధాయిని.

ఈశ్వరుని యొక్క భావము అనగా ఐక్యము ఈశ్వరత్వం.

ఈశ్వరుని కదిలించి పనులు చేయిస్తుంది కాబట్టి ఈశ్వరత్వ విధాయిని.

"శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో న ఖలు కుశలః స్పందితుమపి ,

అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుం వా కథమకృత పుణ్యః ప్రభవతి ."

అని శంకరులు మనకు సౌందర్యలహరిలో చెప్పారు కూడా.

"రాజపీఠనివేశితనిజాశ్రితా" అమ్మ లలితా నామం.

దానిఅర్థం తనను నమ్ముకొని జీవితాన్ని సాధించే భక్తులకురాజ్యాధిపత్యాలను ప్రసాదించే ఉన్నతాధికారంకల ది అమ్మవారు - అని ఈ నామం సూచిస్తోంది.

మానవ జన్మ దాకా శరీరావశ్యకత ఉంటుంది కానీ, అటుపైన శరీరావసరం లేకుండా కూడా జీవించే దేవ, యక్ష , కిన్నర, కింపురుషాది జాతుల వారుకూడా ఉంటారు.
జన్మ లేని మోక్ష స్థితికై తనను ఆశ్రయించినవారికిపేరే శరీరం లేకుండా తన పీఠం వద్దనే వసింపచేయునది - అని అర్థం చెప్పుకోవచ్చును.

"తనను నమ్మిన భక్తులకు రాజ్యాధిపతులపదవులను' ఇచ్చునది.
తనను ఆశ్రయించినవారికి తననే వాళ్ళకు ఇల్లుగాచేయునది,
తన భక్తులకు జననము లేకుండా చేయునది.

తననాశ్రయించు వారి పనులు జరిపి వారికిఅధికారం నిస్తుంది. అంటే పనులు జరిగేలా చేయిస్తుంది.

ఇంద్రియాలను నిగ్రహాశక్తినిస్తుంది. శివత్వం నిస్తుంది. శివునితో ఐఖ్యం చేయిస్తుంది.

శివజ్ఞానప్రదాయిని అన్న నామం లలితా సహ్రసంలో ఉంది.

ఒక్కొక్కరి గురించి ఒక్కొక్క పద్ధతి ద్వారా, లక్షణంద్వారా, ఒక్కొక్కరికి బాగా తెలుస్తుంది.
అలాగే ఒక్కొక్క విద్య ఒక్కొక్కరి ద్వారా బాగాతెలుస్తుంది.

యోగవాసిష్ఠం లోని శ్లోకం ఈ విషయమునునిర్ధారిస్తుంది.

శ్లో ! స్పందేన లక్ష్యతే వాయుః వహ్ని ఔష్ణేన లక్ష్యతే

చిన్మాత్రం అమలమ్ శాంతం శివ ఇత్యుదితంతుయత్ "

వాయువు స్పందన ద్వారా, అగ్ని ఉష్ణత వలన, శాంతియుతమైన పరిశుద్ధ -జ్ఞాన మార్గముచేత, శివుడు - తెలియచేయబడుతాడు.' అని పైశ్లోకానికిఅర్థం.

కాబట్టి - విమర్శరూపిణి, జ్ఞాన స్వరూపిణీ, అయిన అమ్మవారే శివజ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. శివుణ్ణి సూటిగా అ ర్చించినా ,ఉపాసించినాశివజ్ఞానం శివుని ద్వారా రాదు. అమ్మవారి ద్వారానేవస్తుంది.
ఎందుకంటే - నిర్వికారుడైన శివునికి ఇవ్వన్నీ పట్టవు.
ఈ పనులన్నీ ఆయన అమ్మవారికి అప్పచెప్పారు. అందుకే ఆదిశంకరులు సౌందర్య లహరిలో మొదటిశ్లోకం లో "శివస్స్యాక్యతా యుక్త్యో " అని చెప్పారు.
అమ్మవారి ద్వారానే అయ్యవారికి పేరు వచ్చేది. శివుని గురించి శక్తికి, శక్తి గురించి శివునికేతెలియాలి. ఇతరులెవ్వరికి తెలియదు.

---

ఈశానాదిబ్రహ్మమయీ

ఈశానుడు మొదలుగా పంచబ్రహ్మ రూపం.

పంచబ్రహ్మలలో ఐదవ వాడు ఈశానుడు. సద్యోజాత, వామదేవ,అఘోర, తత్పురుష, ఈశానుడు. వీరు పంచ ఈశులు.

ఈ పంచబ్రహ్మల స్వరూపముగా ఉన్నది కాబట్టి ఈశానాది బ్రహ్మమయి.

సృష్టి, స్థితి, సంహారలయ, అనుగ్రహ తిరోదాన మను పంచకృత్యాలు జరుపుతారు.

పంచభూతాలు, పంచతత్త్వాలు, పంచ తన్మాత్రలుతో ప్రపంచాన్ని పాలిస్తుంది కాబట్టి

ఈశానాది బ్రహ్మమయీ.

ఓం ఈశానాది బ్రామమయ్యే నమః

---

ఈశిత్వాద్యష్టసిద్ధిదా

ఈ శిత్వం మొదలగు అష్టసిద్ధులు ఇచ్చునది.

అణిమ, మహిమ, గరిమా, ప్రాప్తి,ఈశిత్వ, ప్రాకామ్య,వశిత్వ సిద్ధి మొదలగు సిద్ధులను ఇచ్చు తల్లి. మహత్వం మహిమా- అల్పమైన పర్వతంలా మారటం, లాఘవం, లఘిమ చిన్నగా మారటం, గురుత్వభావం గరిమా, జడత్వం పర్వతంలా బరువుగా మారటం, ప్రాప్తిచేతితో చంద్రుని తాకగల శక్తి మొదలైనవి

ఇంద్రాదులను ప్రేరేపించగలగటం ఈశిత, ప్రాకామ్య అంటే వాంచితార్థాలను ప్రాప్తించుకోవటం, సర్వలోక వశీకరణ వశిత్వ సిద్ధి. ఇవి అష్టసిద్ధులు. ఈ తల్లి ఆ సిద్ధులను ఇస్తుంది. సాధకులకు తమ సాధనలో ఈ సిద్ధులు కలుగుతాయి. అవి వచ్చినా తమ తుది గమ్యం అమ్మ పదములన్న జ్ఞానమున్నవారికి సాధన సాగుతుంది. లేదంటే పడిపోయే ప్రమాదముంది.

ఓం ఈశిత్వద్యష్టసిద్ధాయై నమః

—————- ==========

ఈక్షిత్రీక్షణసృష్టాండకోటిరీశ్వరవల్లభా
ఈడితాచేశ్వరర్ధాంగ శరీరేశాధిదేవతా॥

ఈక్షిత్రీ

ఈమె ద్రష్ట అంటే సాక్షిణీ. చూచుతల్లి.
ఉదాసీనంగా ఏ బేధాలు లేకుండా సాక్షీగా చూస్తూ ఉంటుంది.
శ్రీవిద్యలో ఈక్షిత్యశక్తి ముఖ్యమైనది.
లలితానామాలలో ఉన్మేషనిమిషోత్పన్న విపన్న భువనవళిః అన్న అమ్మవారి నామం ఉంది. ఆ నామార్థమిదే చెబుతుంది. అమ్మ కంటి చూపు రెప్పల మధ్య సమస్త ప్రపంచం నడపబడుతోంది.
అమ్మ సర్వ లోకాలను చూపుతో సృష్టించి పాలిస్తున్నది. అలా చేస్తూ ఏదీ అంటకుండా చూస్తూ ఉంటుంది.

ఓం ఈక్షిత్ర్యై నమః

——————-

ఈక్షణసృష్టాండకోటిః

తన చూపుతో అనేక కోటి బ్రహ్మాండాలను సృష్టించింది.

కోటి అనగా అసంఖ్యాకములుగా అండములను బ్రహ్మాండములను సృజింపచేయు తల్లి.

ఈక్షణసృష్టాండకోటి.

గాలి పటం కనపడుతుంది కాని దాని పట్టిఉంచిన దారం కనపడదు. ఆ దారం వలే అమ్మ చూపు ఈ విశ్వాన్ని నడుపుతున్నది. అందుకే ఆమె ఈక్షణసృష్టాండకోటి.

ఓం ఈక్షణసృష్టాండకోటయే నమః

———————————————-

ఈశ్వరవల్లభా

ఈశ్వరుడు అంటే కామేశ్వరుడుని పతిగా కలిగినది.

ఈశ్వరునికి ఈమె అంటే ప్రేమ. ఈమెకు ఈశ్వరుడే ప్రాణం అని కూడా చెప్పవచ్చు.

ఓం ఈశ్వరవల్లభాయై నమః

———————————————-

ఈడితా

స్తుతింపబడినది.

ఇలా అమ్మను స్తుతించినది ఎవరు?

మొదట వేదాలు, శ్రుతులు, వేదాంతాలచే స్తుతింపబడినది.

హరిబ్రహ్మేంద్ర సేవిత, బ్రహ్మోపేంద్ర మహేంద్రాది దేవ సంస్తుత వైభవా అన్న రెండూ లలితా నామాలలో అమ్మవారిని ఎవరు స్తుతించారో చెబుతున్నారు. విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుడు, దేవతలు అమ్మను స్తుతించారు.

ఓం ఈడితాయై నమః

———————————————-

ఈశ్వరార్ధాంగశరీరా.

ఈశ్వరుని అర్ధశరీరముగా గలది. లేదా ఈశ్వరుని కి అర్ధ శరీరంగా ఉన్నది అని అర్థం చెప్పవచ్చు.
ఆనందస్వరూపిత అయిన అమ్మ ఆనందమే శరీరముగా, శరీర స్వరూప లక్షణంగా కలది.
శివశక్తులు రెండు అంశములు గా ఉంటాయి. సత్ - చిత్ స్వరూపం. ఆనందం చిత్, అమ్మవారు. సత్ అయ్యవారు. రెండూ కలిసి సచ్చిదానందం.
శ్రీచక్రం అర్ధనారీతత్త్వం.
పంచదశి విద్య లో హకారములు కకారములు శివవాచకములుగా, హ్రీంకారములు శివశక్త్యాత్మకములుగా మిగిలినవి శక్తి వాచములుగా చెప్పబడినది ఈశ్వరార్ధంగం.

ఓం ఈశ్వరార్ధాంగశరీరాయే నమః

——————————-

ఈశాధిదేవతా
ఈశుని అధిదేవత. ఈశ్వరుని అధిదేవతగా కలది.
కామేశ్వర అధిదేవత. ఈశ్వరున్ని అమ్మ పూజచేస్తుంది.  పరమ పతివ్రత
మాయకు పైన ఉన్న దేవత.
కారణబ్రహ్మ గా పూజిస్తారు శ్రీచక్రంలో అమ్మవారిని.  శ్రీచక్రం శాక్తేయం. అమ్మవారు కారణబ్రహ్మ. కాబట్టి ఈశ్వరునికి అధిదేవతా అని చెప్పబడింది.

ఈశాధిదేవతాయే నమః

= = = = = = = = = = = = = = = = = = = = = =

ఈశ్వరప్రేరణకరీచేశతాండవసాక్షిణి
ఈశ్వరోత్సంగనిలయా చేతిబాధావినాశినీ॥

ఈశ్వరప్క్రేరణ కరీ

ఈశ్వరుని ప్రేరణ చేయునది.
ఏమీ పట్టని ఈశునిచే పనులు జరిపిస్తుంది.
ఇచ్ఛాజ్ఞానక్రియా శక్తులందు, ఆవరణనిక్షేపశక్తులలో చిత్ స్వరూపంగా ప్రతిబింబిస్తున్నది. ప్రకాశరూపుడగ శివునియందు విమర్శరూపుగా నున్నది. ఈశ్వరుని ప్రతిబింబమై ఈశ్వరుడ్ని ప్రేరణ చేయుచున్నది.
ఓం ఈశ్వరప్రేరణకర్త్యై నమః

---

ఈశతాండవసాక్షిణీ

ఈశ్వరుని తాండమవు కు ఈమె సాక్షిణి.

ఈశ్వరుని తాండవం అంటే అప్రయత్నం చేయు లీలావిలాసం.
ఈశతాండవం అంటే పరమేశ్వరుని నృత్య ాట్యములచే వ్యక్తమగు చతుషష్ఠి కళోపదేశం. దానికి ఈమె సాక్షిణి. శివుని తాండవం
నుంచి అరువది నాలుగు కళలూ జన్మించాయి. దానికి సాక్షిణి ఈమె.

సృష్టి, స్థితిలో ఈశ్వరుని పని కేవల సాక్షి. లయంలో మాత్రమే ఆయన పని ఈమె సాక్షి.
ఓం ఈశతాండవసాక్ష్యై నమః

---

ఈశ్వరోత్సంగనిలయా
ఈశ్వరుని ఊరువులు నిలయంగా కలది.
"శివకామేశ్వరాంకస్తా" అని లలితా సహస్రంలో చెప్పబడింది.

ఈనామానికి చాల ప్రాముఖ్యత ఉన్నది. ఇదిఅమ్మవారి నివాస స్థలాన్ని గురించి చెప్పే నామం. ఈనామంలో అయ్యవారైన ఈశ్వరునికి రెండునామాలు చెప్పబడ్డాయి.

అవి 1. శివుడు, 2. కాముడు.

శివుడు మంగళ స్వరూపుడు, శుభకరుడు.

కాముడు- కామస్వరూపుడు.

ఈశ్వరుని - ఈ రెండు రకాలనామాలకు అంతరార్ధాలు ఉన్నాయి.

శివకామేశ్వరునితొడ మీద అమ్మవారి నివాసమట !

సౌందర్య లహరిలో శంకరాచార్యుల వారు"సుధాసింధోర్మధ్యే .... పరమ శివ పర్యంక నిలయం... చిదానందల హరి" అనే 8 వ శ్లోకం లో గూడాఅమ్మవారి చిరునామా, లేదా నివాసం గూర్చిచెబుతూ "పరమశివ పర్యంక ని వాసిని" గా వర్ణించిచెప్పారు.

శివునకు తల్లి తండ్రులు లేరు. ఎప్పుడు ,ఎక్కడపుట్టాడో తెలియదు. అందుకే ఆయన ప్రపంచానికిప్రథముడు (AbsoluteOrigin). ఈ శివునినుండియే అమ్మవారు అని భౌతిక ప్రపంచంవ్యక్తమైంది. సంఖ్యాత్మకంగాను (N umerical), ప్రాదేశాత్మకంగా (Spatial) గూడా అమ్మవారు ఈశివుని నుండియే విశ్వముగా విస్తరిల్లింది.

సంఖ్యాత్మక విస్తరణ:

ప్రపంచానికే ప్రథముడు కాబట్టి 'శివుడు' అనే పదంఅంకెలలో మొదటిదైన 1 ని సూచిస్తుంది.

'అంకం' అంటే 'అంకె' అని అర్థం. అంకెలలో పరిపూర్ణమైన 9 (తొమ్మిది).

(అంకె అంటే digit. సంఖ్య అంటేnumber. సంఖ్యలు తొమ్మిది కంటే ఎక్కువ, పెద్దవుఉండవచ్చు , కానీ అంకె లలో పెద్దది తొమ్మిదిమాత్రమే అవుతుంది).

"సోఽ కామయత బహుస్యాం ప్రజాయేయేతి ...." అని తైత్తిరీయోపనిషత్తు చెబుతుంది. దీని అర్థంఏమిటంటే - ఒంటిగింటి రామలింగం లాగా ఉన్న శివునికి ఎక్కువ మందిగా అవ్వాలని కోరిక కలిగినది! అప్పుడు ఈ ప్రపం

చం ఉదవించిందట! కోరికకలగని శివునికి - '0' (Zero) తోనూ, కోరిక కలిగినశివునకు "1" (one) తోను సంకేతించాలి.

ఇప్పుడు ' శివకామేశ్వరాంకస్థా" అన్న నామానికి - ఒకటి నుండి తొమ్మిది వరకు జరిగే సంఖ్యాత్మకసృష్టిని స్తాపింపబడినది" అని అర్ధం చెప్పుకోవాలి.

ప్రాదేశాత్మకంగా ....

విశ్వం వ్యక్తం కానప్పుడు, మొట్టమొదట ఒంటరిగా ఉన్న శివుడు - ఒక బిందువు (point) నుసూచిస్తాడు. 'అంకం' అంటే 'ఉనికి', 'మచ్చ', ' చోటు' అనే అర్థాలు కూడా ఉన్నాయి. కాబట్టి, 'శివునిఅంకము' - అంటే 'బిందువు' అని అర్ధం. ఇదేవిధంగా 'కామేశ్వరుని అంకం' - అంటే పూర్తిగా విస్తరించిన బిందువు లేదా చోటు అనగా 'బ్రహ్మాండం' అని అర్ధం. ఈ విధముగా 'శివుని అంకస్థితి' నుండి 'కామేశ్వరుని అంకస్థితి' వరకు అంటే'బిందువు లేదా కేంద్ర పరిమాణం' నుండి 'బ్రహ్మాండపరిమాణం' దాక జరిగే 'ప్రాదేశాత్మక సృష్టిస్థాపించబడింది' అనే అర్ధం వస్తుంది. అంటే - 'ఈవిశాల విశ్వమంతా తన నిలయంగా కలది' అనిగూడా అర్ధం వస్తుంది.

మన చిత్తం (మనస్సులో) గూడా అత్యంత సూక్ష్మమైన బిందువు నుండి ఊహించలేనంత విశ్వంవరకు ఇమడగలదు. ఈ విధంగా 'అతిస్వల్పంనుండి అత్యధికం వరకు మన చిత్తం లో ఇమిడి, స్థాపించబడేది' అనే అర్ధం కూడా వస్తుంది.

1. శివస్వరూపుడు, కామస్వరూపుడు అయినఈశ్వరుని యొక్క (ఎడమ) తొడ యందు తననివాసం గలది.

2. 'ఒకటి' నుండి 'తొమ్మిది' వరకు జరిగే సంఖ్యాత్మకసృష్టిగా స్థాపించబడింది.

3. 'బిందు' పరిమాణం నుండి 'బ్రహ్మాండ' పరిమాణం దాకా జరిగే ప్రాదేశాత్మక సృష్టిగాస్తాపింపబడింది.

4. 'అతిస్వల్పం' నుండి 'అత్యధికం' వరకు మనచిత్తంలో ఇమిడి స్తాపింపబడినది.

5. ఈ విశాల విశ్వమంతా తన నిలయముగా గలది.

శ్రీ చక్రంలో అమ్మవారి చక్రాలు శివచక్రాలు ఒకదానికోకటి కలుపుతూ ఉంటాయి. వేరు దీయ్యలేనిగా ఉన్న ఒకటైన తత్త్వమే శివశివాని తత్త్వం.

ఓం ఈశ్వరోత్సంగనిలయాయ్యై నమః

---

ఈతిబాధావినాశినీ

ఈతి బాధలు తీర్చు తల్లి.

అతివృష్టి అనావృష్టి, మిడతలు ఎలుకలు పంటలు పోవటం వంటివి ఈతిబాధలు. అవి లేకుండాచేస్తుంది. కాస్త సాధన చేసిన జ్ఞానం కొద్దిగా వచ్చినా, అహంకారమన్నది మొలకెత్తుతోంది. అమ్మా! నీ కన్నుల చూపులను సారించి ఈ అహంకారమన్న గడ్డిని త్రుంచు. ఇలా ఈతిబాధలు తీర్చమని అమ్మను ప్రార్థించాడుట మూకకవి.

మనమూ అమ్మను ధ్యానించాలి, అహంకారమన్నది త్రుంచి సాధనను నడపమని.

ఓం ఈతిబాధావినాశిన్యై నమః

---

ఈహావిరహితా చేశశక్తి రీషత్ స్మితాననా।

లకారరూపా లలితా లక్ష్మీవాణినిషేవితా॥

ఈహావిరహితా

కోరికలు లేనిది.

ప్రాప్తంలేని దాని ప్రాప్తి కోరిక కలుగునది ఈహా.

అమ్మవారికి కోరికలు లేవు. ఈహ లేనిది. ఆప్తకామ. కాబట్టి ఈహావిరహిత.

ఓం ఈహావిరహితాయై నమః

---

ఈశశక్తి.

ఈశ్వరుని యొక్క సర్వజ్ఞతాశక్తి ఈశశక్తి. ఈశును సామర్ధ్యమే ఈశశక్తి. పరమాత్మ స్వతంత్ర శక్తి ప్రపంచానికి కారణమని మునులు దర్శించారు. ఆ శక్తియే ఈశశక్తి.

ఓం ఈశశక్త్యై నమః

———————————-

ఈషత్స్మితాననా

ఈషత్ స్మితమంటే మందహాసము కలిగిన ఆననము (ముఖం) కలది.

ఈషత్ స్మితాననః అంటే సర్వదా ప్రసన్న ముఖి అని అర్థం. దుఃఖమంటని పరమానంద స్వరూపమే స్మితాననా.

దేవత చిరునవ్వు భక్తునికి అనుకూలంగా ఉన్నట్లు. అలా అమ్మ చిరునవ్వును ధ్యానించాలి.

ఓం ఈషత్స్మితాననాయై నమః

——————————————

లకార రూపా

లకారము రూపంగా కలది.

రూపించబడు రూపం కలది. మంత్రం యొక్క చతుర్థ వర్ణం రూపంగా కలది.

ల కారం పృథ్వి తత్త్వం. భూమి కావాలంటే లకారం మీద ధ్యానం చెయ్యాలి.

బ్రహ్మం స్పందించి పంచభూతాత్వమ్మకంగా వ్యాపించాడు. జ్ఞానం వ్యాపింప చేసింది లకారముగా.

ఓం లకారరూపాయ నమః

————————————-

లలితా

లలితం త్రిషు సుందరమ్ అంటే లలితమగు , సుందరమైనది. అత్యంత సౌందర్యవతి. అనుపమ సౌందర్యం కలది.

శివుని యొక్క ఆనంద శక్తి లలితా. అందుకే శివానంద, లలితా.

లలితా సహస్రనామాలలో చివరి నామం లలితాంబిక.

వేయ్యి నామాలలో చివరి నామం లలితా అని ఎందుకు వచ్చిందంటే, పైన చెప్పిన 999 నామాలు ఏ తల్లివో ఆమె లలితా.

లలితా పంచ భూతాత్మకమైన సృష్టి అంతా నామరూపాత్మకము కాబట్టి, సృష్టికి మూలమైన జగనాత్మను కూడా ఒక నామముతో ఒక రూపముతో వ్యక్తపరచటానికి గాను ఒక నామాన్ని అందుకు సమంజసమైన ఒక రూపాన్ని ఋషులు దర్శించి ధ్రువపరిచారు. ఆ నామమే లలితాంబిక.

ఆరూపమే మనము పూజించే లలితాదేవి యొక్కదివ్య మంగళ విగ్రహము. ఈ లలితా దేవియే వెయ్యోనామము లలితాంబిక.

'లోకాతీత్యలలితే లలితా తేన సోన్యతే' అని పద్మపురాణములో లలిత పదానికి అర్థం చెప్పబడింది.

సకల లోకాలను మించి ప్రకాశించే కోమలస్వరూపము' లలిత అని దీని అర్థము.

లోకాతీతమైన తేజస్సు లాలిత్యము, మాధుర్యము, గాంభీర్యము, విలాసము,శోభ, స్థైర్యము ఔదార్యము - అమ్మవారి కి ఎనిమిది దివ్య గుణాలు వున్నాయి.

ఇవ్వన్నీ లలిత పదానికి అర్థాలే! అందుకని అమ్మవారు 'లలిత'.

సంస్కృతములో 'మ తల్లికా' అనే పదముంది. ఈపదానికి శ్రేష్ఠమైన అని తెలపటానికి నామవాచకాలచివర ఉపయోగిస్తారు. ఉదా: గోమ తల్లిక - శ్రేష్ఠమైనగోవు. మతల్లిక లో మ కు క కు మధ్య వున్న పదముతల్లి. ఈ తల్లి పదములో ఒక 'త' కారము, ఒక 'లి' కారము, ఒక 'ల' కారము వున్నాయి. మూడుతారుమారైతే లలిత వస్తుంది.

తల్లి అంటే జన్మనిచ్చే స్వరూపిణి. జగజ్జనని నామము లలిత - తల్లిగా రూపాంతరముచెందింది.

ఓం లలితాయై నమః

---

లక్ష్మీవాణీ సేవితా

లక్ష్మి చేత, వాణి చేత సేవించబడునది.

సర్వైశ్వర్యశక్తి, సర్వజ్ఞాన శక్తి ఈమెకు ఊడిగం చేస్తున్నారు. అంటే వారు ఈమెకు భిన్నం కారు.

ఈమెను సేవించిన వారికి లక్ష్మి, వాణి ప్రాప్తం కలుగుతుంది. ఈమెకు వారు సేవిస్తున్నారంటే ఈమె ఆజ్ఞలను పాలిస్తున్నారు.

లలితా నామాలలో “సచామర రమావాణీ సవ్యదక్షణ సేవితా” ఇదే అర్థంచెబుతుంది.

విత్తానికి, విజ్ఞానానికి అధిష్టాన దేవతలైన, సంపన్న లక్ష్మి, విద్యా సరస్వతి.

ఈ ఇద్దరు సింహాసనారూఢులైన, అమ్మవారికి వరసగా ఎడమవైపున, కుడివైపున నిలబడి వింజామరలు వీస్తూ ఉంటారని ఈ నామంసూచిస్తుంది.

దీనిని బట్టి, అమ్మవారిని సేవిస్తే ఈ ఇద్దరి వలన పొందవలసినవి కూడా అనుగ్రహింపబడతాయని సూచన ఈ నామం లో ఉన్నది.

ఆది శంకరులు కూడా సౌందర్య లహరిలో ఇదేవిషయాన్నీ ప్రతిపాదిస్తారు.

అమ్మవారి అష్టోతర నామం

ఉచ్చరించేటప్పుడు

"ఓం, ఐం , హ్రీం, శ్రీం, అన్న బీజాక్షరముల లోఅమ్మవారి శక్తి బీజమైన 'హ్రీం' కు ఇరువైపులా సరస్వతీబీజం 'ఐం', లక్ష్మి బీజం 'శ్రీం' ఉండటం గుర్తుచేసుకోవాలి,

కుడివైపున ఉన్న సరస్వతి అమ్మవారి జ్ఞానం ఎక్కువని - లక్ష్మి అమ్మవారి కన్నా అన్న విషయం కూడా వ్యాసుల వారు ఇక్కడ ప్రతిపాదించారు.

"సరస్వతిదేవి, లక్ష్మి దేవి లతో సేవింపబడిన అమ్మవారు" అని ఈ నామానికి అర్థం.

ఓం లక్ష్మీవాణి నిషేవితాయై నమః

———-

లాకినీ లలనారూపా లసద్దాడిమపాటలా

లలంతికాలసత్ఫాలా లలాటనయనార్చితా॥

లాకినీ

సృష్టిస్థితిలయకారిణి లాకినీ. కం అంటే బ్రహ్మ. కమ్ కానిది ఆకము అంటే ఆనందం కానిది, దుఃఖం. అనగా భిన్నంగా కనపడినట్టి దుఃఖాత్మకమగు జగత్తు ఆకము. దుఃఖమును ఎందులో లయమొందిందో. ఆమె లాకిని, ఈ లయం సృష్టి, స్థితి, ఉత్పతులకు ఉపలక్షణం.

మణిపూరంలో ధ్యానింపచేయు తల్లి.

లాకిన్యంబా స్వరూపిణి అన్న లలితా నామానికి స్వరూపం.

ఓం లాకిన్యై నమః

—————————————-

లలనారూపా

ఆనందదాయిని అని అర్థం. స్త్రీ లందరూ అమ్మ స్వరూపమే.

మానవులు సాధనలో ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా నడుచుకోవాలి. అమ్మ స్వరూపంగా స్త్రీలను సేవించాలి.

సువాసినీ పూజ అందుకే చేస్తారు. అమ్మను స్త్రీలలో దర్శింపచేయుటకు.

ఈశ్వర శక్తి స్త్రీలలో ఎక్కువగా అభివ్యక్తిమవుతుంది. స్త్రీత్వం అమ్మ స్వరూపం.

ఓం లలనారూపాయై నమః

———————————————

లసద్దాడిమపాటలా

దాడిమ పుష్ప వర్ణంలో ఉన్నదట. అప్పుడే వికసించిన దానిమ్మ పువ్వుల వలే ఉన్నదట అమ్మ వర్ణం.

పాటలా వర్ణమంటే తెలుపు ఎరువు కలిసిన మిశ్రమం. అదే రక్తశుక్ల ప్రభామిశ్రం.

గురు వందనములో చేస్తూ

“వందేగురుపదద్వంద్వ

అవాంగ్మానసగోచరం

రక్తశుక్లప్రభామిశ్ర్య అతర్క్యం

త్రైపురం మహః" అన్న చెప్పబడిన ఆ తల్లి సహస్రారంలో ఉంటుంది.
ప్రకాశ విమర్శ తత్త్వాలగా ఉన్నదే ఆ పార్వతీ పరమేశ్వరులు.

యోగంలో దర్శిస్తారు మునులు. అది పాటలా వర్ణం.

ఓం లసద్దాడిమపాటలాయై నమహః

---

లలంతికాలసత్పాల

లలంతికాభరణముచే విరసిల్లుతున్న ఫాలము కలది.
లలంతికా అంటే లలాటం మధ్య ధరించు అలంకారం.
దీనికి ముత్యాలు చుట్టూ ఉండి మధ్య నవరత్నాలుంటాయి. పాపటబిళ్ళ అని అంటారు. పాపటి చివర సహస్రారం ఉంటుంది.

ఓం లలంతికాలసత్పాలాయై నమః

---

లలాటనయనార్చితా

లాలటమందు నయనమున్న వారిచే అర్పించబడినది. అంటే శివునిచే పూజింపబడినది.
నమనమంటే జ్ఞానానికి ఉర్ధ్వ దృష్టి కలవారు ఖేచరి ముద్రతో చిత్తానీ విలీనం చేసినవారిచే పూజింపబడేది అమ్మవారు. భ్రూమధ్య మీద దృష్టి అంటే వారణాసీ అంటారు.
భ్రూమధ్య మే బిందువు. ఇక్కడ జ్యోతిర్లింగం.
అందుకే దృష్టి భ్రూమధ్యమే ఉంచాలి. అక్కడ దృష్టి ఉంచి ధ్యానించిన వీరికి అమ్మవారు సాక్షాత్కరిస్తుంది.
భ్రూమధ్యప్రదేశము దృష్టి ఉంచిన వారిచే పూజింపబడునది.

ఓం లలాటనయనార్చితాయై నమః

---

లక్షణోజ్జ్వలదివ్యాంగీ లక్షకోట్యంనాయికా
లక్ష్యార్థా లక్షణాగమ్యా లబ్ధకామా లతాతనుః॥

లక్షణోజ్జ్వల దివ్యాంగీ

శుభలక్షణములచే ఉజ్జ్వలమైన దివ్యాంగములు కలది.
మంత్రశరీరం అమ్మవారిది. సర్వ శుభలక్షణములతో దివ్యమైనది, ప్రకాశమైనది. మాములు మానవ శరీరంలా కాదు అమ్మవారిది. సాముద్రికా శాస్త్రంలో చెప్పిన దివ్య లక్షణములతో ఉజ్జ్వలములైన సంపూర్ణ ప్రకాశవంతమైన అంగములు కలది.
ఓం లక్షణోజ్జ్వలదివ్యాంగ్యై నమః

---

లక్షకోట్యండనాయికా

అనేకమగు బ్రహ్మాండములకు ఈమె నాయిక.
లక్షలు కోట్లు అంటే అసంఖ్యాకము. అపరిమితం.
సమిష్ఠిగా చెబితే హిరణ్యగర్భవిరాట్ రూపం.
వ్యష్ఠిగా విశ్వంలో ఉన్న ఉపాధులు. ఇటువంటి అండ పిండ బ్రహ్మాండాలకు అమ్మవారు అధిష్ఠాన బింబ చైతన్యం.

ఓం లక్షకోట్యండనాయికాయై నమః

---

లక్ష్యార్థ

లక్షణములచే శోదనతో వేదాంత వాక్యాలకు ఏ అర్థం ప్రతిపాదించబడిందో ఆ స్వరూపం కలది అని అర్థం. వేదములచే, బ్రహ్మం గురించి ఏమి చెప్పబడిందో అది ఆమె.

తత్ అని బ్రహ్మం గురించి చెప్పబడింది.
చితిః తత్ పద లక్ష్యార్థ అన్న లలితా నామానికి ఇదే అర్థం చెప్పబడింది.
తత్వమసి అన్న వేదాంత మాట ఉంది.  అందు త్వమ్ జీవుడు.
తత్వము బ్రహ్మం. మనకున్నది జీవభావం. అనాత్మ విషయాలకు నేనన్న భావంతో తదాత్యం చెందేలాడు జీవుడు. ఆ జీవుడు జీవభావం వదిలి బ్రహ్మ భావం పట్టుకోవాలి. దానికి గురువునాశ్రయించాలి. సాధన చెయ్యాలి.
కిటికిలో సూర్యకాంతి పడుతోంది.
జీవుడు కిటిలో పడుతున్నంతయే సూర్యడన్న బ్రమలో ఉంటాడు.
గురువు ద్వారా ఉపదేశం పొంది కిటికీ  ని ఆలోచనలోంచి తీసివేసి కిటికీ  మించిన సూర్యకాంతి సర్వత్రా ఉందని తెలిసుకుంటాడు.
శరీర దృష్టి తో జీవుడున్నంత సేపు కిటికిలో సూర్యుడు. శరీరభావమొదిలేసి సర్వత్రా ఉన్న చైతన్యాన్ని గ్రహించిన నాడు బ్రహ్మం తెలుసుకుంటాడు. అది తత్వమసి.
అదే లక్ష్యార్థా.

తత్పదలక్ష్యార్థా అన్న లలితా నామము ఇదే అర్థాని చెబుతుంది.
తత్ పద= తత్ పదముచే నిర్దేశింపబడు, లక్ష్య + అర్థ = లక్ష్యార్థా = లక్ష్యము యొక్క ప్రయోజనముగానున్న ది.
'తత్' పదం చేత నిర్దేశింపబడేది - విశ్వానికిమూలకారణమైన 'పరబ్రహ్మ'. అమ్మవారు పరబ్రహ్మస్వరూపిణి. కా బట్టి తత్ పద లక్ష్యానికి ప్రయోజనముఅమ్మవారే.
విశ్వానికి సంబంధించిన 'ఈశుడు- ఈశ్వరి' ఈ రెండుకలసి వున్న మూలకారణ ఏది వున్నదో అది 'తత్' పద ముచే నిర్దేశిస్తారు. ఈ పదంలో'త' ఈశుణి,

'త్' ఈశ్వరిని సూచిస్తాయి. కాబట్టి తత్పదలక్ష్యార్థాఅన్నప్పుడు లక్ష్యం అమ్మవారే అని అర్థం.
'తత్' పద లక్ష్యానికి ప్రయోజనమైనది, అర్థభాగమైన ఈశ్వరి' అని ఈ నామానికి అర్థంచెప్పుకోవచ్చు.

ఓం లక్ష్యార్థాయై నమః

---

లక్షణాఽగమ్యా

లక్షణచే ఆగమ్య. పొందుటకు తెలుసుకొనుటకు ఆగమ్య. కాని వేదాంతములచే, వేదములచే తెలుసుకొనుటకు వీలైనది. ఈమె శుద్ధ చైతన్యం. స్వయం ప్రకాశం. కాబట్టి లక్షణములచే ఆగమ్య.
ఓం లక్షణాగమ్యాయై నమః

---

లబ్ధకామా
లబ్ధములకు కామము కలది.
కామించబడేవి కాముములు. ఆయా కాలాలకు కలుగు సుఖాలు. లక్షణచే కామములు అని చెప్పబడింది. ఈమెకు అట్టి కామములు ఉన్నాయి. అంటే ఈమె సర్వ కామములు కలిగి ఉంది. కోరుకోవలసినవి లేవు అమ్మవారికి. కోరికలు లేని పరిపూర్ణత్వ కలిగిన తల్లి.
ఓం లబ్ధకామాయై నమః

---

లతాతనుః

తనువు సుకుమారమైనది. లతా హోయలు పోయే అని అర్థం.
హిమవత్ పర్వతంలో ఉన్నదని శంకరుల. చెబుతారు.
తటిలతా సమరుచి

తటిల్లతా సమరుచిః అన్న లలితా సహస్ర నామము ఇదే అర్థాని చెబుతుంది.

కర్బన చాప దీపం(Electrical Arc
Lamp) లో రెండుకర్బన కడ్డీలు ఉంటాయి.. వాటిమధ్య విద్యుత్సక్మాన్ని (Electrical
Potential) కలగజేస్తే వాటికోనలమధ్య చాపం లాగా, తెల్లగా మిరిమిట్లు గొలిపే 'కాంతిదీపం' ఏర్పడుతుంది. వెన్నెముక లో ఉండే 'ఇడా, పింగళా' నాడుల మధ్య సహస్రారం దగ్గర నుండిమూలాధారం దాకా ఉండే సుషుమ్నా నాడి గూడా, సరిగా ఇలాగే, రెండు కార్బన్ కడ్డీలా మధ్య ఏర్పడేచాపదీపం లాగా, అత్యంత కాంతివంతంగా ఈసాధన ప్రక్రియ లో మిరుమిట్లు గొలుపుతూప్రకాశిస్తుంది. దీనిని నల్లని రెండు మేఘాల మధ్యజరిగే విద్యుత్ ఉత్సర్గంలో (Electrical Discharge) వెలుపడే మెరుపు తీగ (lighting
Thunder) లాగాపోల్చి మంత్రపుష్పం లో
"నీల తోయద మధ్యస్థా ద్విద్యుల్లే ఖేవ భాస్వరా " అని చెప్పబడింది.

"కంటికి మెరుపు తీగ ఎలాంటిదో – సాధకునకుఅమ్మవారు అలాంటిది" అని అర్థం చేసుకోవాలి.
ఓం తలాతనపే నమః

—————————————

లలామరాజదళికా లంబిముక్తాలతాంచిదా
లంబోదర ప్రసూర్ల భ్యా లజ్జాఢ్యలయవర్జితా॥

లలామ రాజదళికా
కస్తూరి తిలకంచే  శోభించే లలాటం కలది.
లలోమము అంటే కస్తూరి తిలకం.
బిందు వు నుంచి సహస్రారం వరకూ ఈ నామంతో ధ్యానించాలి.

ఓం లలామరాజదళికాయై నమః

————————————-

లంబిముక్తాలతాంచితా

అమ్మ వేసుకున్న ముత్యాల హారాలు గురించిన నామం. ముత్యాల హారాలు ప్రేలాడుచున్నాయి.
సర్వాంగముల యందు ప్రేలాడే నవరత్న ఖచిత సువర్ణ హారములు కలది అమ్మ.
లలాటం నుంచి, నాసాగ్రహం నుంచి కంఠం నుంచి, చేతుల నుంచి, నడుము నుంచి ఇలా హారములు ప్రేలాడుతున్నాయిట.
అవి లతల్లా అమ్మను పెనవేసుకున్నాయట.
ముత్యాల హారాలతో అమ్మవారిని ధ్యానిస్తే. మనస్సు మెమ్మదిస్తుందిట. ముత్యాని చంద్రుడికి సంబంధించినది.
లంభమంటే ఆధారం. అమ్మనే ఆధారంగా చేసుకొని హృదయంతో ప్రేలాడుతున్నారుట మునులు ఋషులు.
వారిని ఈ జన్మల చట్రం నుంచి తప్పిస్తుంది. అమ్మ.
ఓం లంబముక్తా లతాంచితాయై నమః

---

లంబోదర ప్రసూః

లంబోదరుని జనని.
గణపతిది లం బీజం. అది పృధ్వీ తత్త్వం. ఆయనను తలచుకుంటే అమ్మకు సంతోషం.
ఓం లంబోదనప్రసూపే నమః

---

లభ్యా

పొందతగినది. ఏది పొందింతే ఇక పొందవలసినది లేదో. ఆ తత్త్వమే అమ్మ.
పొందవలసినది, పొందినది కూడా ఆమే. బ్రహ్మం నిత్యం ఉన్నా బహిర్ దృష్టితో ఉన్న వారికి తోచదు.
ఒక స్త్రీ నెక్లెస్ కోసం వెతుక్కుంటున్నది. ఎవరో చెప్పారు నీ మెడలోనే ఉంది చూడు అని. అద్దంలో చూసుకుంటే మెడలో ఉంది. కొత్తగా వచ్చినది కాదు. ఉన్నదే. కాని దాని మీద దృష్టి లేనందున తెలియకున్నది. బ్రహ్మ మైన అమ్మ కూడా అంతే.

మనం మన కళ్ళజోడు తల మీద పెట్టుకొని ఇల్లంతా వెతుకుతాము. తీరా చూస్తే మన దగ్గరే ఉంటుంది. అలా అమ్మను చూడవలసిన రీతిగా చూస్తే మనలోనే ఉంది.

ఓం లభ్యాయై నమః

————-

లజ్జాఢ్యా

లజ్జచే శోభించుచున్నది. యాదేవి సర్వ భూతేషు లజ్జా రూపేణ సంస్థితా.

సంస్కారం వలన అంతఃకరణానికి వచ్చే సంస్కారం.

ప్రపంచం నుంచి ముడుచుకుపోవటం లజ్జ.

కుల స్త్రీలకు మాత్రమే ఉండేది లజ్జ. శ్రీవిద్య లజ్జా.

సంస్కరించ బడిన మనస్సుతో మాత్రమే అమ్మను తెలుసుకోగలరు.

ఓం లజ్జాయై నమః

——————————-

లయవర్జితా

లయము లేనిది.

నాశనం లేనిది. అన్నీ లయం చేసుకుంటుంది కాని ఆమెకు లయంలేదు.

ఓం లయవర్జితాయై నమః

+++++++++++++++

హ్రీంకారరూపా హ్రీంకారనిలయా హ్రీంపదప్రియా

హ్రీంకారబీజా హ్రీంకారమంత్రా హ్రీంకారలక్షణా॥

————

హ్రీంకార రూపా

హ్రీంకారం అమ్మవారి రూపం. రూపించబడినది. నిరూపించబడినది. తెలియపడుచున్నది, నిర్దేశించబడినది.  మంత్రంలో పంచమ బీజం. హ్రీ అమ్మవారి రూపం. భువనేశ్వరి బీజం.  దేవత యొక్క అనంతమైన శక్తి ని తనలో దాచుకున్నది బీజం. మర్రి చెట్టుకు మర్రివిత్తనం బీజంలా.

హ్రీంకారమే రూపంగా గలది.

ఓం హ్రీంకారరూపాయై నమః

---

హ్రీంకారనిలయా

హ్రీంకారంలో నివసించే తల్లి.

హ్రీం అన్న అక్షరం గృహంగా గలది. కాబట్టి ఈమె హ్రీంకార నిలయా.

హ్రీంకారనిలయాయై నమః

—————————-

హ్రీం పద ప్రియా

హ్రీం పదమందు ప్రియంగా గలది.

హ్రీం చేత పొందబడుచున్నది. అంటే తెలియపడుచున్నది. హ్రీం పదం హ్రీకీరం. మంత్రదేవత ప్రకాశక రూపం దేవత యొక్క శక్తి కలిగి యుంది.

హ్రీం పదమందు ప్రీతి కలిగినది.

ఓం హ్రీంపదప్రియాయై నమః

—————————-

హ్రీంకారబీజా

హ్రీంకారమును బీజంగా గలది.

హ్రీం కారమే బీజం. దేవతా మంత్రం.  హ్రీంకారం అమ్మవారి బీజమని అర్థం. గురువు ద్వారా మంత్రం ఉపదేశం పొంది వారు జపం చేసుకోవచ్చు.

హ్రీంకారబీజాయ నమః

---

హ్రీంకారమంత్రా

హ్రీంకార మంత్రంగా యున్నది. మననం చే రక్షించునది. హ్రీంకారమే మంత్రమని చెప్పబడుతోంది.
ఓం హ్రీంకార మంత్రాయ నమః

———————-

హ్రీంకార లక్షణ
హ్రీంకారం లక్షణంగా కలది.
హకారం శివుడు. రేఫం వహ్ని బీజం. ఈ రెంటివలన శక్తి కలిగిన ఈశ్వరుడని చెప్పబడుతోంది.
హ్రీంకారమే లక్షణంగా కలది.
ఓం హ్రీంకారలక్షణాయై నమః

---

హ్రీంకారం బీజాక్షరం. సద్గురువు ద్వారా ఆ బీజాన్ని స్వీకరించి సాధన చెయ్యాలి.
హ్రీంకార నామాలు ఎన్ని ఉన్నా వాటి గురించి ఎక్కువగా చెప్పరు.

హ్రీంకార జపసుప్రీతా హ్రీంమతి హ్రీంవిభూషణా
హ్రీంశీలా హ్రీంపదారాధ్యా హ్రీంగర్భ హ్రీంపదాభిధా॥

హ్రీంకారజపసుప్రీతా

___________

హ్రీం కార జపము చే ప్రీతి పొందునది అని అర్థం.

ఓం హ్రీంకారజపసుప్రీతాయై నమః

హ్రీంమతీ

___________

హ్రీం కారం కలది.

వాచక రూపంగా కానీ, సూచించు రూపంగానీ, హ్రీం అన్న అక్షరం కలది.

ఓం హ్రీంమత్యై నమః

హ్రీంవిభూషణా

____________-

హ్రీంకారం విభూషణంగా కలది.

పరదేవత సర్వాలంకార విభూషణ.

ఆందం నుంచి సమస్తం ప్రసాదించగలదు హ్రీం పదం అమ్మవారు భూషణంగా ధరించింది.

ఓం హ్రీం విభూషణాయై నమః

హ్రీం శీలా

____________-

హ్రీంకారం యొక్క స్వభావం కలది.

శీలా అన్న మాటకు స్వభావం, ధర్మం అను అర్థం కలది. హ్రీం అన్న పదం బ్రహ్మ విష్ణు మహేశ్వరులను చెబుతుంది. వారి శీల మంటే స్వభావం సచ్చిదానందం. ఇట్టు వంటి శీలం కలది. అంటే సచ్చితానందం కలది. లేదా సత్త్వరజస్తమోగుణం కలది.

ఓం హ్రీంశీలాయై నమః

హ్రీంపదారాధ్య

———————————-

హ్రీం అన్న ఏకాక్షర మంత్రంతో ఆరాధించబడునది.

ఓం హ్రీంపదారాధ్యా యై నమః

హ్రీంగర్భ

——————-

హ్రీం మంత్రంతో త్రిమూర్తులు చెప్పబడతారు. ఈమె తన గర్భమందు అంటే స్వస్వరూపముతో అవినాభావసంబంధం కలిగియుంది.

ఓం హ్రీంగర్భాయై నమః

హ్రీంపదాభిధా

———————————

హ్రీంకారమే నామంగా ఉన్నది.

ఓం హ్రీంపదాభిధాయై నమః

+++++++++++++++

హ్రీం కారవాచ్యా హ్రీంకారపూజ్యా హ్రీంకారపీఠిక
హ్రీంకారవేద్యా హ్రీంకారచింత్యా హ్రీంహ్రీం శరీరిణి

హ్రీంకార వాచ్యా

హ్రీంకారముచే పరదేవత చెప్పబడుతున్నది.

పరదేవత సమిష్టిరూపం. హ్రీంకారం సమిష్టి శబ్దం.

ఓం హ్రీంకారవాచ్యాయై నమః

---

హ్రీంకారపూజ్యా

అమ్మవారు హ్రీంకారంచే పూజింపపడుచున్నది.
మూలమంత్రం దేవత యొక్క నామం. ఆ నామం అంటే ఆ మంత్రం తో అంతర్ముకులవుతున్నారు. ప్రణవం పెట్టి ఈ మాల మంత్రంతో శ్రీచక్రాదులందు పూజించవలెనని ఒక ఆగమ రహస్యం. అమ్మవారి అతి ప్రీతి బీజము కాబట్టి ఈ హ్రీంకారంతో అమ్మను పూజించవలెను.

ఓం హ్రీంకారపూజ్యాయై నమః

---

హ్రీంకారపీఠికా

ఈమె హ్రీంకారమునకు ఆధారం. పీఠిక అంటే ఆధారమని అర్ధముంది.
మంత్రానికి మంత్రదేవతకు బేధములేకున్నా అమ్మ ఈ బీజానికి ఆధారమని చెప్పబడింది.
శబ్ధం వలన అంటే ఈ బీజ నాదం వలన గోచరించబడుతున్నది కాబట్టి ఈ నామం సరి అయినది.
ఓం హ్రీంకారపీఠికాయై నమః

---

హ్రీంకారవేద్యా

హ్రీంకారంచే వేద్య.

తెలుసుకోవలసిన బ్రహ్మం నిర్గుణం.

అజ్ఞానంతో కూడిన సంసారంలో బ్రహ్మం నిగూఢమై ఉంటుంది.

బ్రహ్మం శుద్ధ పరమానంద స్వరూపం. దానికై విచారించాలి. అందరూ పొందకోరేది బ్రహ్మమే. అందుకు గురువును ఆశ్రయించాలి.

గురుముఖతా ఈ హ్రీంకార ఉపదేశం పొంది బ్రహ్మజ్ఞానం కొరకు ప్రయత్నించాలి. ఆ హ్రీంకారతో అమ్మను తెలుసుకోగలరు.

ఓం హ్రీకారవేద్యాయై నమః

---

హ్రీంకారచింత్యా

హ్రీంకారంచేత ఈమె చింతిపదగినది.

హ్రీం అమ్మవారి ప్రణవం. ఈ బీజమందు చింతన చేస్తూ ఉంటే అమ్మవారు తెలియపడతారు.

ఓం హ్రీంకారచింత్యాయై నమః.

---

హ్రీం

సర్వం హరించి ముక్తినిచ్చు బీజం.

హృఞ్ హరణే అన్న ధాతునుంచి హృధాతువు హరణార్థం. ఈ బీజమే పరమానంద ముక్తి.

ఓం హ్రీం నమః

---

హ్రీంశరీరిణి

హ్రీం శరీరంగా కలది. మూలమంత్రాత్మిక.

ఓం హ్రీం నమః

---

హకారరూపా హలధృక్పూ జితా హరిణేక్షణా
హరప్రియా హరారాధ్యా హరిబ్రహ్మేంద్రవందితా॥

హకారరూపా

హ కారంతో రెండవ కూటమి మొదలవుతోంది. ఈ కూటమి కామరాజ కూటమి.

మంత్రంలో ఆరవ అక్షర రూపంగా కలది. మంత్రం అమ్మ శరీరం. హ కారం రూపంగా గలది. హకారం చేత రూపించబడే తల్లి.

హ కారం ఈశ్వర బీజం. ఐశ్వర్య బీజం.

క, హ శివాక్షరములు.

ద్రష్ట బ్రహ్మ. సావిత్రీ చందస్సు. హృదయంలో ధ్యానించాలి. జీవుల హృదయంలో దహరాకాశంలో ధ్యానించాలి.

అమ్మ విద్యను దహరవిద్య అంటారందుకే.

మహాప్రాణం, మహాఘోషమని హకారానికి పేరుంది.

హ పలికినప్పుడు మూలాధారం లో మొదలై నాభి వద్ద వ్యక్తమవుతుంది.

ఓం హకారరూపాయై నమః

---

హలధృక్ పూజితా

హలమును ధరించువాడు చేత పూజింపబడినది. హలము అంటే నాగలి.

బలరాముడిచే పూజించబడినది. బలరామునిచే ధ్యానించబడినది ఈమె.

మరో అర్ధం హలము చేతపూనిన వారిచే పూజించబడినది. అంటే వారాహీ దేవి చేత పూజింపబడినది.
క్రియాశక్తి స్వరూపమైన వారాహీ దేవి చేత పూజింపబడుతున్నది.
ఓం హాలదృక్పూజితాయై నమః

---

హరిణేక్షణా

హరిణం ఏణము. లేడి యొక్క కన్నులు కలది. అన్నింటినీ ఎల్లప్పుడు చూస్తూ ఉంటుంది కాబట్టి హరిణేక్షణా.
ప్రకాశవంతమైన చూపులు కలది కాబట్టి హరిణేక్షణా.
ఓం హరిణేక్షణాయై నమః

---

హరప్రియా

హరుని యొక్క ప్రియురాలు. శివవల్లభ. హరుని అంటే శివుని ప్రియునిగా గలది.
తిరిగి తిరిగి శివుని తలుచుకోవటం సమయాచారం. శివుని స్మరణ వలన శివాశక్తుల తేడాలేదు.
శ్రీవిద్యలో సమయాచారం ఉన్నతమైనది.

ఓం హరప్రియాయే నమః

---------------------------------------------------------------------------------------------------------------------------------------------

హరారాధ్యా

హరుని చేత ఆరాధ్ఆరాధించబడుచున్నది.
కేవల సచ్చిదానంద స్వరూపం వలన ఆరాధ్య.

సౌందర్యలహరిలో శంకరులు అందుకే

శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో న ఖలు కుశలః స్పందితుమపి।
అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుం వా కథమకృత పుణ్యః ప్రభవతి॥

అంటూ శివుడు కూడా శక్తి తోడు లేనిదే ఏమీ చెయ్యలేడని చెబుతారు.

ఓం హరారాధ్యాయై నమః.

------------------------------------------------

హరిబ్రహ్మేంద్రవందితా

సర్వదేవతల చేత ఆరాధించబడుతున్నది.

అలా బ్రహ్మ ఇంద్రలు తదితర దేవతలు చేత పూజించబడుచున్నది.

లలితా సహస్రనామాలలో  హరిబ్రహ్మేంద్ర సేవితా

అన్న నామం ఇదే చెబుతుంది.

హరి = విష్ణువు చేత ; బ్రహ్మ = బ్రహ్మ చేత ; ఇంద్ర = ఇంద్రుని చేత ; సేవిత = సేవించబడునది.

హరి బ్రహ్మేంద్రులే కాదు సకల దేవతల చేత సేవించపడే దేవతా అమ్మవారని దేవి భాగవతం చెబుతుంది

"బ్రహ్మ విష్ణు స్తథా శంభుః వాసవో వరుణో యమః
వాయురాగ్నిః కుబేరశ్చ త్వష్టా పుషాశ్వినౌ భగః
ఆదిత్యా వసవా రుద్రా విశ్వే దేవా మరుద్గణాః
సర్వే ద్యాయంతి తాం దేవిం సృష్టిస్థిత్యంత కారిణీమ్"

అన్న శ్లోకం లో అమ్మవారిని సేవించటం శ్రేయస్కరమని చెప్పబడింది.

ఓంహరిబ్రహ్మేంద్రవందితాయై నమః

= = = = = = = = = = = = =

హయారూడాసేవితాంఘ్రి హయమేధసమర్చితా

హర్యక్షవాహనా, హంసలాహనా హతదానవా॥

హయారూఢాసేవితాంఘ్రిః

హయారూఢా అంటే. అశ్వమాత్ర సేనానీ. అమ్మవారి పాశం నుంచి వచ్చింది అశ్వరూఢా. వశంకరి శక్తి. ఆమె పాశశక్తి. ఇంద్రియాలను నియంత్రిస్తుంది.

ఈమె వశంకరీ. ఈమే వశంలో అంతా ఉండటమంటే, ఇంద్రియాలు నియత్రించటము. ఆమె చేత సేవించబడిన పాదములు కలది అమ్మవారు.

ఇంద్రియ నిగ్రహం కలిగిన వారిచే పూజింపడు తల్లి.

ఇంద్రియాలను అశ్వాలతో పోలుస్తారు.

ఈ అశ్వారూఢా శీఘ్రంగా అమ్మవారి అనుగ్రహం ఇప్పిస్తుంది.

ఓం హయరూఢాసేవితాంఘ్ర్యై నమః

---

హయమేధసమర్చితా

అశ్వమేధాది యజ్ఞములచే ఆరాధించబడుతుంది.

ఇంద్రియాలను జ్ఞానాగ్నిలో కాల్చటమే అశ్వమేధమే.

ఓం హయమేధసమర్చితాయై నమః.

---

హర్యక్షవాహనా

హర్యక్షం అంటే సింహం.

సింహం వాహనంగా కలది. అమ్మవారికి వాహనం సింహం. శ్రీ సింహయా మహాబలయా నమః అన్న మంత్రంతో సింహం ను కొలిచే రీతి మంత్రశాస్త్రంలో ఉన్నది.

ఓం హర్యక్షవాహానాయై నమః

---

హంసవాహనా

హంసను వాహనంగా కలది. సరస్వతీ రూపంలో ఉన్నది. హంస సూర్యుని, ప్రాణాన్ని సూచిస్తుంది. గమన శక్తి కలది హంస.

గమన శక్తి కలవాడు సూర్యుడు. సూర్యని యందు అమ్మవారు ప్రకాశిస్తున్నది. సూర్య మండల మధ్యన అమ్మవారు సంచారిస్తూ ఉన్నది.

ప్రాణం కూడా గమనశక్తి కలది. చేష్ట కలిగించేది ప్రాణం. ఉపిరిలో రెండు రెక్కల హంస ఉంది. అవి ఉచ్ఛ్వాస, నిశ్వాసలుగా గమనం కలిగినది ప్రాణం.

అమ్మవారు ప్రాణానికి ప్రాణం. కదులుతున్న ప్రాణంలో కదలని శక్తి అమ్మవారు. శ్వాస లో శబ్దం ఉంటుంది. ప్రసరణం కలిగినది సరస్వతి.

ఓం హంసవాహనాయై నమః

---

హతదానవా

దానవులను హతమార్చునది. దానవులు వచ్చినప్పుడు అమ్మవచ్చి ఆ దానవులను హతం చేసి భక్తులను కాపాడుతుంది.

ఓం హతదానవాయై నమః

-------------------

హత్యాదిపాపశమనీ హరిదశ్వాదిసేవితా
హస్తి కుంభోత్తుంగకుచా హస్తికృత్తి ప్రియాంగనా

హత్యాదిపాపశమనీ

హత్యా, బ్రహ్మహత్యా  మొదలైన పాపాలను అమ్మవారు శమింపచేస్తుంది.
అమ్మను ఆశ్రయిస్తే పాపాలు వాటంతట అవే పోతాయి.
హరిర్హరతి పాపాని దుష్టచి త్తైరపి స్మృతిః అవిచ్ఛయాऽపి సంస్పృష్టో దహత్యే పహిపా వకః
తెలియక ముట్టుకున్నా అగ్ని కాలుస్తుంది. అలా అమ్మ పాపాలను దహిస్తుంది.
సర్వ పాపాలు పోతాయి ఇక.
ఓం హత్యాదిపాపశమన్యై నమః

---

హరిదశ్వాదిసేవితా
హరిద్వర్ణం అంటే మరకతం వంటి రంగు గల అశ్వాలు కలవాడు ఇంద్రుడు. ఇంద్రుడు మొదలు సర్వ దిక్పాలకు చేత పూజలందుకునే తల్లి.
దిక్కులంతచా వ్యాపించిన కిరణములు కలవాడు సూర్యుడు.
సూర్యుని చేత పూజింపబడేది.
శ్రీవిద్య వలననే దిక్పాలకలు చమ పనుచేయ్యగలుగుతున్నారు.

ఓం హరిదశ్వాదిసేవితాయై నమః

---

హస్తికుంభోత్తుంగకుచా

ఏనుగ కుంభం వంటి కుచములు కలది.

అమ్మ వారి మంత్రం మూడు కూటములు కలవి. కామరాజ కూటమి కంఠం నంనంచి కటి వరకు.

సర్వ విశ్వానికి ఆహారమిచ్చేది ప్రకృతియే. ఆ ప్రకృతియి అమ్మయే.

ఏనుగు ముఖమున్నవాడిని పోషించిన తల్లి అని తెసుకేయ

ఓం హస్తి కుంభోత్తుంగకుచాయై నమః

---

హస్తికృత్తిప్రియాంగనా

హస్తి యొక్క కృతి అంటే ఏనుగు చర్మం అంటే ఇష్టమున్నవాడు శివుడు. ఆ శివునకు ప్రియమైన అంగన అంటే భామిని.

ఓం హస్తికృత్తిప్రియాంగనాయై నమః

---

హరిద్రాకుంకుమాదిగ్ధా హర్యశ్వాద్యమరార్చితా

హరికేశసఖీ హాదివిద్యా హాలమదాలసా

హరిద్రాకుంకుమాదిగ్ధా

హరిద్రా అంటే పసుపు. పసుపు కుంకుమలు దిగ్ధా పూయపడింది.

అమ్మవారికి పసుపుకుంకుములు  ముఖ్యం. మొదటి వర్ణం ఎరుపు. స్పందన ఎరుపు. ఒకటి పసుపు ఎరుపు. ఒకటి ఎరుపు ఎరుపు.

అమ్మవారు హిరణ్యవర్ణాం. అది పసుపుకుంకుమలు. అందుకే అమ్మవారు పూజకు పసుపుకుంకుమ

ముఖ్యం.

ఓం హరిద్రాకుంకుమాదిగ్ధాయై నమః

—————————————-

హర్యశ్వాద్యమరార్చితా

హర్యశ్వుడు అంటే సురేశ్వుడు అంటే సూర్యుడు. అమ్మవారికి సూర్యుడు కూడా ఉపాసించాడు. అది సూర్యవిద్య.  అమ్మ కృపతో సూర్యడు కూడా తన విధులను చేస్తున్నాడు.

ఇంద్రుడు కూడా హర్యశ్వద్యుడు. ఇంద్రుడు మొదలుగా దేవతలు అమ్మవారిని అర్చించారు. విద్యలో ఇంద్రుడు కూడా ఒక ప్రధానమైన భక్తుడు, సాధకుడు.

ఇంద్రవిద్య కూడా ఒకటి యుంది.

ఇంద్రుడు అమ్మ భక్తుడు. అమ్మే ఇంద్రునికి విద్య ఇచ్చిందని కేయోపనిషత్ లో చెప్పబడింది.

ఓం హర్యాశ్వాద్యమరార్చితాయై నమః

——————————————————-

హరికేశసఖి

హరికేశుని సఖి

కామేశ్వరుని సఖి యగు పరదేవత.

శివుని కోలుచుకోవటం అమ్మకి ఇష్టం. హరికేశుడు శివుడు.

హరికేశుడు అంటే సూర్యచంద్ర కిరణములు కలవాడు. ఆయన జటాజూటం అంతా కిరణములే. అవి బంగారు రంగు కిరణాలే ఆయన జటాజూటం. ఆయన సఖి అమ్మవారు.

ఓం హరికేశసఖాయై నమః

—————————————-

హాది విద్య

అమ్మవారి విద్య 12 రకాలు. 12గురిచే ఆమె మంత్రం ఆరాధించబడింది. మంత్రం క తో మొదలైయితే కాదివిద్య. "హ" తో మొదలైయితే హాది విద్య. అమ్మను లోపాముద్రాదేవి కొలిచింది. ఆమె చేసిన మంత్రం "హ" తో మొదలయ్యే హాది విద్య.

ఓం హాదివిద్యై నమః

————————-

హాలమదాలసా

క్షీరసాగర మధనం చేస్తున్నప్పుడు పుట్టినది మొదట హాల. అంటే మధిర. అమ్మ వారిని వారుణి మదవిహ్వాల అన్న నామంతో కొలుస్తారు.
అమ్మవారు వారుణి తీసుకొని మత్తు కలిగియుంది. అంటే అది మాదకద్రవ్యం కాదు.
హాల అంటే వారుణి. వారుణీ విద్య అని ఉపనిషత్తులో ఉంది. అదే బ్రహ్మ విద్య. ఆ బ్రహ్మ విద్య తో అమ్మ త్రాగి ఉంటుంది. అది అమ్మ మదం. అది అహంకార మదం కాదు. సత్యరూప మదం. బ్రహ్మవిద్య పారవశ్యంతో ఉన్నది అమ్మ.
హ కారం ఆకాశం. లకారం ఫృథ్వి వరకు వ్యాపించిన తత్త్వమే అమ్మ.

---------------

సకారరూపా
సకారం రూపంగా కలదీ.
మంత్రంలో ద్వితీయఖండంలో దితీ్వయాక్షరంగా ఉంది.

ఓం సకారరూపాయై నమః

---

సర్వజ్ఞా
సర్వం ఎరిగినది. లుప్తం కాని సర్వ జ్ఞానం ఈమె స్వరూపమే. అందుకే అమ్మవారు సర్వజ్ఞా.

ఓం సర్వజ్ఞాయై నమః

---

సర్వేశీ

సర్వకార్యాలను అంతర్యామిగా ప్రేరేపిస్తుంది.
కాబట్టి సర్వేశి.
ఓం సర్వేశ్యై నమః

---

సర్వమంగళా

సర్వ ప్రకార శుద్ధ విశిష్ట చైతన్య రూపము. పరమానంద స్వరూపం. కాబట్టి అమ్మవారు సర్వమంగళ.
శివుడు సచ్చిదానంద స్వరూపం. ఆయనకు ఎవరి వలన ఆనందం కలుగుతుందో ఆమె సర్వమంగళా.
సర్వులకు స్వస్వరూపం, మంగళము కలగచేస్తుంది కాబట్టి సర్వమంగళా.
మంగళ రూపం సుఖ స్వరూపం కలది సరివ మంగళా.
తనను స్మరించు వారికి మంగళం కలగచేస్తుంది కాబట్టి సర్వమంగళా.

లలితా రహస్య నామాలలో సరివమంగళా నామం ఉంది.

'మంగళా' అంటేమంగళకరమైనది. శుభకరమైనది. అమ్మవారుఎక్కడ ఉంటె అక్కడ అంతాశుభమే ! పెళ్ళై పారాణిపాదాన్ని రుద్రభూమి(శ్మశానం)లో పెడితేఅదంతా భద్రభూమిగా, సుభద్రభూమిగా, శుభప్రదమై, సర్వసృష్టి కి ఉన్ముఖమైవిరాజిల్లి, మంగళకరమైంది.

అందుకే ఆ అమ్మవారికి ప్రణమిల్లుతూ "సర్వ మంగళమాంగళ్యే శివే సర్వార్ధ సాధికే, శరణ్యే త్ర్యంబకే దేవి, నారాయణి నమోస్తుతే " అనిచెప్పటం - అంతే కాదు,
"యశ్శివో నామ రూపాభ్యాంయాదేవిసర్వమంగళా',తాయోఃసంస్మరణా త్పుంసాం సర్వతోజయమంగళం" అని విగ్నేశ్వరపూజ ప్రారంభంలో సేచెబుతాం.

అనగా "నామరూపాలచేత ఏదేవుడు శివుడో,ఏ దేవిసర్వమంగళో ఆ ఇద్దరి స్మరణ - సర్వత్రా, సర్వ లోకవాసు

లకి, మంగళకరం" అని అర్థం.

"సర్వ మంగళ, సర్వకాలసర్వావస్థలలో శుభాలుకలిగించినది"

ఓం సర్వమంగళాయై నమః

---

సర్వకర్త్రీ

మాయా రూపం తో అమ్మవారు సర్వం అంటే సృష్టిస్థితిలయ తిరోదాన అనుగ్రహాలన్న పంచకృత్యాలు చేస్తుంది కాబట్టి సర్వకర్త్రీ.

ఓం సర్వకర్త్ర్యై నమః

---

సర్వభర్త్రీ

సర్వం భరించునది.

ఓం సర్వభర్త్ర్యై నమః

---

సర్వహంత్రీ

సర్వం హరించు తల్లి.

ఈ మూడు నామాల వల్ల యతోవా ఇమాని భూతాని జాయంతే అన్న శ్రుతి మాట తో సర్వంకు కారణమవుతున్నది.

సర్వహంత్రే నమః

సనాతనా

శ్రుతులలో బ్రహ్మం గురించి చెబుతూ అజో నిత్యః శాశ్వతోఽయం పురాణః అన్నట్లు అమ్మవారు అజు నిత్య శాశ్వత. ఈమె సనాతన అంటే నిత్యసిద్ధస్వరూప.

ఓం సనాతనాయై నమః

సర్వానవద్యా సర్వాంగసుందరీ సర్వసాక్షిణే।
సర్వాత్మికా సర్వసౌఖ్యదాత్రీ సర్వవిమోహినీ॥

సర్వానవద్యా

సర్వమునకు జ్ఞానైశ్వరం ఇస్తుంది. ఈమే సత్యాజ్ఞాననందరూపం.
అందరికీ వారి అభీష్టలను ఇస్తుంది. కాబట్టి సర్వా నవద్యా.

ఓం సర్వానవద్యైయై నమః

సర్వాంగసుందరీ
సర్వ అంగములు సుందరముగా ఉన్నది. అంగములు ఎక్కువ తక్కువలు లేకుండా సాముద్రికశాస్త్రం చెప్పిన లక్షణములతో ఉంది. కాబట్టి సర్వాంగ సుందరి.
ఈమె బ్రహ్మ స్వరూపం కాబట్టి సర్వులకు ప్రేమమయిగా ఉంటుంది.

ఓం సర్వాంగసుందర్యై నమః

---

సర్వసాక్షిణీ

సర్వులకు అన్ని కార్యాలకు, సాక్షిగా ప్రకాశిస్తున్నది.

ఓం సర్వసాక్షిణ్యై నమః

---

సర్వాత్మికా

సర్వులకు ఆత్మ స్వరూపంగా ఈమె ఉంటుంది కాబట్టి సర్వాత్మిక.
బ్రహ్మమే సర్వం వ్యాపించి సర్వులలో ఆత్మ రూపంగా యున్నది.
ఓం సర్వాత్మికాయై నమః

---

సర్వసౌఖ్యాదాత్రి

సర్వసౌఖ్యములను ఇచ్చునది. సౌఖ్యం అంటే
సుఖం. సర్వులకు సౌఖ్యమునిస్తుంది.
ఇష్టమైనవి పొందటం సౌఖ్యం. ప్రియమైన వారిని కలవటం సౌఖ్యం. అదే ప్రియం. అదే మోదం. ప్రమోదం.
సమిష్టి రూపమైన సౌఖ్యం ఆనందం. సర్వులకు ఆనందమిస్తుంది కాబట్టి సర్వసౌఖ్యదాత్రి.
ఓం సర్వసౌఖ్యదాత్ర్యై నమః

---

సర్వ విమోహిని

సర్వులను విమోహింపచేస్తున్నది.
భగవద్గీతలో "అజ్ఞానేనావృతంజ్ఞానం తేన ముహ్యంతి జంతవః" అన్నారు.

జ్ఞానం అజ్ఞానంచే కప్పబడి వుంటుంది.

ఇలా మోహించబజియున్నవారు వారి ఆత్మను గ్రహించలేరు.

కాని అమ్మవారిని ఆశ్రయించిన వారికి ఆ మాయ విడగొట్టి జ్ఞానమిస్తుంది జగన్మాత.

అలా  సర్వవిమోహిని అమ్మవారు.

ఓం సర్వవిమోహిన్యై నమః

---

సర్వాధారా సర్వగతా సర్వావగుణవర్జితా

సర్వారుణా సర్వమాతా సర్వభూషణభూషితా।

సర్వాధారా

జగత్తు బ్రహ్మం భిన్నమని చెప్పబడింది.

సర్వం చే అంటే కార్యం చేత అభేదరూపమున మాత అంటే ఊహించబడినది. జగ్గత్తులో ఏది సర్వ కార్యాలకు కారణమైన ప్రకాశమో ఆ ప్రకాశానికి అభిన్నమైనది.

ఓం  సర్వధారాయై నమః

---

సర్వగతా

సర్వమును పొందునది అని అర్థం.

ఓం సర్వగతాయై నమః

---

సర్వరుణా

సర్వమునకు సర్వ అంగములందు అరుణ రక్తంగ ఉంది.

సర్వరుణాయై నమః

________________-

సర్వమాతా

సర్వమాతా అంటే సర్వంకు  అభిన్నమైనది కానిది. బ్రహ్మమే.
ఓం సర్వమాత్రే నమః

---

సర్వావగుణవర్జిత

సమిష్టిలో ఆద్యాత్మిక సంబంధంచే ఆరోపించబడిన సత్వగుణాలు. వ్యష్థ యందు అంతఃకరణ ధర్మములకు కామాదులు.
సర్వంతర్యామిగా అన్నింటిలో సత్వరూపంగా ఉంది.
ఓం సర్వావగుణవర్జితాయై నమః

---

సర్వభూషణభూషిత

ఏయే ప్రాణులు ఏయే భోగ్య వస్తువులు సంపాదించుకుంటారో వాటన్నిచేత ఈమె అలంకృత
భక్తులు తమ ఇష్ట దైవ ప్రితి కొరకు సరివ భూషాణాలతో అమ్మవారిని అలంకరిస్తారు.
ఈమె మహారాణి అవటం చేత అందరు ఈమెకు సమర్పిస్తారు.
ఓం సర్వభూషణభూషితాయై నమః

++++++++++++++++++++++

కకారార్థా కాలహంత్రీ కామేశీ కామితార్థదా
కామసంజీవనీ కల్యా కఠినస్తనమండలా ॥

కకారార్థా

కకారము అర్థము కలది. సకారముకు ప్రయోజనం అయినది. కకారమే తానైనది.

"కం బ్రహ్మ" అని శ్రుతి వాక్యం. కకారమంట్ బ్రహ్మమే యని అర్థం చేసుకోవాలి.

ఓం కకారార్థాయై నమః

---

కాలహంత్రీ

కాలము హరించునది.

అందరినీ కాలం నశింపచేస్తుంది. ఈమె కాలమును హరిస్తుంది. ఈమె దగ్గర కాలం పని చెయ్యదు.

కాలం కబళించలేని పరతత్త్వం.

పింళ నాడి సూర్యుడు. ఇడా నాడి చంద్రుడు. వాళ్ళుకు లెక్క ఉంది.

రోజుకు జనులు 21,600 సార్లు ఉచ్వాసలు నిచ్వాసలు జరుపుతారు. అలా రోజుకు ఆయుక్షీణమవుతూ ఉంటాయి. ఇది అజపారూపము. అజపామంత్రము అంటే హంస మంత్రం. ప్రతి మనిషిలో జరిగే సోహం యే హంస. ఆ ఉపిరిని నియంత్రరణ చేస్తే ప్రాణం పెంచుకోవచ్చుట.

ఎవరు అమ్మవారుని ఉపాసిస్తారో వారిని కాలం నుంచి బయటపడేస్తుంది అమ్మవారు.

మృత్యు భయం ఉండదా సాధకులకు.

కాల భయం లేని అమ్మవారు. ఆమె కాలం. పశుపతి శక్తి అమ్మవారు.

ఇంద్రియాల నియమించిన వాడికి మనోన్మనీ

స్థితి. అంటే సహస్రారంలో కామేశ్వరీ కామేశ్వరులు సారస్యం పొంది నిజానందంలో ఉంటారు.

ఓం కాలహంత్ర్యై నమః

---

కామేశీ

కామేశీ అమ్మవారు. కోరికను కామం మంచారు. కామేశ్వరి. కాముని పత్ని.
భోగ్య పదార్ధాలను కామ మంటారు.

ఓం కామేశ్యై నమః

—————————————-

కామితార్ధదా

కామితమములగు అర్ధమునిచ్చునది.
జీవులడిగినది అమ్మవారు తీరుస్తుంది.
అజ్ఞానం పోగొట్టి జ్ఞానమిస్తుంది.

ఓం కామితార్ధదాయై నమః

———————————————

కామసంజీవినీ

కాముని సంజీవింపచేసింది.
కాముడంటే ఇక్కడ మన్నథుడు.
మన్మథుడు ఈశ్వరుని మూడవ కన్ను నుంచి వచ్చిన అగ్నికి భస్మం అయ్యాడు.
మన్మథుడు కాలిన బూడిద తో భండాసుర ఉత్పత్తి జరిగింది. ఇది మనకు లలితా సహస్రనామాలలో తెలుస్తుంది.
మరణించిన మన్మథుని కొరకు రతీదేవి అమ్మవారిని ప్రార్థించగా అమ్మవారు మన్మథుని సంజీవింప చేసింది. అంటే మరల ప్రాణాలనిచ్చింది. కాని శరీరం మాత్రం లేదు అతనికి. ఆ దంపతులకు సంతోషానిచ్చింది అమ్మవారు.
ఆమె కామసంజీవిని.
ఓం కామసంజీవిన్యై నమః

---

కల్యా

అమ్మవారు కలయించుటకు అంటే ధ్యానించుటకు యోగ్య.

అమ్మవారి సర్వత్తమదైవత్వం వలన అమ్మవారిని ధ్యానిస్తే అమ్మ అనుగ్రహిస్తుంది.

సృష్టి ప్రారంభం కల్యా. అమ్మవారే కదా అప్పుడు న్నది. ఉదయం ప్రారంభం కల్యా. ఉదయం తొలిపోద్దులో ధ్యానించే వారికి అమ్మ అనుగ్రహం ఉంటుందట అందుకే.

రోగనిరోదకం కల్యా అని మరో అర్థం. అమ్మవారిని ధ్యానిస్తే రోగాలను మాపుచేస్తుంది.

సకల కళలందు నేర్పరిరాలు అని కల్యా. మంగళకరమైన మాటలు కలది. వేదరూపుణి కల్యా అని చెప్పబడింది.

ఓం కల్యాయై నమః

---

కఠనస్తన మండలా

ప్రపంచాలి పాలించే తల్లి కాబట్ట్ ఆమె స్తనముల వ్తస్థావన ఉంది.

అతి స్థిరముగా ప్రపంచాని అమ్మ పోషిస్తున్నదని అర్థం.

ఓం కఠినస్తనమంజలాయై నమః

---

కరభోరుఃకలానాథముఖీ కచజితాంబుదా

కటాక్షస్యందికరుణా కపాలిప్రాణనాయికా॥

*****

కరభోరు

కరభము వంటి ఊరువులు కలది.

కరభోరు, మణిబంధాదాకనిష్ఠం కరస్య కరభో బహిః అని అమరం.

మనికట్టు మొదలుకొని చిటికినవ్వేలు మొదటిదాకగల చేతి వెలుపలిచోటు కరభము.

ఓం కరభోరవే నమః

---

కలానాథముఖీ

చంద్రముఖి, కళలనగ చతుర్షష్టి కళలు, కళలను ప్రేరేపించువాడు కళానాధుడు విశ్వసిత మేత ద్యద్ ఋగ్వేదో యజుర్వేదః సామవేదః.
శాస్త్రయోవిత్యాత్ అను న్యాయము చేతను బిరహ్మాం నుండి వేదములు మొదలైనవి.
అట్టి చతుష్షష్టి కళానాధుని వంటి ముఖం కలది. చంద్రుని వంటి ముఖం కలది.

ఓం కలానాధముఖ్యై నమః

---

కచజితాంబుజా

కచములంటే కేశములు. జితమంటే అధరీకృతం. అంబుదములంటే మేఘములు.
అమ్మవారి కురులు మేఘమండలం కంటే పైనున్న శిరోరుహభారం కలది.
అమ్మవారి కేశములు ఆకాశం కన్నా ఎత్తుగా వ్యాపించి నీలి మండలములా ప్రకాశిస్తున్నాయట.

ఓం కచజితాంబుజాయై నమః

---

కటాక్షస్యంది కరుణా

కటాక్షం నుండి ప్రవిచించుచున్న కరుణ కలది.
కరుణ అంటే దీనుల యెడ దేవతలు చూపు.
అది అంతరంగమైనందున బయటకు కనపడదు.
పూజా సమయంలో భక్తుడు భక్తితో పూజిస్తాడు. వానిపై దేవత కరుణతో ఉంటుంది.
భక్తులను కరుణించటానికి దేవతలకు కరుం యుండాలి.
నవరసాలలో కరుణ ఉత్తమైన రసం.

దేవత కరుణ భక్తుల మీద జాలువారుతుంది.

కటాక్షం నుంచి జాలువారుతున్న కరుణ కలది అని చెప్పవచ్చు.

ఓం కటాక్షస్యందికరుణాయై నమః

---

కరాలిప్లాణనాయకా

కపాలం కలవాడు కపాలి.  కపాలియే ఆనందభైరవుడు.

అతని ప్రాణనాయిక నే కపాలిప్రాణనాయిక.

ప్రాణమంటే పంచప్రాణలకు ఉపలక్షణం. నాయిక అంటే అధిష్టానరూపం. ప్రేరేపించునది.

దేవిని ఆశ్రయించి జీవిస్తున్నారు దేవతలు.

పరమైశ్వరుని ప్రాణవల్లభ ప్రయ అని అర్థం.

ఓం కపాలి ప్రాణనాయికాయై నమః

---

కారుణ్యవిగ్రహా కాంతా కాంతిధూతజపావలిః

కలాలాపా కంబుకంఠీ కరనిర్జితపల్లవా ॥

కారుణ్యవిగ్రహా

కారుణ్యమూర్తి అని అర్థం. కారుణ్యమంటే ముందు నామంలోని కరుణ భావమే అంటే కృప.

కరుణయే మూర్తీభవించినది కారుణ్యవిగ్రణ.

కారుణ్యమే విగ్రహ రూపమయితే అమ్మవారు. ఆమెకు రూపంలేదు నిజానికి. కాని కరుణ ఒక రూపంగా వస్తే ఆమె.

భక్తుల కోసం రూపం ధరించినది. ఆమె కరుణ.

అమ్మవారు ముఖ్యంగా కళ్ళ తల్లి.

కళ్ళ నుంటి కరుణ జాలువారుతుంది. అమ్మచూపులే కరుణ.

అరుణా కరుణా తరంగి సాక్షీం అన్నారు ధ్యాన శ్లోకంలో.

కణాక్షం నాట్యం చేస్తుంది కళ్ళనుంచి. మూక కవి ఇవే చెప్పాడు.

కృప అనే నాట్యకర్త రంగం మీద అంటే అమ్మ కళ్ళ అనే రంగం మీద నాట్యం చేస్తుందని చెబుతాడు తన మూకపంచదశిలో

అమ్మవారి కరుణ కన్నులలో కురిపిస్తుంది.

చిరు దరహాసంతో  అమ్మ తన కరుణను మన మీద కురిపిస్తుంది.

అట్టి కరుణ గల చూపులు గల తల్లి కారుణ్యవిగ్రహ.

ఓం కారుణ్యవిగ్రహాయై నమః

---

కాంతా

అత్యంత మనోహరి అని అర్థం.

కా అంతా కాంతా. వేదాంత స్వరూపం.

మదనగోపాల విగ్రహ అని మరో అర్థమట. అని శంకరభగవద్పాదుల వారు తన భాష్యాలో చెబుతారు.

అందుకే

"కదాచిదద్యాలలితా కృష్ణవిగ్రహీ వంశనాదవినోదేన కరోతి వివశంజగత్"॥ లలితా దేవి పుంరూపంలో కృష్ణవిగ్రహ్ అన్నారు. ప్రపంచాని మోహింపచెయ్యాలంటే అమ్మవారే చెయ్యగలరు కదా. ఇది త్రిపురతారనీయ ఉపనిషత్ లో చెప్పబడింది.

ఈ కాంతా శివకాంతయై అన్నారు.

శక్తి చక్రం యొక్క వికసినను కాంతా అంటారని శ్రీవిద్య చెబుతుంది.

ఓం కాంతాయై నమః

---

కాంతిధూతజపావళి

అమ్మవారి కాంతి ఎలా ఉందో ఈ నామంలో చెప్పబడింది. జపా పుష్పల ఎరుపును అమ్మవారి శరీర కాంతి తిరస్కరిస్తోందని అర్థం. జపాపుష్పాలంటే మంకెనపూలు. ఎర్రని పూలు. ఆ పూల ఎరుపు కాంతి కన్నా అమ్మవారి శరీర ఎరుపు కాంతి అత్యుత్తమం.

పోలికకు తెచ్చారు కవులు కాని అమ్మవారి కాంతిని వర్ణించగలమా?

ధూత అంటే జయించిన, తీసివేసిన, ఎగరకొట్టిన. అమ్మవారి వెలుగు జప్పాపుష్పాలును ఎందుకు పోలిక తేవటం? తెలియని వస్తువును గురించి చెప్పేటప్పుడు తెలిసినవి చెప్పి వాటిని జయించిన లేదా తిరగగొట్టిన అని చెప్పాలి. అప్పుడు మన ఊహలకు అందనంత అయిన దానిని పట్టుకునే ప్రయత్నం చేస్తాము.

ఈ జపావళిలు అల్పకాంతి కలిగినవి. అమ్మవారి శరీర కాంతికి సరితూగవు. కాని మనకు తెలిసినవి ఇవే మరి.

అలౌకిక విషయాలను లౌకిక తెచ్చి చూపు తిరగగొట్టేది అని చెప్పాలి.

మాయాది వికారంలేని పరమానంది చిత్భాస అమ్మవారి కాంతి. దానికి సమమైనది మరి ఒకటి లేదు.

ఓం కాంతిధూతజపావళ్యై నమః

---

కారుణ్యవిగ్రహా కాంతా కాంతిధూతజపావలిః
కలాలాపా కంబుకంఠీ కరనిర్జితపల్లవా॥

కలాలాపా

అమ్మవారి మాటలు కలాలాపా

అవ్యక్త మధురధ్వని. అమ్మ మాటలు కళలు.

అన్నీ కళలూ ఆమె మాటలు ఆమె స్వరూపములు. అమ్మ మాటలు వేదాలు.

అమ్మ మాటలు కవిత్వం. మూగవాడైనా అమ్మను స్మరించి లోకంలో ఉత్తమమైన కీర్తి పొందుతాడు.

అమ్మవారి మాటలు వాక్దేవతలు. అమ్మ వాగ్భకూట స్వరూపిణి కదా మరి.

వేదశాస్త్రమయీ వాణీ

యస్యాస్యాః పరదేవతా అన్న శాస్త్ర వాక్యం దీనికి ప్రమాణం. వేద శాస్త్రమయమగు వాణి కలది పరదేవతా. అంటే అమ్మ పలుకులు వేదాలని అర్థం.

“అవ్యక్తా భారతీ తథా” మధురమైన పలుకులు కలిగిన తల్లి.

ఓం కలాలాపాయై నమః

కంబుకంఠీ

శంఖం వంటి కంఠం కలది.

శంఖంతో కంఠం పోలుస్తారు. రేఖాత్రయం కలిగినది శంఖం. అంటే మూడు గీతలుంటాయి. అవి కంఠం మీద నడుము వద్ద ఉంటాయి.

మూడు గీత మూడు కూటములకు సంకేతం. మూడు ముడులైన బ్రహ్మగ్రంథి, విష్ణుగ్రంథి, రుద్రగ్రంథులకు సంకేతం.

వాగ్భవ, కామరాజ,శక్తి కూటములకు సంకేతం గా కూడా చెప్పవచ్చు.

ఓం కంబుకంఠ్యై నమః

---

కరనిర్జితపల్లవా

కరములచే నిర్జితమైన పల్లవము కలది.

అమ్మవారి చేతులు లేత చిగురుటాకుల కన్నా మెత్తగా ఉన్నాయట.

ఇక్కడ మనకు తెలిసిన ప్రపంచంలో అని సున్నితమైన, సుకుమారమైన మృదువైనవి లేత చిగురుటాకులు.

వాటిని నిర్జించటం అంటే, అవి అమ్మవారి చేతుల ముందు మృదత్వంలో పనికిరావుట.

చిగురుటాకులు ఎరువుగా ఉంటాయి.

అమ్మ చేతులు ఎరుపు. పైగా గోరంటాకు పెట్టుకున్న ఆ ఎర్రని చేతులను ధ్యానించాలి. ఆ చేతులు మనకు రక్ష.

ఓం కరనిర్జిత పల్లవాయై నమః

---

కల్పవల్లీ సమభుజా కస్తూరీతిలకాంచితా

హకారార్థా హంసగతిర్హాటకాభరణోజ్జ్వలా॥

కల్పవల్లీ సమభుజా

కల్పవల్లితో సమములగు భుజములు కలది.
కంఠం నుంచి చేతులు భుజాలు ఇవ్వన్నీ మధ్య కూట ధ్యానం.
నాలుగు చేతులతో అమ్మ అభయమిస్తుంది.
ఏకస్తదా సర్వభూతాంతరాత్మా రూపం రూపం ప్రతీరూపం ప్రతిరూపో బహిశ్చ" ఒక్కటైన సర్వభూతాంతరాత్మ
బహువిధరూములుగా వ్యాపించినదని శ్రుతి వాక్యం.
భగవానుడు కూడా గీతలో "తత్తదేవాఽపగచ్ఛత్వం మమ తేజోంశసంభపమ్" అని చెప్పాడు. (నా తేజస్సుతో
జనించినవి). అమ్మవారి భుజములు ధ్యానిస్తే అభయం కలుగుతుంది.
ఓం కల్పవల్లీ సమభుజాయై నమః

————————————-

కస్తూరీతిలకాంచితా

అమ్మవారు కస్తూరీ తిలకం ధరించింది.
కస్తూరీ తిలకం దాల్చిన నుదురు.
శరీరంలో కళలున్న భాగాలను అర్పించటం కళాన్యాసం.
స్వయంభూ మూర్తులలో ఆ కళలు సహజంగా ఉంటాయి. అలా అమ్మవారి కళా స్థానంలో తిలకం
దిద్దుకుంది.
ఇలా అమ్మ తిలకాన్ని ధ్యానించాలి.

ఓం కస్తూరీ తిలకాంచితాయై నమః

————————————

కల్పవల్లీ సమభుజా కస్తూరీతిలకాంచితా
హకారార్థా హంసగతిర్హాటకాభరణోజ్జ్వలా॥

ఈ రోజు "హ" కార నామాలు మొదలవుతున్నాయి.

హకారార్థ
హకరాం ఈశ్వర వాచకం. హ కారం ఆకాశబీజం. మొదట ఈశ్వర వాచం తీసుకుంటే రెండవ సారి ఆకాశం తీసుకోవచ్చు.
ఈశ్వర తత్త్వం ఆకాశమందు ప్రకటితం కాబట్టి హకారం ఈశ్వర, ఆకాశ తత్త్వంగా చెప్పవచ్చు.

ఆకాశబీజం చే చెప్పబడిన స్వరూప చైతన్య మే ఆకాశవిగ్రహ్.
"ఆకాశోహవై నామరూపయో ర్నిర్వహితా తే యదంతా తే యదంతరాతద్బ్రహ్మ" అని ఛాందోగ్యోపనిషత్ చెబుతుంది. ఆకాశమంటే నామరూపాలు నిర్వహించు, ఆ నామరూపాలు అంటక ఉంటే బ్రహ్మం అని అర్థం. హకారమంటే బ్రహ్మమే యని మనం అర్థం చేసుకోవాలి.
ఓం హకారార్థాయై నమః.

---

హంసగతిః

హంసగతి కలతల్లి.
హన్ ధాతువు నుంచి హంస అన్న శబ్దం వచ్చింది. హంస నడక సోయగంతో కూడిన నడక. అదే హంస వంటి నడక అని కూడా అనవచ్చు కదా. హంస అన్న మాట
సూర్య, ప్రాణ అన్న రెండు అర్థాలున్నాయి.
హంస గతి అంటే ప్రాణం యొక్క గతి(నడక) గమనాగమనములు కలది హంసగతి. అదే
ప్రాణస్య గతి. అంటే ప్రాణం చే జపించబడు

అజపామంత్రరూపిణి.

"హకారేణ బహిర్యాతి సకారేణ పువర్విశేత్"

అంటే శ్వాస హకారంతో బయలుదేరి సకారంలో ప్రవేశిస్తుంది. ఇది హంసగతి. (హంస, సోహం)

బ్రహ్మాండాలలో నిండిన చైతన్యం అమ్మవారు. ఆమె శ్వాస రూపంలో ప్రతి జీవిలో ఉన్న చైతన్యం , అదే అజపామంత్రం.

అంటే ప్రాణుల ఇచ్ఛతో సంబంధం లేక జరిగే క్రియ అజపాజపం. అది  మూలాధారం వద్ద నుంచి సహస్రం వరకూ సాగే ప్రయాణం హంస గతి. అదే హంస గమనం.   21600 శ్వాసలు రోజుకు మానవుడు చేస్తాడు. అన్ని మార్లు జపంగా చెయ్యటమే ఉపాసన.

బుద్ధికి తెలియకుండా హంసగమనం గా చెయ్యటమే ఉపాసన. శ్వాసలు లెక్కతో వస్తాడు మానవుడు. చిత్తవృత్తుల వలన అవి పెరగటం తరగటం జరిగితే ఆయుస్సు కూడా మారుతుంది.

యోగులు శ్వాసను అదుపులోకి తెచ్చుకుంటారు. వారికి  ఉద్రేకం లేక శాంతగా ఉండటం వలన వారి ఆయుస్సును వారు అనువుగా మలుచుకోగలరు. అదే యోగం.

ఇదే లలితా నామాలలో మరాళీ మందగమనా అన్న నామంతో చెప్పారు.

ఇట్టి శ్వాస యందు దృష్టి ఉంచి ధ్యానస్థితిలో ఉండటం అజపాజపం.   ప్రాణము నందు దృష్టి పెట్టి ధ్యానం చెయ్యటం.

అమ్మవారు జీవులకు గతి. అంటే పొందదగినది. పొందవలసినది కూడా. ముక్తి స్థానం కాబట్టి  అదే హంసగతి. హంసలు అమ్మవారి నుంచి నడక నేర్చుకున్నాయట. అంటే హంసలకు నడక నేర్పినది హంసగతి. ఆయుస్సు నిచ్చే బ్రహ్మ కు హంస వాహనం. అంటే మన శ్వాస నే హంస. ప్రాణాలకు గతి కాబట్టి హంసగతి.

హంసలు అంటే పరివ్రాజకులు.

వారు నిత్యా నిత్య వస్తు వివేకం కలిగి, వైరాగ్యంతో ఉంటారు. అట్టి పరమహంసలకు దిక్కుగా ఉన్నది హంసగతి. వారు ఆత్మ విషయం మాత్రం గ్రహిస్తారు.

వారు ఏది గతి యని ప్రార్థిస్తారో అది హంసగతి. ఆమె జీవులకు గతి. అంటే పొందవలసిన ముక్తి.

72 వేల నాడులు సందులు గొందులు. కాని

అమ్మవారు రాజపథంలో తిరుగుతూ ఉంటుంది. అదే సుషుమ్నా నాడి.
ఉచ్వాసనిచ్వాస రూపంలో తిరుగుతున్నది హంస. ఆ గతిని ధ్యానించేవారు సాధకులు.
సాధకులకు గతి అయినది హంసగతి. జీవన్ముక్తులకు గతి అయినది హంసగతి.

ఓం హంసగత్యై నమః

---

హాటకాభరణోజ్జ్వలా

సువర్ణ ఆభరణము ధరించినది. హాటకం అంటే బంగారం. బంగారు ఆభరణాలు అందాన్ని చేర్తి ప్రకాశింపచేస్తాయి.
హాటకం అంటే శివుడు. శివునకు శోభ చేకూర్చునది అమ్మవారు కాబట్టి హాటకాభరణోజ్జ్వల.
వాయు రూపంలో అందరిని నివసింపచేయునది, అంతరిక్షములో ఉండేది అని మరో అర్థం.

ఓం హాటకాభరణోజ్జ్వలాయై నమః

---

హారహారికుచాభోగా హాకినీ హల్యవర్జిత
హరిత్పతిసమారాధ్యే హఠాత్కారహతాసురా

హారహారికుచాభోగా

హారములు కలిగిన కుచప్రదేశము కలది.
మధ్యకూట ధ్యానము గురించి ప్రస్తావన చేస్తున్నారు.
అమ్మవారు వివిధ రకముల్లైన హారములను ధరించినది అని ఒక అర్థం. మనోహరమైన హరములు ప్రేలాడుతున్నాయట అమ్మవారికి.

హరునకు అంటే ఈశ్వరునికి సంబంధించిన హరములు అంటే ఈశత్వం, నిత్యతృప్తి, ఆప్తకామాది గుణాలు. వీటిని ధరించినది, అవిద్యను హరించునది కాబట్టి హారహరి.
ఈశ్వరుని ధరించినది అంటే ఈశ్వరుని మనస్సులో ధరించినది, ఈశ్వరునికి మనోహారి కాబట్టి హారహారి.
మాయను హరించి నిజమైన ఈశ్వర తత్త్వం ఆధారమైనద్ హారహారికుచభోగ.
ఓం హారహారికచాభోగాయై నమః

—————-

హాకినీ

అవిద్యను ఛేదించునది. పాపములను ఛేదించునది.

"ఆజ్ఞాచక్రాబ్జనిలయా,శుక్లవర్ణా,షడాననా,

హరిద్రాన్నైక రసికా, హాకినీ రూపధారిణీ "

లలితా నామాలలో కనపడుతుంది

-ఆజ్ఞా చక్రం లోనివసించునది

కనుబొమ్మలకు సరిగ్గా మధ్య ప్రాంతంలో ఈ ఆజ్ఞచక్రం వుంటుంది. ఇక్కడే ఇడా, పింగళా, సుషుమ్నా నాడులు కలుస్తాయి. ఈ స్థానాన్ని పురాణాలలో'కాశీపట్నం'తో పోల్చారు. శివుని పాలాగ్ని నేత్రంకూడా ఇదే. వాస్తు పురుషునకు ఇది ప్రాగ్దిశనుసూచిస్తుంది.
వివేక సూర్యోదయం జరిగేది ఈ కేంద్రం లోనే! కొన్ని ఆధ్యాత్మిక మార్గాలలో క్రతువులలో తూర్పుదిశనుసూచించే ఈ ఆజ్ఞాచక్ర స్థానానికి మిత్రుడుసూర్యోదయ సూర్యుడు అధిపతి గా చెబుతారు.
తైత్తిరీయోపనిషత్తులోని "శంనో మిత్ర శ్శంవరుణః...."అనే శాంతి పాఠంలో మొట్టమొదటగా శాంతికైప్రార్థించేది ఈ మిత్రునే. ఈ మిత్రుని ద్వారాఅమ్మవారు జ్ఞాన్నాని,వివేకాన్ని,తత్ఫలితంగా శాంతినికలగచేస్తుంది.
ఈ చక్రముని ఆంగ్లంలో 'Eye Brow Center'' అంటారు. ఇది కనుబొమ్మల మధ్య (బొట్టు పెట్టుకునేచోటుకు వెనుక ప్రాంతం ) ఉంటుంది. మనశరీరంలోని 'మనస్సు' తత్త్వాన్ని నియంత్రణచేస్తుంది.
ఈ చక్రాన్ని రెండు దళాలు కలిగిన పద్మంతోసాంకేతిస్తారు.
ఈ రెండు దళాలు 'హ ' క్ష ' అనే రెండు అక్షరాలబీజాలు. ఈ చక్ర అధిష్టాన దేవత 'సిద్ధమతా '

. ఈమె ఆరు ముఖాలు కలిగి, తెల్లని రంగులో 'హాకిని' శక్తి రూపంలో ఉండి , సప్త ధాతువులోని 'మజ్జా ' ధాతువు (ఎముకలలోని క్రొవ్వు) కు అది దేవత గాఉంటుంది.

తెలుపు రంగులో వుండునది. ఈ ఆజ్ఞా చక్రాదిదేవత తెలుపు రంగులో వుంటుంది. తెలుపురంగులో అన్ని రంగులు కలిసి వుంటాయి. లేదాఅన్ని రంగులు కలిస్తే చివరకు తెలుపు రంగువస్తుందని విజ్ఞానశాస్త్రం చెబుతుంది. అంటే _ ఈఆజ్ఞా చక్రం వద్ద క్రింద చక్రాలకు సంబంధించిననియంత్రణ బీజాలు గూడా వుంటాయి. అంటే , ఈఆజ్ఞ చక్రం లో క్రింద చక్రాలకు సంబంధించిన వాటినియంత్రణ కూడా పొందవచ్చు. ఇది పూర్తిగా జ్ఞానసంబంధమైన చక్రం.

---

హర్షప్రదా హవిర్భోక్త్రీ హార్దసంతమసాపహా
హల్లీసలాస్యసంతుష్టా హంసమంత్రార్థరూపిణీ॥

హర్షప్రదా

ఆనందం కలిగించునది హర్షం. ఆనందాయినీ. దేవదానవ యుద్ధాలన్నీ ఆనందం కోసమే. అసురులని నిర్జించి ఆనందం కలిగిస్తుంది అమ్మవారు. అసురులను నిర్జించి తనలో కలుపుకుంది. భక్తులను అనుగ్రహించి తనలో కలుపుకుంది.

కార్యకారణ సంబంధం చేత హర్షప్రదానమే హర్షహేతువు కూడా. హర్షానిస్తుందంటే ఆనందానిస్తుంది. ధనం, సంతానం ఇట్టి హర్షాదులను ఇస్తుంది అమ్మవారు. వ్యతిరేకతను ఖండించి హర్షమిస్తుంది హర్షప్రదా.

ఓం హర్షప్రదాయై నమః

---

హవిర్భోక్త్రీ

హవిస్సులను భుజిస్తుంది హవిర్భోక్త్రీ.

యజ్ఞస్వరూపమే అమ్మవారు. ముందు కర్మలు చెయ్యటమే ఎలాగో, తరువాత వాటి ఫలితం గురించి వేదంలో

చెప్పబడింది. ఆ సర్వ కర్మల ఫలితం అమ్మవారే. వేదస్వరూపిణి అమ్మవారే హవిర్భోక్త్రి.

యజ్ఞములలో భాగం దేవతలకు చెందుతుంది.

ఇంద్రుడు, బ్రహ్మ, హరి, శివుడులకు అగ్ని లో హవిస్సులను సమర్పిస్తే అమ్మవారే స్వీకరించి ఆయా దేవతలకు పుష్టినిస్తుంది.

ఆహారం నోటి ద్వారా స్వీకరిస్తే ఎలాగో అన్ని అవయములకు అందుతాయో అలా అమ్మవారు యజ్ఞరూపిణిగా హవిస్సులను స్వీకరిస్తున్నది. ఇది ఒక అర్థం.

ఉపాసనా పరంగా మరో అర్థం ఉంది.

మహాయాగ, బహిర్యాగ, రహోయాగమని మూడు యాగాల గురించి చెప్పారు వేదాలలో.

శ్రీచక్రార్చనను బహిర్యాగమని పేరు.

చక్రోపాసనలో ఒక్కో ఆవరణా పూర్తి చేసి అమ్మవారికి సమర్పిస్తారు. అలా అన్ని ఆవరణలలో ఉన్నది అమ్మవారే. అలాగే శరీరం లోపల అమ్మ కూర్చుంటే ఈ శరీరం రకరకాల వేషాలేస్తుంది(లోకకార్యాలు నడుపుతున్నది). ఇది అమ్మవారి క్రీడయని గుర్తించాలి.

అందుకే శరీరంతో చేసే పనులు అమ్మకు ప్రీతికరమైనవిగా చేస్తే అవి యజ్ఞంలో హవిస్సుల వంటివే. ఇలా సర్వ అహంకారాలనూ అమ్మవారైన చిచ్ఛక్తికి సమర్పించాలి. అది అంతర్యాగం.

శరీరానికున్న ఆవరణలను ఇలా దాటి అమ్మను చేరాలి.

సర్వకార్యాలు పరమైశ్వరి ప్రీత్యర్థం చెయ్యాలి.

ఇలా సర్వకర్మలూ నశింపచేసుకోవాలి. ఇటువంటి హవిస్సులను భుజింపచేసి మనలను ముక్తులను చేస్తుంది హవిర్భోక్త్రి.

ఓం హవిర్భోక్త్ర్యై నమః

---

హార్దసంతమసాపహా

హృదయం లోపలి చీకటిని అపహరించునది.

ఆత్మవిషయమున అవారకముగు సంతనము( అచ్చ చీకటి). అంటే కన్ను పొడుచుకున్నా కనపడని చీకటి.

ఈ చీకటి హృదయాన్ని పట్టి మనలను పీడిస్తున్నది. ఆ చీకటే మోహం. ఆ చీకటి. అవిద్యా మేహం. అది పోదు. మరి ఎలా? అంతటి చీకటినీ చీల్చు గల అమ్మ పాదాలు పట్టుకుంటే సరి.

అందుకే అమ్మ హార్దసంతమసాపహా.

ఓం హార్దసంతమసాపహాయై నమః

---

హాల్లీసలాస్యసంతుష్టా

హాల్లీసం వాటి యందు సంతుష్ట.

హాల్లీసం ఒక నృత్య విశేషం. "నారీణాం మండలీ నృత్యం బుధా హాల్లీసకము విదుః" అన్నారు. స్త్రీలు చేసే మండలీనృత్యం హాల్లీసకము. వృత్తాకారంగా స్త్రీలు నృత్యం చెయ్యటం. అది అమ్మవారికి ఇష్టమట.

అమ్మవారి చింతామణిగృహంలో దేవకాంతలు నృత్యం అమ్మవారికి వినోదం.

అమ్మ భావన కలలగానే భక్తుని హృదయంలో కలిగే భావాలు హాల్లీసాలు. ఆ భావాల ప్రకటితమై చేసే నృత్యం అమ్మ సంతోషిస్తుంది.

ఓం హాల్లీసలాస్యసంతుష్టాయై నమః.

---

హంసమంత్రార్థరూరిణి.

హంస మంత్రం యొక్క  అర్థం ఈమెట.

మంత్రం హంసగా మారాలి. హంసగా మారటమంటే శ్వాసగా మారాలి. అది ఎంతో సాధనచే తప్ప సాధ్యం కాదు.

హంస్సోహం అన్నది అజపామంత్రం. ఈ మంత్రంలో హకారానికీ, సకారానికీ మనిషి శ్వాసకు సంబంధం తెలుసుకుంటే వారికి హంసమంత్రం చేసిన ఫలం దక్కుతుంది. అందుకే దీనిని అజపామంత్రమని పేరు. సగర్భజపం. ఉచ్వాస, నిశ్వాసతో కలిపి మంత్రాని జపించాలి. ఇది అంత తేలిక కాదు.  ఇది అతి కష్టమైనది. దీనిని సాధించటమై సాధకుల లక్ష్యం.

హంసమర్థరూపము, పరమార్థం అమ్మవారు.

సోహం, హంసయే ఆ హంసమంత్రం.

ఓం హంసమంత్రార్థరూరిణ్యై నమః

---

హేమోపాదాననిర్ముక్తా హర్షిణీ హరిసోదరీ।

హాహాహూహూముఖస్తుత్యా హానివృద్ధివివర్జితా॥

---

హానోపాదాననిర్ముక్తా

హానా ఉపాదాన  నిర్ముక్తా.

స్వీకారము, పరిత్యాగం వంటి క్రియలు లేనిది. అనిష్టమందు పరిత్యాగం, ఇష్టమందు ఉపాదానం అన్నది లేనిది. అశరీరముతో ఉండేవారికి ప్రియాప్రియములు ఉండవు.

బ్రహ్మమనకు అంతఃకరణాది ధర్మములు ఉండవు. బ్రహ్మనిష్ులకు కూడా అంతే.

అందుకే అమ్మవారు హానాపాదాన నిర్ముక్త,, నిస్సంగ అని అర్థం.

“విముక్తశ్చ విముచ్యతే” విముక్తుడైనవాడు విమోచితుడని శ్రుతి వాక్యం.

బ్రహ్మంలో ఉన్నవారికి పట్టించుకునేది లేదు, కావల్సినది లేదు. అవధూతలకు కూడా ఇంతే. వారికి ఏదీ అంటదు.  బ్రహ్మం అనుభవము ఉన్నవారికి అద్వైత స్థితిలో సర్వత్రా బ్రహ్మమే. వారికీ పన్నీటికి, బురదుకు తేడా లేదు వారికి. ఆ స్థితి బ్రహ్మమే. బ్రహ్మమే అమ్మవారు.

ఓం హానోపాదాననిర్మక్తాయై నమః

---

హర్షణీ.

ఆనందమే అమ్మవారు. "ఏషహ్యేవానందయతి" అన్నది ఉపనిషత్ వాక్యం.

వస్తువు వలన ఆనందం బయటిది.

ఆనందం కలగటం లోపల నుంచి రావాలి, అదే అమ్మవారు. లోన ఉన్న అమ్మవారి వెలుగు వలన మనము ఆనందం అనుభవిస్తున్నాము. కాని అఖండ ఆనందం అమ్మవారి రూపమని తెలుస్తే ఇక మరి వెతకవలసినది లేదు. అందుకే సకల బ్రహ్మానందాలు అమ్మే అన్న ఎరుకతో ధ్యానిస్తే అమ్మ ఆనందం సదా నిలచి ఉంటుంది. అందుకే అమ్మవారు హర్షిణీ.

ఓం హర్షిణ్యై నమః

---

హరిసోదరి.

హరి అంటే కృష్ణుడు.

హరి సోదరి, కృష్ణ సోదరి.

దేవీ భాగవతంలో అమ్మవారు తాను కృష్ణునకు అభిన్నమని చెబుతుంది.

ఆమే మహామాయ. ఆమె అమ్మవారు. కృష్ణుడు అవతారం స్వీకరించినప్పుడు అమ్మవారు మహామాయగా ఉద్భవిస్తుంది. అందుకే సప్తసతిలో కూడా ఈ విషయం చెబుతారు. అమ్మవారి స్త్రీ రూపం కాళీ అయితే పురుష రూపం కృష్ణుడు.

ఓం హరిసోదర్యై నమః

---

హాహాహూహూముఖస్తుత్యా

గంధర్వుల పేర్లు హాహాహూహూ.

గంధర్వులలో ఎందరో ఉండగా వీరి పేరే ఎందుకు చెప్పినట్లు? గంధర్వుల గానం ఎంతో ప్రముఖమైనది. ఆ గానం సామ గానమే.

సామగానం అంటే గానమే. ఆ గానంలో ఎక్కువగా "హ...హా.....హు....హూ...." అంటూ పాడే రుక్కులనేకం.

అది వేదగానమే కాదు సామగానం కూడా.

ఇలా ఆ గంధర్వులు అమ్మవారిని స్తుతి చేస్తున్నారు. అది ఆత్మగానం. అదే సామగానం.

బ్రహ్మానంద పరిస్థితులలో  గంధర్వులు చేసే

చేసే గానం హాహా హూహూ.... అంటూ సాగే సామగానం. వారి అమ్మవారిని స్తుతించారని భావం.

లలితా నామాలలో కూడా మనకు సామగానప్రియా అన్న నామం వస్తుంది. అమ్మవారికి ఆత్మగానంగా సాగే సామవేద గానం ప్రియమైనది.

హాహాహూహూముఖసుతపతాయ్యై నమః

---

హానివృద్ధివివర్జిత.

తరగటం, పెరగటం లేదు అమ్మవారికి. పరిపూర్ణత్వానికి మార్పు ఉండదు.

కన్నులో ఉంది కాని కన్ను చూడలేదు.

నోటిలో ఉంది నోరు చెప్పలేదు

చెవిలో ఉంది కాని చెవి వినలేదు. మనలో ఉన్నా మనం గ్రహించలేకపోతున్నాము.

అదే కదా అమ్మవారు.

"న కర్మణా వర్ధతే నో కనీయాన్" బ్రహ్మవేత్త మహిమ ఎట్టిదంటే, అది కర్మచే తగ్గదు స్తుతి వాక్యం.

జనన, అస్తిత్వ, వృద్ధి, పరిణామ, అవక్షయ, నాశము అన్న లక్షణాలు లేనిది బ్రహ్మమొక్కటే. కాబట్టి ఇవి అమ్మవారి యందు పనిచెయ్యవు. అందుకే అమ్మవారు నిర్వకల్ప.

ఓం హానివృద్ధివివర్జితాయ్యై నమః

---

హయ్యంగవీనహృదయా హరిగోపారుణాంశుకా

లకారాఖ్యా లతాపుజ్యా లయస్థిత్యుద్భవేశ్వరీ॥

హయ్యంగవీనహృదయా

హయ్యంగ వీన మంటే నవనీతం.
అమ్మవారి హృదయం నవనీతం. నవీనతదృశమని చెప్పటం అమ్మను పలుచన చెయ్యటం. యోగుల హృదయములో కృపారస రూపముగా ఉన్నది అని అర్థంగా చెప్పుకోవచ్చు.
పరాత్పరి అయిన పరదేవతకు మనకు మల్లే హృదయం లేకపోయినా (మానవ అవయవం) అమ్మవారి సర్వాత్మరూపంలో హృదయం ఉంది. శ్రుతిలో "అవాగమనాః" అంటే బ్రహ్మంకు వాక్కు మనస్సు వంటివి ఉండవని చెప్పబడింది. కానీ హృదయం మంటే దయ.
ఈ దయనే హృదయ శబ్దంతో చెప్పబడింది. అనగా దయ ఒక రూపంగా మారితే అదే అమ్మవారు. ఆమె కరుణా దయకు రూపమై ఉన్నది.
ఓం హయ్యంగవీనహృదయాయై నమః

——————————-

హరిగోపారుణాంశుకా

ఆరుద్రపురుగుల వలే ఎర్రనైన అంబరము (వస్త్రం) కలది.
హరిగోపమంటే ఇంద్రగోపం. ఇవి ఆరుద్రపురుగులు. ఎర్రనివి వర్షాకాలంలో ఈ ఆరుద్రపురుగులు వస్తాయి.
హరిగోపము లా అరుణమగు ఎర్రనైన అంశుకం (అంబరం) కలది.
ఓం హరిగోపారుణాంశుకాయై నమః

——————————

లకారాఖ్యా

లకారం ద్వారా తెలియబడునది. లకారమే రూపంగా కలది. ఈ 'ల' మూడు కూటములలో ఉంది. (అమ్మ మంత్రం మూడు కూటములని చెప్పుకున్నాము మొదటే). మొదట కూటమిలో ల కారం పృథ్వీ తత్త్వంగా

చెప్పబడుతున్నది. రెండవ కూటమిలో 'ల' ఇంద్రునిగా కూడా చెప్పబడుతుంది. లకారం యొక్క ఆఖ్య అంటే వాచక శబ్ధం కలది.

ఓం లకీరాఖ్యాయై నమః

---

లతాపూజ్యా

లతలచే పూజింపబడునది. 'లవంతి వినమంతి ఇతి లతాః' అని చెప్పినట్లుగా లతలంటే పతివ్రతలు. అంటే వినయంగా ఉండేవారు వినమ్రంగా ఉంటారు వారు అమ్మవారంటే. వారిచే పూజింపబడునది.
పతివ్రతలంటే అరుంధతి మొదలగువారు.
రుద్రంలో కూడా లతా అన్న నామం వనదేవతాగా చెప్పబడింది. ఆమె లతలు ధరించిందట. వనదుర్గ నే లతాపూజ్యగా చెప్పబడింది.
"సమారాధ్యా మహేశానీం భుక్తింముక్తించ విందతి" మహేశానినారాధించి భుక్తినీ ముక్తీని పొందుతారని భావం.

ఓం లతాపూజ్యాయ్యై నమః

---

లయస్థిత్యుద్భవేశ్వరీ

లయము, స్థితి, ఉద్భవముకు ఈమె ఈశ్వరి.
ఎవరి నుంచి ఈ జగం పుడుతుందో, తిరిగి లయమవుతుందో వాడే పరమాత్మ పరమేశ్వరుడు. స్త్రీలింగంలో చెప్పాలంటే అమ్మవారు. లయ, స్థితి, ఉద్భవమునకు ఈశ్వరి.

సృష్టికి కారణమైన దాని గురించివేదమిలా చెప్పింది-
"యతో వా ఇమాని భూతాని జాయంతే" దేని నుంచి సర్వ భూతములు జన్మించుచున్నవో అని శ్రుతి వాక్యం. అంటే ఈ సృష్టిస్థితిలయలకు కారణం ఒక్కటే అని చెప్పబడింది. అది ఈశ్వరత్వమే. మట్టితో చెయ్యబడ్డ కుండలు రూపాలెదైనా వాటిలో మట్టే ఉందని తెలుసుకుంటే అన్నింటా అంటే మట్టితో చేసిన సర్వ

వస్తువులలో  ఉన్నదాని లక్షణాలు తెలిసిపోయినట్లేగా. అంటే మట్టి తెలిసినవాడు అన్ని మట్టి వస్తువుల స్వభావం తెలిసనవాడు అవుతాడు. అలాగే పరమాత్మ తత్త్వం తెలిసన వాడు జగమంతా అదే చూడగలడు. కార్యమైన కుండకు కుమ్మరివాడు నిమిత్తకారణం. మట్టి ఉపాదాన కారణం. కాని జగత్తుకు నిమిత్త ఉపాదాన కారణాలు అన్నీ ఆ పరమాత్మనే. సాలే పురుగు నుంచి దారం వచ్చి తిరిగి సాలెపురుగులోకే వెళ్ళిపోతుందట. అలాగే బ్రహ్మం/పరమాత్మ నుంచి జగత్తు వచ్చి తిరిగి ఆ పరమాత్మలోకే లయమవుతుంది.

ఈ నామములో మొదట లయ శబ్దం చెప్పారు. అది ప్రపంచం యొక్క అనాదిత్వం తెలియచేస్తుంది. అమ్మవారే లయ స్థితి ఉద్భవము(సృష్టి స్థితి లయమునకు) కారణమని ఈ నామం చెబుతోంది.

ఓం లయస్థిత్యుద్భవేశ్వర్యై నమః

---

లాస్యదర్శనసంతుష్టా లాభాలాభవివర్జితా
లంఘ్యేతరాజ్ఞా లావణ్యశాలినీ లఘుసిద్ధిదా॥

లాస్యదర్శనసంతుష్టా
నృత్యంను చూసి సంతృష్టమవుతున్నది.
తాళగీతాళులను ఉపయోగించి చేసే ఒక రకమైన నృత్యం. అది చూసి ఆనందపడేది.

మరో రకంగా చెప్పాలంటే అమ్మ శ్రీచక్రంలో మధ్యన ఉంటుంది. ఆమెకు అనేక మంది పరివార దేవతలున్నారు. అమ్మ చుట్టూ ఉన్నవారు  ఆ శ్రీచక్రంలో అనేక ఆవరణలలో ఉన్నారు.
వారిని చూసి సంతోషపడుతుందట అమ్మవారు.
నవచక్ర లాస్యాని చూసి ఆనందపడుతుందిట.  అంటే అన్ని ఆవరణనలలో నిండి ఉన్న దేవతల నృత్యాని లాస్యాని చూసి ఆనందించునది అని మరో అర్థముంది.

ఓం లాస్యదర్శన సంతుష్టాయై నమః

---

లాభాలాభవివర్జితా

లాభము అలాభము లేనిది.

ద్వందాతీత తత్త్వం లేదని చూపుతున్న నామం. పరబ్రహ్మ స్వభావం ద్వందము లేనిది. అంటే ఏకమైనది. ఒక్కటే.

అందుకే లాభం నష్టమని ద్వందం లేదు. పరిపూర్ణత ఉన్న చోట కోరిక ఉండదు.

"నమేపారాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన" అన్నది భగవద్వచనం. మూడులోకాలలో చెయ్యవలసినదేమీ లేదని, కావలసినదేమీ లేదని భగవానుడు చెబుతాడు గీతలో. అమ్మవారికి లాభనష్టాలు ఉండవు.

ఓం లాభాలాభవివర్జితాయై నమః

---

లంఘ్యేతరాజ్ఞా

ఇతర ఆజ్ఞలు అమ్మ పట్ల చెల్లవు.

అమ్మను ఎవ్వరూ ఆజ్ఞాపించలేరు. కాని అమ్మ ఆజ్ఞ ఎవ్వరూ ఎదురించలేరు.

మనం ప్రకృతికి పరతంత్రులం. స్వతంత్రత ఎవరికి ఉంటుందంటే ఎవ్వరూ వీరిని ఆజ్ఞాపించలేమో, ఎవరికీ ఈమె ఆజ్ఞ శిరోధార్యోమో ఆమె లంఘ్యేత రాజ్ఞ. లలితా నామాలలో కూడా మనం చదువుతాం "సర్వానుల్లఘుశాసనా" అని-

అమ్మవారి ఆజ్ఞలు, ఆవిడ ఏర్పాటు చేసిన విధివిధానాలు ఎవ్వరూ ఉల్లంఘించటానికి వీలు లేనివిధంగా ఉంటాయి. అవతలి వారు త్రిమూర్తులైనా, దేవతలైనా, దిక్పాలకులైనా, గ్రహాదులైఆమె ఆజ్ఞపాటించవలెను.

తైత్తిరీయంలో “భీషా ఽస్మాద్వాతఃపవతే , భీషోదేతిసూర్యః, భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ, మృత్యుర్ధావతి పంచమి ఇతి” - అని చెప్పబడింది.

ప్రపంచములో అన్నీ పదార్థాలు ఎలా వుండాలనిశాసించబడ్డాయే అలా ఉండాల్సినదే!

పంచదార తియ్యగా, ఉప్పు. ఉప్పగా వుండాల్సిందే! ఆ నిర్దేశాలు అమ్మవారి ఆజ్ఞలు. తిరస్కరించటానికివీలులేనివి.

అందరిమీద అమ్మవారు విధించే శాసనాలు. పొరపాట్లు, ఉపసంహారణ, మార్పులు ఈశాసనాలలో వుండవు.

మన ప్రమేయం లేకుండా ఇష్టాఇష్టాలతోసంబంధము లేకుండా అమ్మవారు మనలనుశాసిస్తుందన్నమాట!!

ఈ విషయమే ఆదిశంకరులు సౌందర్యలహరి లో‘జగత్సూతేధాతా’

జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే

తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశస్తిరయతి ।

సదాపూర్వః సర్వం తదిదమనుగృహ్ణాతి చ శివ-

స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః

తల్లీ! జగజ్జననీ!

బ్రహ్మ సృజించినా, విష్ణువు రక్షించినా, రుద్రుడు లయం చేసినా, వారు నీ ఆజ్ఞలతోనే నడుచుచున్నారని అర్థం.

అంటే అమ్మవారు పంచకృత్యాలు చేయువారు. ఆమెను ఉల్లంగించలేరు ఎవ్వరూ.

ఓం లంఘ్యేతరాజ్ఞాయై నమః

----------------------------------------------------

లావణ్యశాలినీ

లావణ్యతో ప్రకాశించునది. ముత్యంలో ఉన్న నిగనిగలను లావణ్యమనాలి.
సర్వలోకాశాలిని. లోకాల మించిన లావణ్యం అమ్మవారిది.

ఓం లావణ్యశాలిన్యై నమః

__________________-

లఘుసిద్ధిదా

నామాలను మననం చెయ్యాలి. అర్థాలను మననం చెయ్యాలి. తిరిగి తిరిగి మంత్రాని జపం చేస్తే సిద్ధినిచ్చే తల్లి కాబట్టి లఘుసిద్ధిగా.
జ్ఞానము, భాగ్యం మొదలైనవి ఇస్తుంది కాబట్టి లఘుసిద్ధిదా.
ఓం లఘుసిద్ధీదాయై నమః

______________________________

లాక్షారససవర్ణాభా లక్ష్మణాగ్రజపూజితా
లభ్యేతరా లబ్ధభక్తిసులభా లాంగలాయుధా
***

లక్షారససవర్ణాభా

లాక్షారసము వంటి వర్ణం కలది. లాక్షారసమంటే లక్క ద్రవం. లాక్షారసముతో సమానమైన వర్ణం కలది. అంటే శోభ, కాంతి కలది. అమ్మవారు అతి పాటవ విగ్రహ ప్రతిభ కలది అని అర్థం.

ఓం లక్షారససవర్ణాభాయై నమః

____________________________-

లక్ష్మణాగ్రజపూజితా

లక్ష్మణాగ్రజునిచే పూజింపబడినది. అగ్రం అంటే ముందు పుట్టినవారు. వారు రాముడు, భరతుడు. జ్యేష్ఠుడైన రామునిచే పూజింపబడినదంటే, వీరందరూ కూడా అమ్మవారిని పూజించారని అర్థం. రామునికి "శివలింగ ప్రతిష్ఠాతా" అన్న నామము రామాష్టోత్తరంలో మనకు కనపడుతుంది. అంటే శివదంపతీ పూజత్వం ఆ వంశంలో వారికుందన్ని తెలుపుతుందీ నామం.

లక్ష్మణుడి పరంగా చెప్పటంలో అంతర్యం లక్ష్మణుడు పరమభక్తుడు రామునికి. మనకు రామాయణంలో లక్ష్మణుడు లేని రాముడు కనపడడు. రాముని నీడలా సంచరిస్తాడు చిన్నప్పట్నించి. తన సర్వం రాముని పరం చేసిన నిజ భక్తుడు లక్ష్మణుడు. లక్ష్మణస్వామి నిజమైన భక్తికి, సేవకు గుర్తు. అట్టి నిజభక్తుని అగ్రజుడైన రామునిచే కొలవబడిన తల్లి అమ్మవారు.

ఓం లక్ష్మణాగ్రజపూజితాయై నమః

————————————————-

లభ్యేతరా

లభ్యమైన వాటి కన్న విలక్షణమైనది.

తాత్విక నామము ఇది.

లభ్యమనంటే కర్మ ఉపాసనల వలన కలిగేవి. అంటే ముందు వచ్చే ఫలాలు. అమ్మవారు వీటి కన్నా వేరైనది విలక్షణమైనది.

"నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్, తమాత్మస్థం" బ్రహ్మం నిత్యమైనది. మిగిలినవి అనిత్యములు. బ్రహ్మం చేతన కలిగినది. ఆత్మ వస్తువు అన్న ఎరుక కలిగినప్పుడు శాంతి కలుగుతుంది.

మోక్షం కొత్తగా వచ్చేది కాదు. కొత్తగా పొందేది కాదు. ముందు నుంచి ఉన్నదే. అలాగే ఉన్న తత్త్వమే. కాని మనం గ్రహించలేము. గ్రహించగలిగితే ఇక పొందవలసినది లేదు.

కర్మ జన్యమైన వాటి కన్నా విలక్షణమైనది అమ్మవారని ఈ నామార్థం.

ఓం లభ్యేతరాయై నమః

________________________-

లబ్ధ భక్తి సులభా.

అమ్మవారిని పొందటం చాలా కష్టం. కాని భక్తి కలవారికి అమ్మవారిని పొందటం సులభమే.
ఆ భక్తి కలగటమే దుర్లభం.

సామాన్యం, విశేషమని భక్తి రెండు విధాలు. అర్థకాములు, ఆర్తులు, జిజ్ఞాసులు అని భక్తులలో, భక్తిలో రకాలు.
కోరికతో దేవుని ఆశ్రయిస్తే వారు అర్థకాములు.
సామాన్యమైన భక్తులు. దీన్నే గౌడభక్తి అన్నారు.
వీరు తమ కర్మల ఫలాలను అప్పుడప్పుడు పొందుతారు. అట్టి లభ్య భక్తులకు అమ్మవారు సులభ.

ఆర్తులు. వీరు ఆర్తితో భగవంతుని ఆశ్రయిస్తారు. వారు వారి ఆర్తి తీర్చమని
ఏకభక్తిగా ఉంటారు. వారినీ అమ్మ అనుగ్రహిస్తుంది. వీరికీ అమ్మ భక్త సులభే.

మరి కొందరు భక్తులున్నారు. వారికి కేవలం అమ్మను ధ్యానించటం, భజించటం ఇష్టం. మరి కోరిక ఉండదు.
వారంటే అమ్మకు ప్రీతి. "జ్ఞానీత్వాత్మైవ మే నుతం"(గీత) అని భగవాననడు గీతలో చెప్పాడు. జ్ఞానం కోరేవారే
తన ఆత్మ అని చెప్పాడు భగవానుడు. వీరికి తన స్వస్వరూపమే అమ్మయని తలచి సేవిస్తారు.
వీరు ఉత్తములు. వీరి అహం అమ్మలో లయమవుతుంది.
స్వస్వరూప సంధానం ఉత్తమం.
స్వాత్మాభిన్నమైనది, పరచితి అయిన పరమోత్కృష్టమైన చైతన్యం అమ్మవారు. ఇది విశేషభక్తి.
అమ్మవారి నామం తలచినా కరిగిపోవటం, మైమరచిపోవటం కేవల ఉత్కృష్టభక్తి.
వీరంటే పరమాత్మకు ప్రీతి.
అమ్మవారి లలితా నామాలలో కూడా భక్తసులభ అన్న నామమే మనకు కనపడుతుంది. అమ్మవారు
భావానగమ్య.
స్వస్వరూప భక్తే విశేషభక్తి. దానికి ఫలితాలు ఉండవు. వీరి అహం అమ్మవారిలో లయమైపోతుంది. భక్తి

కలవారికి అమ్మవారు సులభ.

ఓం లబ్ధభక్తిసులభాయై నమః

---

లాంగలాయుధా

లాంగము అంటే నాగలి. నాగలి ఆయుధం కలది ఆ స్వరూపం. అనంతుడు స్వరూపం.
ఆదిశేషుడు బలరాముని రూపంగా చెప్పబడినా, వారాహీ దేవతకీ నాగలి ఆయుదం. ఆ రూపం కూడా అమ్మవారి నుంచే వచ్చింది కాబట్టి ఆ తల్లి కూడా భక్తులను అనుగ్రహిస్తోంది.
ఈమె అమ్మ వారి క్రియాశక్తి స్వరూపం. లలితోపాసనా ఈశ్వర సంకల్పశక్తి. కాబట్టి వరాహిని తలచిన అన్నప్రదాయినిగా కూడా ధ్యానిస్తారు. వారాహీదేవికి నాగలి, రోకలి ఆయుధాలు. ఇవి మనకు అమ్మను అనపూర్ణగా సూచిస్తున్నాయి. ఈమె ఆజ్ఞాచక్రమందు ఉంటుంది. ఈమె ధ్యానం వలన పనులలో ఉన్న అడ్డులు తొలిగిపోతాయి. ఈమె అమ్మవారి క్రియాశక్తి కాబట్టి ఈ తల్లి ఆరోగ్యం, ఆహారం పుష్టినిస్తుంది. పనులలో అడ్డు తొలిగి సజావుగా సాగుతాయి.

ఓం లాంగలాయుధాయై నమః

---

లగ్నచామరహస్త శ్రీశారదాపరివీజితా
లజ్జాపదసమారాధ్యా లంపటాలకులేశ్వరీ

---

లగ్నచామరహస్త శ్రీశారదాపరివీజితా

చేతులలో చామరములు ధరించిన సరస్వతీ, లక్ష్మీదేవి కొలుస్తున్నారట.
దీని అర్థం ఐశ్వరం జ్ఞానం అమ్మవారి కైంకర్యంకు వాడాలన్న ఒక అర్థం.

మూడు బీజాక్షరాలు ముగ్గురమ్మలను సూచిస్తాయి. అంటే మనం చేసే ఒక పూజలో ముగ్గురమ్మలు ధ్యానించబడతారని మరో అర్థం.

లలితా సహస్రంలో ఉన్న రమావాణి సవ్య దక్షిణ సేవితా అన్న నామార్థం ఇక్కడ కూడా వర్తిస్తుంది.

విత్తానికి, విజ్ఞానానికి అధిష్టాన దేవతలైన, సంపన్నలక్ష్మి, విద్యా సరస్వతి.

ఈ ఇద్దరు సింహాసనారూఢులైన అమ్మవారికి వరసగా ఎడమవైపున, కుడివైపున నిలబడివింజామరలు వీస్తూ ఉంటారని ఈ నామంసూచిస్తుంది.

దీనిని బట్టి, అమ్మవారిని సేవిస్తే ఈ ఇద్దరి వలన పొందవలసినవి కూడా అనుగ్రహింపబడతాయనిసూచన ఈ నామం లో ఉన్నది.

ఆది శంకరులు కూడా సౌందర్య లహరిలో ఇదేవిషయాన్నీ ప్రతిపాదిస్తారు.

ఓం లగ్నచామరహస్త శ్రీశారదాపరివీజితా నమః

————————-

లజ్జాపద సమారాధ్యా

లజ్జ అంతఃకరణ ధర్మం. అది జుగుస్సా, హేతువు, గూహన సాధనము (దాచుకొనుదేది).

"కామఃసంకల్పో విచికిత్సాఽశ్రద్ధా దృతి రధృతిః, హ్రీర్భీరిత్యేతత్ సర్వం మనఏవ" అన్నది ఉపనిషత్. అంటే కామము, సంకల్పం, విచిక్సిత(సంశయ జ్ఞానము), శ్రద్ధ, అశ్రద్ధ, ధైర్యం, అధైర్యం, లజ్జ, బుద్ధి, భయము. ఇవి అన్నీ మనస్సేనని శ్రుతి వాక్యం. కాబట్టి లజ్జ మనస్సే. మనస్సుతో చింతించవలసినది అమ్మవారు.

లజ్జాపద మంటే జీవ చక్రం/ జీవ సమూహం.

అందులో అధిష్టానానికి ఆధారమైన ఆనంద అభివ్యక్తికరణకు హేతువు అమ్మవారు. కాబట్టి బహిర్యాగానికి ఈమె పూజనీయ అని అర్థం.

లజ్జ అంటే ముడుచుకోవటం. అంటే బహిర్ముకత్వం వదిలి అంతర్ముకత్వం లోకి వెళ్ళటం. అదే మనలను లోలోపలికి నడిపించేది సాధన. అందుకే లజ్జరూపిణిగా అమ్మవారు సాధకులను అంతర్ముకత్వంలోకి లాగుతుంది.

ఓం లజ్జాపద సమారాధ్యాయ్యై నమః

——————-

లంపటా

లంపటములు కలిగియున్నది. "లం" పృథ్వీ వాచకం. అంటే జగత్. పటా అంటే అజ్ఞానము. విషయంతో బాగా అనుబంధం పెట్టుకోవటం లంపటం. అమ్మవారు సహజ లంపటం ఈశ్వరుడు.
అసహజమైనది మృత్యువు, సహజమైనది అమృతం. సహజమైన ఆ బంధం లంపటము.
నిరంతరం పరమాత్మతో అవినాభావ సంబంధం కలిగి వుండటం లంపటం. అది శ్రీ చక్రంలో కనపడుతుంది. లంపటా అంటే శ్రీచక్రం అని కూడా చెప్పబడ్డాయి. ఇది శ్రీచక్ర రహస్యం. పైనకి వెళ్ళే నాలుగు శివుని త్రికోణాలు. క్రిందకు వచ్చే ఐదు అమ్మవారి త్రికోణాలు. అవి ఒకటికి ఒకటిగా చొచ్చుకుపోయాయో అవి లంపట. ఇలా ఈ నామానికి వివిధ అర్థాలు చెప్పబడ్డాయి.

ఓం లంపటాయై నమః

————-

లకులేశ్వరీ

లకులముల స్థానమునకు ఈశ్వరీ.
లకులీశ్వ మన్న సంప్రదాయం ఉంది.

కుః అంటే భూమి . జగత్తు దీని యందు లయమవుతుంది కాబట్టి కులము. పంచభూతాత్మకమైనది ప్రకృతి. పంచభూతాత్మకమైనది సరివమూ మూల ప్రకృతిలో లయమవుతోంది.

పంచీకరణములో మనకు ఇది తెలుస్తుంది.
మూలప్రకృతి ప్రళయకాలంలోబ్రహ్మంలో లయమవుతుంది. అది ఈశ్వర శక్తి. దీనిని మయోపాధిక చైతన్యం

అంటారు. ప్రకృతి ఏ శక్తిలో లయమవుతుందో అది లకులము.
నిరుపాధిక చైతన్యం. మాయాతీత ప్రపంచం.
లకులేశ్వరి అమ్మవారు స్వాధిష్టాన మణిపూరకమధ్య విహరిస్తుంది.

యోగపరంగా  కులం అంటే షట్చక్రం. ఆరు చక్రాలను పైన ఉన్నది అకులం. అది సహస్రారం.
ఈ ఆరు చక్రాలను కలిపి కులం అంటారు. ఈ కుండలినీ ఈ చక్రాల మధ్య తిరుగుతుంది. ఈ కులం ఎందులో లయమవుతుందో అది లకులం. అది సహస్రార స్థానంలో ఉన్న ఈశ్వరి ఈమె.
చక్రాలు దాటుతూ అమ్మవారు వెళుతుంది. సహస్రారంలో ఉన్న పరమేశ్వరును లో కలుస్తుంది. కాబట్టి కుండలినీ శక్తి లకులేశ్వరిగా చెప్పబడింది.

ఓం లకులేశ్వర్యై నమః

---

లగ్నచామరహస్త శ్రీశారదాపరివీజితా
లజ్జాపదసమారాధ్యా లంపటాలకులేశ్వరీ

---

లగ్నచామరహస్త శ్రీశారదాపరివీజితా

చేతులలో చామరములు ధరించిన సరస్వతీ, లక్ష్మీదేవి కొలుస్తున్నారట.
దీని అర్థం ఐశ్వరం జ్ఞానం అమ్మవారి కైంకర్యంకు వాడాలన్న ఒక అర్థం.

మూడు బీజాక్షరాలు ముగ్గురమ్మలను సూచిస్తాయి. అంటే మనం చేసే ఒక పూజలో ముగ్గురమ్మలు ధ్యానించబడతారని మరో అర్థం.
లలితా సహస్రంలో ఉన్న రమావాణి సవ్య దక్షిణ సేవితా అన్న నామార్థం ఇక్కడ కూడా వర్తిస్తుంది.
విత్తానికి, విజ్ఞానానికి అధిష్టాన దేవతలైన, సంపన్నలక్ష్మి, విద్యా సరస్వతి.
ఈ ఇద్దరు సింహాసనారూఢులైన అమ్మవారికి వరసగా ఎడమవైపున, కుడివైపున నిలబడివింజామరలు వీస్తూ

ఉంటారని ఈ నామంసూచిస్తుంది.

దీనిని బట్టి, అమ్మవారిని సేవిస్తే ఈ ఇద్దరి వలన పొందవలసినవి కూడా అనుగ్రహింపబడతాయనిసూచన ఈ నామం లో ఉన్నది.

ఆది శంకరులు కూడా సౌందర్య లహరిలో ఇదేవిషయాన్ని ప్రతిపాదిస్తారు.

ఓం లగ్నచామరహస్త శ్రీశారదాపరివీజితాయై నమః

—————————-

లజ్జాపద సమారాధ్యా

లజ్జ అంతఃకరణ ధర్మం. అది జుగుప్సా, హేతువు, గూహన సాధనము (దాచుకొనుదేది).

"కామఃసంకల్పో విచికిత్సాఽశ్రద్ధా దృతి రధృతిః, హ్రీర్భీరిత్యేతత్ సర్వం మనఏవ" అన్నది ఉపనిషత్. అంటే కామము, సంకల్పం, విచిక్సిత(సంశయ జ్ఞానము), శ్రద్ధ, అశ్రద్ధ, ధైర్యం, అధైర్యం, లజ్జ, బుద్ధి, భయము. ఇవి అన్నీ మనస్సేనని శ్రుతి వాక్యం. కాబట్టి లజ్జ మనస్సే. మనస్సుతో చింతించవలసినది అమ్మవారు.

లజ్జాపద మంటే జీవ చక్రం/ జీవ సమూహం.

అందులో అధిష్టానానికి ఆధారమైన ఆనంద అభివ్యక్తికరణకు హేతువు అమ్మవారు. కాబట్టి బహిర్యాగానికి ఈమె పూజనీయ అని అర్థం.

లజ్జ అంటే ముడుచుకోవటం. అంటే బహిర్ముకత్వం వదిలి అంతర్ముకత్వం లోకి వెళ్ళటం. అదే మనలను లోలోపలికి నడిపించేది సాధన. అందుకే లజ్జరూపిణిగా అమ్మవారు సాధకులను అంతర్ముకత్వంలోకి లాగుతుంది.

ఓం లజ్జాపద సమారాధ్యాయ్యై నమః

—————————-

లంపటా

లంపటములు కలిగియున్నది. "లం" పృథ్వీ వాచకం. అంటే జగత్. పటా అంటే అజ్ఞానము. విషయంతో బాగా అనుబంధం పెట్టుకోవటం లంపటం. అమ్మవారు సహజ లంపటం ఈశ్వరుడు.

అసహజమైనది మృత్యువు, సహజమైనది అమృతం. సహజమైన ఆ బంధం లంపటము.

నిరంతరం పరమాత్మతో అవినాభావ సంబంధం కలిగి వుండటం లంపటం. అది శ్రీ చక్రంలో కనపడుతుంది.

లంపటా అంటే శ్రీచక్రం అని కూడా చెప్పబడ్డాయి. ఇది శ్రీచక్ర రహస్యం. పైనకి వెళ్ళే నాలుగు శివుని త్రికోణాలు. క్రిందకు వచ్చే ఐదు అమ్మవారి త్రికోణాలు. అవి ఒకటికి ఒకటిగా చొచ్చుకుపోయాయో అవి లంపట. ఇలా ఈ నామానికి వివిధ అర్థాలు చెప్పబడ్డాయి.

ఓం లంపటాయై నమః

________-

లకులేశ్వరీ

లకులముల స్థానమునకు ఈశ్వరీ.

లకులీశ్వ మన్న సంప్రదాయం ఉంది.

కుః అంటే భూమి . జగత్తు దీని యందు లయమవుతుంది కాబట్టి కులము. పంచభూతాత్మకమైనది ప్రకృతి. పంచభూతాత్మకమైనది సరివమూ మూల ప్రకృతిలో లయమవుతోంది.

పంచీకరణములో మనకు ఇది తెలుస్తుంది.

మూలప్రకృతి ప్రళయకాలంలోబ్రహ్మంలో లయమవుతుంది. అది ఈశ్వర శక్తి. దీనిని మయోపాధిక చైతన్యం అంటారు. ప్రకృతి ఏ శక్తిలో లయమవుతుందో అది లకులము.

నిరుపాధిక చైతన్యం. మాయాతీత ప్రపంచం.

లకులేశ్వరి అమ్మవారు స్వాధిష్టాన మణిపూరకమధ్య విహరిస్తుంది.

యోగపరంగా  కులం అంటే షట్చక్రం. ఆరు చక్రాలను పైన ఉన్నది అకులం. అది సహస్రారం.

ఈ ఆరు చక్రాలను కలిపి కులం అంటారు. ఈ కుండలినీ ఈ చక్రాల మధ్య తిరుగుతుంది. ఈ కులం ఎందులో

లయమవుతుందో అది లకులం. అది సహస్రార స్థానంలో ఉన్న ఈశ్వరి ఈమె.

చక్రాలు దాటుతూ అమ్మవారు వెళుతుంది. సహస్రారంలో ఉన్న పరమేశ్వరును లో కలుస్తుంది. కాబట్టి కుండలినీ శక్తి లకులేశ్వరిగా చెప్పబడింది.

ఓం లకులేశ్వర్యై నమః

---

హ్రీంకారకుండాగ్ని శిఖా హ్రీంకారశశి చంద్రికా

హ్రీంకార భాస్కరరుచిః హ్రీంకారాంభోదచంచలా

హ్రీంకారకుండాగ్ని శిఖా

హ్రీంకారమన్న కుండములో అమ్మవారు అగ్ని శిఖ.

హ్రీంకారము కుండం. వాచ్యవాచక సంబంధం పరబ్రహ్మం.

కుండం ప్రయోజనం అగ్ని శిఖ. ప్రకాశం అమ్మవారే. ఈ పరదేవత హ్రీంకార కుండానికి అగ్ని శిఖ.

మరో అర్థంలో మూలా ధారంలో ఉన్న కుండలినీ శక్తే.

హ్రీంకార సాధన వలన ప్రచోదమవుతుంది.

ఓం హ్రీంకారకుండాగ్ని శిఖీయై నమః

______________-

హ్రీంకార శశి చంద్రికా

అమ్మవారు హ్రీంకారము చంద్రుడైతే ఆమె వెన్నెల. చంద్రిక అంటే

చంద్ర్కునిక అభినమైన ప్రకాశచైతన్యం. చంద్ర స్వరూపం, సర్వలోకాలకు సంజీవకత్వం ఇచ్చే చైతన్యం.

హ్రీంకా శశిచంద్రకా అన్న ఈ తల్చిని మనం ఆజ్ఞా చక్రం నుంచి సహస్రారం వరకూ భావన చెయ్యాలి.

ఓం హ్రీంకారశశిచంద్రికాయై నమః

---

హ్రీంకార భాస్కరరుచి

హ్రీంకారం సూర్యుడైతే అమ్మవారు కాంతి. అంటే హ్రీంకారానికి అమ్మకు అభేదం రకరకాల ఉపమానాలలో చెప్పబడుతున్నది.

లోకోపకారానికి సూర్యుడు కాంతిని ప్రసరిస్తాడు. భాస్కరరుచి అంటే ప్రచండ భాస్కరుడు.

పన్నెండు దళాల అనాహతంలో సూర్యుని భావిస్తారు. ఇది ద్వాదశ సుర్యులకు గుర్తు. అనాహతంలో అమ్మవారిని ధ్యానించం ఒక ప్రక్రియ. ఇది మరో ముడిని విడదీసి కుండలినీ శక్తిని ముందుకు తీసుకుపోగలదు.

హ్రీంకారభాస్కరరుచయై నమః

---

హ్రీంకారభోదచంచలా

హ్రీంకారం మబ్బు అయితే అందులో ఉన్న మెరుపుతీగ అమ్మవారుట. చంచలా అంటే విద్యుల్లత. మేఘంలో మెరుపు మెరిస్తే అది తరువాత వచ్చే వానకు సంకేతం. సాధకునికి అమ్మవారు మెరుపులా మెరిసిందంటే తదుపరి వాని కామాలన్నీ (కోరికలన్నీ ) తీరుతాయని భావన. లలితా నామాలలో తటిల్లతా అన్న మామార్థమే మనం ఇక్కడ భావన చెయ్యాలి.

మణిపూరంలో ఈ ధ్యానం చేయ్యాలి.

పరదేవతకూ హ్రీకారానికీ తేడా లేదని చెప్పబడింది. ఇలా మూడు కూటములలో మూడు రకాలుగా అంటే మూలా ధారంలో ఉన్న కుండలినీ అగ్ని శక్తి, లేచి ముడులు విప్పుకుంటూ మణిపూరంలో విద్యల్లతాలా మెరుస్తూ, అనాహతంలో ప్రచండ సూర్యుని వలే కాంతులు వెదజల్లుతూ, ఆజ్ఞలో చేరి శశి చంద్రుని వెన్నెలలా చల్లదనం చేకూర్చి సహస్రారం చేరుతుంది.

ఇలా హ్రీంకార ధ్యానం వలన సాధ్యమని చెప్పబడుతున్నది.

ఓంహ్రీంకారాభోదచంచలాయై నమః

---

హ్రీంకారకందాకురికా హ్రీంకారైకపరాయణా

హ్రీంకారదీర్ఘికాహంసీ హ్రీంకారోద్యానకేతినీ॥

__________-

హ్రీంకారకందాకురికా

హ్రీంకారమన్న కంద దుంపకు అమ్మవారు మొలకట.

కందదాతీత బ్రహ్మ.

హ్రీంకారం కందం అంటే ధృడమైన బీజం. అంటే దుంప. హ్రీంకారమందు అంకురించిన దుంప. దుంపలో ఉత్పాదక శక్తి అధికం. అది శాఖలుగా, ఆకులుగా పువ్వులుగా వృద్ధి చెందుతుంది. ఫలలాగా మారి కంద సామర్ధ్య ప్రకటన చేస్తుంది.

హ్రీం కారం అన్న బీజానికి అమ్మకు భేదం లేదు కదా.

హ్రీంకార అన్నది ఆనందబీజం.

కుండలినీ ఉపనిషత్ లో హ్రీంకారాన్ని కంద మూలంగా అభివర్ణించారు. అది కుండలినే కందగా చెప్పబడింది. సాధన చేసిన భక్తునికి కుండలినీ లేవటమే కందగా చెప్పబడింది.  ఈ కుండలినీ లక్ష్యం ఆవిడచే చెబుతున్న స్వరూపం ఆవిడే. చెప్పేది అమ్మవారే, చెబుతున్న విషయము అమ్మేయని.

అదే వాచ్యవాచకార్థం.

ఓం హ్రీంకారకందాంకురికాయై నమః

---

హ్రీంకారైకపరాయణా

హ్రీంకారాని గమ్యం అమ్మవారే. ప్రధానమైన లక్ష్యం ఆవిడే.

ప్రయాణిస్తున్న గమ్యం కూడా అమ్మవారే.

సాధకులకు ఒక్కొక్క చక్రం దాటుతుంటే ఒక్కో శక్తి కలుగుతూ ఉంటాయి.  హ్రీంకారం చతుర్విధపురుషార్థాలకు సాధనం. ఆయనము అంటే జ్ఞాపకముగా, ప్రయాణముగా, పరాయణము కలది. ఈ బీజానికి వాచ్యార్థం మాయ. మాయకు విషయరూపంగా మాయారహితమైనది హ్రీంకార బీజం.

ఓం హ్రీకారైకపరాయణాయై నమః

———————————

హ్రీంకారదీర్ఘికాహంసీ

విశాలమైన కొలను ఉంటుంది. దీని దీర్ఘిక అంటారు. అటు వంటి కొలనులో హంసలా ఉంటుంది ఈ హ్రీంకారం. ఈ కొలను మూలాధారం నుంచి సహస్రారం వరకూ ఉంటుంది. ఆ కొలనులో హంసలా అమ్మవారు తిరుగుతూ ఉంటుంది. హంస ప్రయాణము అమ్మ నడకే. ఈ చక్రాలలో తిరుగుతూ సాధకునికి ఆనందాన్ని కలిగిస్తుంది. హంసతత్త్వమంతా మనమిక్కడ తలుచుకోవచ్చు.

హ్రీంకారోద్యానకేకినీ

————————-

ఆ తల్లి ఉద్యానంలో నెమలి. ఆ ఉద్యానవనం హ్రీంకారము.

హ్రీంకారం మన్న ఉద్యానములో నెమలిలా ఉన్నది అమ్మవారు.

నెమలి పురి విప్పినప్పుడు కన్నులపండుగే. వనములో అందం నెమలే. ఈమె ఆ హ్రీంకార ఉద్యానవనంలో కేకిని. హ్రీంకార దేవత ధ్వని, సచ్చిదానంద రూపమైన హ్రీంకారా వాచ్యానికీ, పరబ్రహ్మకూ బేధం లేదు. అమ్మవారి హ్రీంకార బీజం ప్రేమాస్పద పరమానంద రూపంగా గోచరిస్తున్నది అని భావము. సాధకులకు కుండలినీ ఆజ్ఞా చక్రంలో సంచరించే సమయంలో నెమలి అరుపులా వినిపిస్తుందట. అదే హ్రీంకార సంచారమని తెలుసుకుంటాడు.

ఓం హ్రీకారోద్యానకేకిన్యై నమః

-------------------

హ్రీంకారారణ్యహరిణి హ్రీంకారావాలవల్లరీ
హ్రీంకారపంజరశుకీ హ్రీంకారాంగణదీపికా॥

హ్రీంకారారణ్యహరిణీ
హ్రీంకారమన్న అరణ్యములో ఈమె హరిణి.
హ్రీంకారము ఇక్కడ అరణ్యంతో పోల్చారు. అరణ్యంలో ఉన్న సింహాలు వంటివి అవిద్య మాయ మున్నగునవి. కాని మనము హ్రీంకారమన్న జపంలోకెళ్ళితే మనకు లేడి వంటి అమ్మవారే దర్శనమగుతారు. నిరంతర ఉపాసన చేత సాధకుని భయం తొలిగించి అజ్ఞాన నివృత్తి చేసి వారిని అమ్మ అనుగ్రహిస్తుంది.
ఓం హ్రీంకారారణ్యహరిణ్యై నమః

——————-

హ్రీంకారావాలవల్లరీ

హ్రీంకారమన్న ఆవాలనికి ఈమె తీగె. హ్రీంకార మంత్రానికి వాచ్యవాచకతా అర్థము పరదేవతే. అమ్మవారు హ్రీంకార ఉపాసకులకు ఫలదాత. హ్రీంకారమన్న ఆవాలముకు వల్లరి తీగ గా ఉపమానం చెప్పబడింది. హ్రీంకారం జపచేసే సాధకులకు రక్ష ఇస్తుందని భావన.
ఓం హ్రీకారావాలవల్లర్యై నమః

—————-

హ్రీంకారపంజరశుకీ
హ్రీంకారమన్న పంజరంలో చిలక అమ్మవారు.
పంజరము రక్షణకు గుర్తుగా చెబుతారు. హ్రీంకార సాధకుల మనస్సులో నిలిచి ఉంటుదన్న భావన కూడా చెయ్యవచ్చు.

ఓం హ్రీకారపంజరశుక్యై నమః

---

హ్రీంకారాంగణదీపికా

హ్రీంకారమను ముంగిలిలో అమ్మవారు దీపమువలె ఉన్నది. ముంగిలో పెట్టిన దీపం లోపల బయటా వెలుగునిస్తుంది. హ్రీంకార జప సాధకునికిని ఇహపరాలనిస్తుంది. హ్రీంకార నిరంతర ధ్యానంతో, శ్రవణ మనన నిదిధ్యాసనలతో అపరోక్షానుభూతి కలుగుతుంది.
ఓం హ్రీంకారాంగణ దీపికాయై నమః

---

హ్రీంకారకందరాసింహీ హ్రీంకారాంభోజభృంగికా।
హ్రీంకారాసుమనోమాధ్వీ హ్రీంకారతరుమంజరీ॥

హ్రీంకారకందరాసింహీ
హ్రీంకార మనే కందరముకు అమ్మవారు సింహీ.
పర్వత్రాగ్రములో ఉన్న గుహ కందర. అందు ఉన్న సింహీ అమ్మవారు.
యోగులకు చిచ్ఛక్తి సాధనలో సింహనాదము వస్తుంది. ఆ సింహనాదము అంటే చిచ్ఛకి యొక్క విలాసం. ఇది ఒక అర్థం. హ్రీంకారమను వేదమౌళి అంటే ఉపనిషత్ లలో పరతమైనవి తేలికైన విషయాలు లేవు. అందులో క్లిష్టమైన విషయం అమ్మవారే. కాని యోగులనే యోదులు ఆ కందరంలోకి ప్రవేసించగలరు. వారిని అమ్మ అనుగ్రహిస్తుంది.
అంటే మందభక్తులకు కలుషితమైనవారు ప్రవేశించలేనిది ఈ హ్రీంకార సాధన.

ఓం హ్రీంకారకందసింహ్యై నమః

---

హ్రీంకారాంభోజభృంగికా

హ్రీంకార మన్న అంభోజం అంటే పద్మమందు అమ్మవారు భృంగికా అంటే భ్రమరం లేదా తుమ్మెద.
తుమ్మెద నాదం అమ్మవారికి విశిష్టమైనది. యోగులకు ఒకానొక దశలో భ్రమరీ నాధం వస్తుంది. అమ్మవారి శక్తులలో భ్రామరీ శక్తి విశిష్టమైనది.
తుమ్మది మధువు కొరకు పుష్పాలలో తిరిగినా పద్మం పైన ప్రత్యేఖమైనది. అలాగే పరదేవత సర్వభీజాలచే చెప్పబడినా హ్రీంకారం ప్రత్యేకమైనది.
మనకు శ్రీశైలంలో నెలకొని యున్న శక్తి భ్రమరీ శక్త్యే.
ఓం హ్రీంకారాంభోజభృంగియై నమః

——————-

హ్రీంకారసుమనోమాధ్వీ.

హ్రీంకారమనే సుమనస్సులందలి (పువ్వులలో) మాధ్వి అంటే మధువు.
పువ్వలలో ఉన్న మధువు, సుమనస్సులలో ఉన్న భక్తి అమ్మ స్వరూపమే.
హ్రీంకారంకు దేవతకు అభిన్నం కనుక ఈ సాధనలో ప్రయత్నపూర్వకంగా మనస్సును ఏకాగ్రం చేసి భక్తులు సాధన చెయ్యాలి. అట్లు చేసినా తరువాత వారి హృదయంలో జనించే సంతోషస్వరూపం అమ్మవారే.
ఓం హ్రీంకారసుమనోమాధ్యై నమః

————-

హ్రీంకారతరుమంజరి

హ్రీంకారమన్న చెట్టుకు పూచిన వుష్పగుచ్ఛం పరదేవత అని చెప్పబడింది.
హ్రీంకారం కల్పతరువు. ఈ కల్పతరువును ఆశ్రయించిన వారికి కలిగే ఫలము అమ్మవారే. పురుషార్థములు కోరినవారికి పురుషార్థములిస్తుంది. కోరని వారికీ సర్వం ఇస్తుంది. కోరవలసినదీ ఆ తల్లిసే. కోరికా, కొరిక ఫలమూ ఆమే. కాబట్టి ఆమే మంజరీ సాదృశ్యంగా చెప్పబడుతున్నది.

హ్రీంకారతరుమంజర్యై నమః

సకారాఖ్యా సమరసా సకలాగమసంస్తుతా
సర్వవేదాంతతాత్పర్యభూమిః సదసదాశ్రయాః॥

సకారాఖ్యా

మూడవ కూటమి అయిన శక్తి కూటమి నామాలు ఇవి. ఈ సకార నామంతో తృతియ కూటమి మొదలవుతున్నది. “శక్తి కూటైకతాపన్న కట్యధ్యోభాగధారిణీ” అన్న లలితా నామం మనం గుర్తు చేసుకోవాలి. పంచదశీ మంత్రములోని మూడవ కూటము అయిన "సకలహ్రీం" అనే అక్షర సముదాయాన్ని -"శక్తి కూటము" అంటారు. ఇది అమ్మవారి కటి ప్రదేశము నుండి క్రిందగా ఉన్న దేహ భాగాన్ని సూచిస్తుంది. సృజనాత్మక శక్తులుండుట వలన ఈ కూటాన్ని శక్తి కూటమన్నారు.
ఇంత వరకు చెప్పిన కూటములు వరసగా సువర్లోక, భువర్లోక, భూలోకాలతోను; దేవలోక, మర్త్య లోక , పాతాళలోకాలతోను గూడా సమన్వయ పరుచుకోవచ్చు. పురాణ కథలను ఆధ్యాత్మికంగా చెప్పుకునేటప్పుడు కూడా ఈ సమన్వయము పాటించాలి.

షట్చక్రాలు సహస్రారంతో కలసి ఏడూ చక్రాలవుతాయి. ఈ ఏడూ చక్రాలు రెండు త్రిభుజాలని, మధ్య కేంద్రబిందువు లాగా సమన్వయిస్తారు.
సహస్రార, ఆజ్ఞ, విశుద్ధి చక్రాలతో కూడి, పైన శీర్షం (Apex) ఉండే త్రిభుజాన్ని 'ఊర్ధ్వత్రికం' (Higher Triad) అనీ, మణిపూరక, స్వాధిష్ఠాన, మూలాధారాలతో కూడి క్రిందికి శీర్షం ఉండే త్రిభుజాన్ని అధోత్రికం (lowertriad) అని, ఈ రెండు త్రిభుజాలకు ఆధార బిందువు (fulcrum) లాగా ఉండే కేంద్రాన్ని 'అనాహతం' అనీ సమన్వయించుకుంటే -
ఊర్ధ్వత్రికం - 'వాగ్భవ కూటాన్ని' , అధోత్రికం - 'శక్తి కూటాన్ని' , అనాహత కేంద్రం తో ఉన్న మధ్య భాగం - 'కామరాజకుటముని ' లేదా 'మధ్యకూటాన్ని ' - సూచిస్తాయి.
అదే భావమిక్కడ ఉంది.
సకారం శక్తి అక్షరం. సకార రూపంగా అమ్మను కొలుస్తున్నామిక్కడ.

ఓం సకారాఖ్యై నమః

———-

సమరసా

సమమైన రసం కలిగినది. సమమగు రసమనగ ఏకరసం. అమ్మవారు చిదేకరసరూపిణి. ఆనందమనే రసం. సమముగా కలిగినది. సమమైన బ్రహ్మం. ఎవరోతో అమ్మవారు సమము కలిగియున్నది అంటే శివునితో. అదే సమభావం. సమాన ప్రీతి , రస అంటే ఆనందం కలిగియున్నది.
అమ్మవారు సర్వ వేదాలలో ప్రతిపాదించిన బ్రహ్మమే. సమం అంటే సమముగా వ్యాపించిన బ్రహ్మం. మనం చేసే ఉపాసనా జ్ఞానంతో కలిపి చేయటం వలన చేసేవారికి ముక్తి. అమ్మవారే పరబ్రహ్మ స్వరూపం. అమ్మను బ్రహ్మంగా చూపే నామాలు ఈ మూడువందల నామాలు.
లలితా నామాలలో మనకు చిదేకరసరూపిణీ అన్న నామం కనపడుతుంది.

విశ్వం లోని అన్నిటిలోను 'అమ్మవారి ' అస్తిత్వాన్ని తెలుసుకోవాలన్నా, గ్రహించాలన్నా, దర్శించాలన్నా, ఒకేఒక్క పదంతో సూచించే 'చైతన్యం' ఈ "చిత్" అని గ్రహించాలి.
ప్రతి జీవిలోను అమ్మవారి రూప, తత్వ సారాన్ని దర్శించేది కూడా ఈ ఒక 'చిత్' రసానుభూతితోనే !
అందుకని అమ్మవారు "చిదేకరసరూపిణి". "సారవంతమైన చైతన్యమే తన రూపముగా కలది. ఆ రూపమూ సమముగా కలది అని భావము.

వేదాలు కాంతలైతే వారి సింధూరం అమ్మ పాదదూళి. అంటే వేదాల కొన యున్నది అని. అంటే వేదాంతం అమ్మే. అనగా ఉపనిషత్తులు చెప్పేది అమ్మ తత్త్వమే. అమ్మవారిని మనం సగుణబ్రహ్మంగా ఆరాధించినా, నిర్గుణ బ్రహ్మంగా ధ్యానించినా బ్రహ్మంగా తెలిసి కొలుస్తున్నాము.
దీని వలన ఉపాసన కావలసిన ఫలితమివ్వగలదు.

ఓం సమరసాయై నమః

——————-

సకలాగమసంస్తుతా

సకలాగమములచే అమ్మవారు సంస్తుత.
సకల వేదములచే, ఆగమాలచే స్తుతింపబడుచున్నదీ తల్లే. ఒకే బ్రహ్మం సర్వ రూపాలుగా ఆరాధింపబడుతున్నది. ఆగమము మంత్రశాస్త్రం. నిగమమం వేదం. నిగమాగమములు చెప్పినదీ ఆరాధనరూపము. ఆ సర్వాగమాలచే స్తుతింపబడుచున్నదీ అమ్మవారు. ఆమె బ్రహ్మం.
ఆగంచ్చత శంకర ముఖా, గచ్ఛంతి గిరిజాముఖం, మీయంతే సర్వలోకేషు, తస్మాత్తే ఆగమాస్తుతాః అయ్యవారు చెప్పారు. అమ్మవారి ముఖతా అవి మనకు చేరుతున్నాయి. అంటే మన కోసం అమ్మ అయ్యవారిని అడిగి మనకు పంచుతున్నది కాబట్టి సకలాగమసంస్తుతా అయింది.
సకలాగమసంస్తుతాయై నమః

---

సర్వవేదాంతతాత్పర్యభూమిహిః

సర్వ వేదాల తాత్పర్య భూమి అంటే అర్థం అమ్మవారే.
వేదం యొక్క అంతం అనగా వేదాంతం. తత్త్వమస్యాది మహావాక్యాలు, వేదాంతమే.
భూమి అంటే విషయం. వేదాలు చెబుతున్న బ్రహ్మం అమ్మవారే. భూమి ఆధారం. దాని బట్టే సర్వ ప్రపంచం మనగలుగుతోంది. అలాగే అమ్మవారు కూడా వేదాలకు ఆధారం.
లలితానామాలలో సర్వవేదాంత సంవేద్యా నామం కలదు.

'వేదాంతము' అంటే 'వేదమునకు అంతము' అని కాదు, 'వేదమునకు చివరిలో చెప్పబడిన సారవంతమైన (essence) విషయ సంగ్రహం" అని అర్థం.
వీటినే ఉపనిషత్తులు' అంటారు.
వీటిలో 'బ్రహ్మ విద్య' యోగము, యోగ జీవన విధానము" అన్నీ కలిసి ఉంటాయి.
అన్ని ఉపనిషత్తులలో చెప్పబడిన జ్ఞానమంతా - "జ్ఞాన జ్ఞేయ స్వరూపిణి, ధ్యాన,ధ్యేయ, రూపిణి, ముక్తి

స్వరూపిణి, జ్ఞానగమ్యా " అయిన అమ్మవారి గురించే !!

అందుకనే అవి ఉపనిషత్తులు. 'స్రుతి శిరస్సులు' అని సార్ధక నామాలతో - జిజ్ఞాసులకు, యోగులకు, మోక్షగాములకి శిరోధార్యలయ్యాయి.
"సర్వోత్కృష్టమైన అన్ని ఉపనిషత్తుల చేత చక్కగా తెలుసుకొనబడినది"

వేదాంతమంటే ఉపనిషత్తులే. ఆ ఉపనిషత్ సారం అమ్మవారే. ఆమె గురించే చెబుతూ, ఆమెనే ఆధారంగా గలవి కాబట్టి సర్వవేదాంతతాత్పర్యభూమి అని స్తుతించారు.

ఓం సర్వవేదాంతతాత్పర్యభూమ్యై నమః

————-

సదసదాశ్రయా

సత్, అసత్ లకు కారణమైనది అమ్మవారు.
ఫయధివ్యప్తేజోభూతత్రయము
సత్ కు అసత్ కు ఆశ్రయమైనది. సతే కనపడుతోంది. అసత్ కనపడదు. కుండలో మట్టి ఉన్నా కనపడదు.
సత్ కార్యం. అసత్ కారణం.
వ్యక్తమై కళ్ళకు కనపడేదంతా, - 'సత్' వ్యక్తం కాకుండా కనపడకుండా వుండేది 'అసత్' అమ్మవారు ఈ రెంటి సమన్వయ స్వరూపిణిగా వుంటుంది.
తైత్తిరియం లో కూడా
"నిర్తుకంచానిరుక్తంచ, విలయవంచావిలయవంచ,
విజ్ఞానంచావిజ్ఞనంచ,
సత్యంచవృతంచసత్యమభవత్' అని పరమాత్మ తత్త్వం చెప్పబడుతున్నది.
అలాగే,మత్తఃస్మృతిఃజ్ఞానమపోహనంచ' -మత్తఃపరతరం నాస్తికించిదస్తిధనంజయ' అని భగవానుడు చెబుతాడు గీతలో...

స్కాందపురాణంలో -

యద్యదస్తి తయాభాతి యద్యన్నాస్తితయాపిచ

తత్సర్వం మహాదేవ మాయ యాపరికల్పితామ్' - అని చెప్పబడుతుంది.

ఇవ్వనీ ఒకటే భావన. చెప్పేది ఒక్కటే! 'భావ - అభావాలు' 'సత్యం - అసత్యం' 'అస్తిత్వం -నాస్తిత్వం' మంచి - చెడు మొదలైన వ్యతిరేకంగా అనిపించే ద్వంద్వాలన్నీ కూడా కలసి పరమాత్వ తత్త్వన్ని ప్రతిపాదిస్తాయి. పరమాత్మలో సమానమైనభాగాలుగా వుంటాయి.

'వ్యక్తా వ్యక్తములు,భావభావములుమొదలైన ద్వంద్వములు కలసియున్న రూపమును ధరించినది జగత్తుకు అధిష్టానమైన తల్లే సదాశ్రయా. ఆమె కనపడదు. కాని ఆమె వల్లే జగత్తు నడుస్తోంది. మట్టితో కుండ తయారైనది అని తెలిసిన తరువాత ఎన్ని కుండలు చూచినా మట్టిని తెలుసుకున్నట్లు ఎంత ప్రపంచం చూసినా దానికి కారణమైన జగదంబను గ్రహించగలం. ఎన్ని నగలున్నా బంగారం సత్యం, ఎన్ని కుండలున్నా మట్టి సత్యం ఎంత ప్రపంచమున్నా అమ్మవారే సత్యం.

అన్ని అమ్మే అని గ్రహించటమే సదాశ్రయా.

ఓం సదసదాశ్రయాయై నమః

కామేశ్వరీ పరామీడే కాదిహాది స్వరూపిణీ।

మాతృకావర్ణ లిప్తాంగే మహా శ్రీచక్ర మధ్యగాం॥

*****

సకలా సచ్చిదానందా సాధ్యాసద్గతిదాయినీ।

సనకాది మునిధ్యేయా సదాశివకుటుంబినీ॥

సకలా

మూడవకూటమిలో ఉన్న అక్షరాలతో ఒక నామమైనది. అది మరెక్కడా కనపడదు. సకలా. సకలమైనది

పరమాత్మ. అంతటా ఉన్నదదే. సర్వమూ అమ్మే అన్న భావము. ఈ కూటమి మూక్తికి సంబందించినది. కాబట్టి నామాలన్నీ అవే చెబుతాయి.

సకలా అంటే కళలలన్నీటితో కూడిన తల్లీ అని అర్థం. స+కళ అన్నది సకల

షోడశ కళలలో 15 కళలూ మారుతూ ఉంటాయి. వీటిలో మారని కళ ఏదో అది అమ్మవారు. ఆమెకు వృద్ధి తరుగుటలేదు. సదా సకల కళలతో ఉంటుంది. చతుష్షష్టికళలు కలది, చంద్రకళలు కలది అన్న అర్థం. సర్వ విద్యల రూపం సకలా.

పరమాత్మను తెచ్చి ఇచ్చే జ్ఞానము అమ్మవారు. ఆమె సకలా.

శివజ్ఞానమిస్తుంది అమ్మవారు. శివజ్ఞానప్రదాయిని అని అర్థం.

ఓం సకలాయై నమః

——-

సచ్చిదానందా

సచ్చిదానంద స్వరూపంగా ఉన్నది.

సత్ చిత్ ఆనందం. సత్త్వమగు కాలత్కయమునందు బాదింపబడకుండుట.

స్వప్రకాశంతో వెలుగుతున్నది.

శాశ్వతమై కెవల ఆనందరూపమై ఉన్నది.

సచ్చిదానందమే ఆనందం. అదే సత్. అది జ్ఞానంతో కూడిన చిత్.

సృష్టికి ముందు ఉన్నది కేవల సచ్చిదానందమే. ఆ పరబ్రహ్మ అమ్మ.

ఓం సచ్చిదానందాయై నమః

————-

సాధ్యా

సాధ్యామగునట్టిది. సాధన వలన పొందేది సాధ్యా. సిద్ధావస్థలో పొందేది.

సిద్ధులు ఎన్నో ఉన్నా మనకు కావలసినది అమ్మవారు. అమ్మ భక్తి వలన పొందవలసినది అమ్మ పదమే. పొందవలసినది అమ్మే. అమ్మను తన స్వస్వరూపానికి వేరు కాదని తెలుసుకోవటమే సాధ్యా.

సాధన ద్వారా పొందవలసిన పరతత్త్వమే సాధ్యా

ఓం సాధ్యా యై నమః

---

సకలా సచ్చిదానందా సాధ్యాసద్గతిదాయినీ।

సనకాది మునిధ్యేయా సదాశివకుటుంబినీ॥

(మునుపు సాధ్యా వరకూ చెప్పుకున్నాము)

సద్గతిదాయినీ

సద్గతి ఇచ్చునది.

సద్గతి అంటే పునరావృతరహితం.

గతి అంటే గమ్యతి ఇతి గతిః. పొందబడునది, తెలియబడునది. ఏది తెలియబడుచున్నదో అది గతి.

పొందవలసినది ఏదో తెలుసుకుంటే మానవులు దాని కొరకు కోరిక కలిగి పొందే ప్రయత్నం చేస్తారు. అంతేకాని పనికిరాని వాటి కొరకు ప్రయత్నించరు.

కాని ఆ పొందవలసినది తెలుసుకోవటమే జ్ఞానం. అందు విజ్ఞులు ఉత్తములను అనుసరించటము.

బ్రహ్మోవిదాప్నోతిపరమ్ అని ఉపనిషత్ మాట. బ్రహ్మవేత పరమగుదానిని(ఉత్తమైనన దానిని పొందుతున్నాడు).

బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి అని ముండకంలో మాట. అంటే బ్రహ్మవేత్త బ్రహ్మమే. ఆ బ్రహ్మమును తెలుసుకుంటే అమృతతుల్యమగుతారు. అమృతతుల్యమంటే ఏది శాశ్వతమో అది. అది బ్రహ్మమే.

కాబట్టి  అజ్ఞానం పోగొట్టి స్వరూపానందం తెలియచేయటం సద్గతి.

ఓం సద్గతిదాయిన్యై నమః

---

సనకాదిమునిధ్యేయా

సనకాది మునులు అమ్మవారిని ధ్యానించారు. వారు సృష్టి మునుపు మానవ సృష్టి చెయ్యమంటే కాదని తపస్సును ఎన్నుకున్నారు.
మనన శీలము కలవారు మునులు. మననము అంటే సాక్షాత్కారం.
బ్రహ్మ మానస పుత్రులు. జ్ఞానము వైరాగ్యం మెండుగా కలిగి మోక్ష మార్గంలో పయనించినవారు వీరు. వీరు సనక, సనందన, సనాతన, సనత్కుమారులు. వీరు చింతలు లేనివారు. వీరు సదా స్వాత్మలో ఆనందం అనుభవించువారు.
"త్వం వా ఆహమస్మి భగవో దేవతే అహం వైత్వమసి (దేవతా నీవే నేను, నేనే నీవు) అన్న భావములో మునిగియుండే ముని శ్రేష్ఠులు వీరు. వీరు అమ్మవారి భక్తులు.

ఓం సనకాదిమునిధ్యేయాయై నమః

—-

సదాశివకుటుంబినీ
త్రిగుణారూపుడు, త్రిపురాలలో ఉండేవాడు ఆవల కూడా నిండినవాడు సర్వత్రా యున్నవాడు సదాశివుడు.
ఆయన ఇల్లాలు మన అమ్మవారు. అంజుకే ఆమే సదాశివకుటుంబినైనది.
అట్టి తల్లిని మనం ధ్యానిస్తున్నాము.

ఓం సదాశివకుటుంబిన్యై నమః

---

సకలాధిష్ఠానరూపా సత్యరూపా సమాకృతిః
సర్వప్రపంచనిర్మాత్రీ సమానాధిక వర్జితాః॥

సకలాధిష్ఠానరూపా

సకలమునకు అధిష్ఠానముగా ఉన్నది అమ్మవారు.

"ఆధాత ఆదేశో నేతి నేతి" అన్నది ఉపనిషత్‌మాట.

అంటే కార్యకారణాలకు సామానాధికరణ్యము తెలుస్తుంది. అంటే కార్యము కారణము కంటే అభిన్నము అన్న జ్ఞానము భ్రమరూపమైనది.

అంటే నేతి నేతి- ఇది కాదు ఇది కాదు అని బ్రహ్మం గురించి చింతన చెయ్యాలి. ఇలా నేతి నేతి అంటూ వెడుతుంటే ప్రకృతి కూడా ఈవలే ఉన్నదని తెలుస్తుంది. ఈ నేతి నేతిలో పడక అన్నింటికీ ఆవల యున్నదే బ్రహ్మమని ఆమె యే పరదేవత యని అర్థమవగలదు. ఆమెయే సకలముకి అధిష్ఠానముగా ఉంది.

ఓం సకలాధిష్ఠానరూపాయై నమః

———-

సత్యరూపా

సత్యమగు రూపం, సత్యమే రూపము అని కూడా చెప్పుకోవచ్చు.

సత్యం అంటే ఏమని ప్రశ్న వస్తుంది.

జడానృతము లేనిది అనగా మార్పు చెందనిది, సచ్చిదానందరూపం కలది. అనాదిగా ఉన్నది. కాలాలకు అతీతంగా ఉన్నది. సర్వప్రపంచం యొక్క నిర్మాత్రి.

ఓం సత్యరూపాయై నమః

———

సమాకృతిః

సమమైన ఆకృతి కలది.

సమమగు, అభిన్నమగు అంటే సచ్చిదానందరూపముగలది. ఆకృతి అంటే మూర్తిత్వతం. సమమగు మూర్తి. యథా శాస్త్రప్రమాణమగు విగ్రహము. గుణ బల వీర్య యశోగాంభీరధైర్య ఇంగిత పరిజ్ఞాన సర్వజ్ఞత్వాది బహుళ ధర్మ విశేషములచే సదాశివునుతో సమానమగు మూర్తి గలది. కాబట్టి సమాకృతి.
చతుర్విధ భూత సమూహమందు వారి వారి ప్రారబ్ధానుసారంగా వారి యందు సమంగా ఉన్నది సమాకృతి. అంటే ఆయా ప్రాణులందు సమానమైన నివాసయోగ్యమైన మూర్తి కలది. కర్మాధ్యక్షత కలిగి వారి వారి కర్మానుసారం ఫలములందించటములో పక్షపాత రహితమగు మూర్తి సమాకృతి.
బాలయవ్వనవృద్ధ వికారాలు లేక ఏకప్రకారముగా సమానమైన రూపము కలది. నిత్యయవ్వనశాలి అయిన మూర్తి కలది సమాకృతి. ఇన్ని విషయాల వలన ఏకరూపముగా ఉన్న తల్లి సమాకృతిః.

ఓం సమాకృతయై నమః

---

సర్వప్రపంచనిర్మాత్రీ

సర్వప్రపంచాన్నీ నిర్మించినది.
ప్రవచించబడునది అంటే విస్తరించబడునది ప్రపంచం. సర్వమగు ప్రపంచం సరివప్రపంచం.
సంసారం అనాది అవటం చేత, మోక్షస్థితికి కారణం కూడా అవటం చేత, సర్వకాలలాలో ఉన్నందున సంసారానికి సర్వప్రపంచమని పేరు.
ఏకం బీజం బహుధా యః కరోతి అని ఉపనిషత్తు ప్రపంచం గురించి అన్న మాట.
అట్టి ప్రపంచానికి నిర్మాత్రి అమ్మవారు. నిర్మాణమంటే అభివ్యక్తి.
ఈ ప్రపంచాని నిర్మించినది అని భావం.

ఓం సర్వ ప్రపంచ నిర్మాత్ర్యై నమః

---

సమానాధికవర్జితా

అధికులు సమానులు లేరు అమ్మవారికి.

కులశీలజాతి గుణాలచే తుల్యమైన వారు సమానులు. అట్టి గుణాలే ఎక్కువగా ఉన్నవారు అధికులు. సమానులచే గాని, అధికులచే గాని ఈమె వర్జిత. అంటే అటువంటివారు లేనటువంటి తల్లి. వారికి ఉపమానం కూడా ఉండదు. అటు వంటి మరో వస్తువు ఉంటే పోల్చవచ్చు. కాని లేకపోతే పోల్చలేము. విశ్వానికి అధికులు, సమానమైన మరోటి లేనిదైన జగదంబను పోల్చ తగినది మరోటి విశ్వమందు లేదు. అందుకే శ్రుతులు "ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ" అని బ్రహ్మం గురించి చెప్పాయి.

ఓం సమానాధిక వర్జితాయై నమః

---

సర్వోత్తుంగా సంగహీనా సగుణా సకలేష్టదా
కకారిణి కావ్యలోలా కామేశ్వరమనోహరి॥

సర్వోత్తుంగా

సర్వం కంటే అమ్మవారు ఉత్తుంగా అంటే

ఉన్నతమైనది.

కార్యం కంటే కారణం అధికం. కాబట్టి సర్వానికీ కారణమైన తల్లి సర్వం కన్న ఉత్తుంగమైనది. ఉన్నతమైనది.

సర్వభూతములు బ్రహ్మంలో అంశ మాత్రమే.

బిందువులో ఉన్న శక్తి అని మరో అర్థం.

ఓం సర్వోత్తుంగాయై నమః

——-

సంగహీనా

నిస్సంగ. అవయవత్వం, కారణత్వం, గుణత్వం. ఇవి లేకుండటము గాని, నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వరూపత్వం పొంది ఉండటము కాని సంగం లేదా సంబంధం లేనట్టిది కాబట్టి సంగహీనా.

చక్రం తిరుగుతుంటే మధ్యలో ఉన్న ఆధారం తిరగదు. మనము ఆ ఆధారం పట్టుకుంటే మనకూ తిరుగుడు ఉండదు. మనమూ సాక్షీభూతంగా చూడవచ్చు. ఇలా మరో అర్థం చెప్పుకోవచ్చు.

ఓం సంగహీనాయై నమః

—————-

సగుణా

గుణములచే వర్తించునట్టిది. సమమగు గుణములు కలది సగుణ.
ఏకప్రకారమైన సత్యకామాది గుణాలు కలది.
గుణీ సర్వవిద్య అన్నది ఉపనిషత్తు.
ఎవడు గుణములు కలిగి ఉంటాడో వాడు సత్యకాముడు. సత్యసంకల్పుడు. వేదం బ్రహ్మం గురించి చెప్పినప్పుడు సత్యకామః సత్య సంకల్పః అని చెప్పి ఊరుకుంది.
బిందువు త్రికోణములో ఉన్నది. బిందువులో త్రిగోణం ఉండి మిగిలినవిపట్టనిది సగుణా.

ఓం సగుణాయై నమః

—————-

సకలేష్టదా

సకలములను ఇష్టంగా ఇచ్చునది.
ఏది పొందింతే ఇక పొందవలసినదిలేదో అది సకలేష్టదా. అన్నీ పరమాత్మ అని తెలిసినవాడు.
సకలమైనది కాబట్టి సకలేష్టదా.

సకలమైనది పరమాత్మ. అంతటా ఉన్నదదే. సర్వమూ అమ్మే అన్న భావము. ఈ కూటమి మూక్తికి సంబందించినది. కాబట్టి నామాలన్నీ అవే చెబుతాయి.
సకలా అంటే కళలలన్నీటితో కూడిన తల్లీ అని అర్థం. స+కళ అన్నది సకల

షోడశ కళలలో 15 కళలూ మారుతూ ఉంటాయి. వీటిలో మారని కళ ఏదో అది అమ్మవారు. ఆమెకు వృద్ధి తరుగుటలేదు. సదా సకల కళలతో ఉంటుంది. చతుష్షష్టికళలు కలది, చంద్రకళలు కలది అన్న అర్థం. సర్వ విద్యల రూపం సకలా.

పరమాత్మను తెచ్చి ఇచ్చే జ్ఞానము అమ్మవారు. ఆమె సకలా.

శివజ్ఞానమిస్తుంది అమ్మవారు. శివజ్ఞానప్రదాయిని అని అర్థం.

ఓం సకలేష్టదాయై నమః

---

కకారిణి

తృతియ ఖండములో ద్వితియ వర్ణమైన “క” అవయవముగా కలిగిన తల్లి.

ఓం కకారిణ్యై నమః

---

కావ్యలోలా

వేదవ్యాసులు, వాల్మీకి మున్నగు కవులు రచించిన కావ్యా లలో అమ్మవారు లో ల. అంటే రసానుభూతి కలిగివుండటం.

అందలి విషయాలన్నీ అమ్మ గురించే యని. పైగా కవులు చేసిని స్తుతుకి సంతోషిస్తుందని కూడా మరో అర్థం.

ఓం కావ్యలోలాయై నమః

---

కామేశ్వర మనోహరి

కామేశ్వరుని మనస్సును హరించినది కామేశ్వర మనోహరి.

ఓం కామేశ్వరమనోహరాయై నమః

——

కామేశ్వరప్రాణనాడీ కామేశోత్సంగవాసినీ
కామేశ్వరాలింగితాంగీ కామేశ్వరసుఖప్రదా॥

కామేశ్వర ప్రాణనాడి.

————

అమ్మవారు కామేశ్వరుని యొక్క ప్రాణనాడి.
నాడులు ద్వారా ప్రాణం సంచరిస్తుంది.
శివశక్తుల సామరస్యమే బిందువు. ఇక బిందువులో వచ్చే నామాలన్నీ ఇద్దరూ ఒక్కటే అని చెప్పటం.
శివునితో శక్తి అవిభాజ్యంగా ఉన్నదని కామేశ్వర నామాలు వస్తాయి. ఇవి వారి సామ్యాని సారూప్యాన్ని చెబుతున్నాయి.
శ్రీచక్రంలో ఇద్దరి కలయికే బిందువు. ఆ బిందువు దగ్గరకొచ్చే సరికే ఇద్దరుండరు. ఏకంగా ఒక్కటే కనపడటం శివశక్తి రూపం.
కామేశ్వరుడు అంటే సృష్టి చెయ్యాలన్న సంకల్పం కలిగినవాడు. అంటే ఆయనలో శక్తి జాగృతమై ఉంది. ఆ జాగృతమై ఉన్న శక్తి అమ్మవారు. ఇక నామాలన్నీ వీరి ఏకత్వాన్ని చెబుతాయి.
అమ్మవారు అలా కామేశ్వరుని యందు సంచరిస్తూ ప్రాణములను నిలుపుతుందట.
"ఇడయాతు బహిర్యాతి" ఇడా నాడి ద్వారా ప్రాణవాయువు బయటకు వెడుతుంది, లయఖండ వచనమునను సరించి ఇడానాడిని ప్రాణనాడి అన్నారు.
ఈశ్వరునిలో అంతర్యామిగా అమ్మవారు ఉన్మదని ఈ నామాంతో భావన చెయ్యాలి.
ఓం కామేశ్వరప్రాణనాడ్యై నమః

——

కామేశోత్సంగవాసినీ

కామేశ్వరుని వామాంకమున ఈమె వసించును.
ఓం కామేశోత్సంగవాసిన్యై నమః

———-

కామేశ్వరాలింగతాంగీ

కామేశ్వరుని చే ఆలింగతము అంగీ కృతముగా యున్నది.

ఓం కామేశ్వరాలింగతాంగ్యై నమః

——————-

కామేశ్వరసుఖప్రదా

కామేశ్వరునికి సుఖము కలిగించునది.

ఓం కామేశ్వరసుఖప్రదాయై నమః

———————————

కామేశ్వరప్రణయనీ కామేశ్వరవిలాసినీ
కామేశ్వరతపఃసిద్ధిః కామేశ్వరమనఃప్రియా ॥

కామేశ్వర ప్రణయినీ:

————

కామేశ్వరుని యొక్క ప్రణయినీ.
శ్రీచక్రంలో శివశక్తులఇద్దరి కలయికే బిందువు. ఆ బిందువు దగ్గరకొచ్చే సరికే ఇద్దరుండరు. ఏకంగా ఒక్కటే కనపడటం శివశక్తి రూపం.
కామేశ్వరుడు అంటే సృష్టి చెయ్యాలన్న సంకల్పం కలిగినవాడు. అంటే ఆయనలో శక్తి జాగృతమై ఉంది. ఆ జాగృతమై ఉన్న శక్తి అమ్మవారు. ఇక నామాలన్నీ వీరి ఏకత్వాన్ని చెబుతాయి.

కామేశ్వరునకు పరమానందము కలిగించు ఏ రూరముందో ఆ రూపమును పొందిన తల్లి అని అర్థం.

ఓం కామేశ్వరప్రణయిన్యై నమః

————

కామేశ్వరవిలాసినీ

కామేశ్వరుని యొక్క విలాసమనగా జగదాత్మకమగు వివర్తం. అట్టి విలాసము కలది.

ఓం కామేశ్వరవిలాసిన్యై నమః

———-

కామేశ్వరతపస్సిద్ధిః

కామేశ్వరుని తపస్సు అంటే జగత్తును సృష్టించటమనే తపస్సు. ఆయన ఆలోచనయే తపస్సు. ఆయన ఆలోచనలు అమ్మవారి వలననే సిద్ధించబడతాయి. స్త్రీ పురుష రూపముగా బేధమొనరించి సృష్టికి కారణమైనది.

ఓం కామేశ్వర తపఃసిద్ధ్యై నమః

————

కామేశ్వర మనఃప్రియాః

కామేశ్వరునికి ప్రియమైనది.

ఓం కామేశ్వరమనఃప్రియాయై నమః

————————

కామేశ్వర ప్రాణనాథా కామేశ్వరవిమోహినీ

కామేశ్వర బ్రహ్మవిద్యా కామేశ్వరగృహేశ్వరీ॥

ఈ కామేశ్వర నామాలన్నీ శివశక్తుల అభేదాన్ని చెబుతాయి. శ్రీవిద్యలో సమయాచారంలో శివునకు శక్తికీ అబేధం.

కామేశ్వరప్రాణనాథా

కామేశ్వరుని యొక్క ప్రాణం. లేదా కామేశ్వరుని ప్రాణనాథునిగా గలది.
ఓం కామేశ్వరప్రాణనాథాయై నమః

——-

కామేశ్వర విమోహినీ

కామేశ్వరుని విమోహింపచేసినది. తాను భిన్నమని మనం దంపతులమనీ విమోహింపచేసి సృష్టించినది కాబట్టి కామేశ్వర విమోహినీ.
ఓం కామేశ్వరవిమోహిన్యై నమః

——-

కామేశ్వరబ్రహ్మవిద్యా

కామేశ్వరుని యొక్క బ్రహ్మవిద్య. కామేశ్వరుని యొక్క తత్త్వం పదార్థసాక్షాత్కారరూపమయింది.
ఓం కామేశ్వరబ్రహ్మవిద్యాయై నమః

——-

కామేశ్వరగృహేశ్వరీ
ఈమె కామేశ్వరుని యొక్క ఇల్లాలు. కామేశ్వరని యొక్క జ్ఞానం కావాలంటే అమ్మవారినే ఆశ్రయించాలి. గృహిణీ గృహముచ్యతే. కాబట్టి ఈ తల్లి కామేశ్వరుని గృహేశ్వరీ.
ఓం కామేశ్వరగృహేశ్వర్యై నమః

———

కామేశ్వరాహ్లాదకరీ కామేశ్వరమహేశ్వరీ
కామేశ్వరీ కామకోటినిలయా కాంక్షితార్థదా॥

కామేశ్వరరాహ్లాదకరీ

కామేశ్వరుని ఆహ్లాదము కలిగించునది.
ఓం కామేశ్వర్లాహకర్యై నమః

————

కామేశ్వరమహేశ్వరీ

ఈ తల్లి కామేశ్వరునికే ఈశత్వమిచ్చునది కాబట్టి కామేశ్వరమహేశ్వరీ. అంటే భగవతి యని.
ఓం కామేశ్వరమహేశ్వర్యై నమః

——-

కామేశ్వరీ

ఈ తల్లి కామేశ్వరుని ఇల్లాలు, ఆయన గృహేశ్వరి, ఆయనకే ఈశత్వమిస్తున్నది. మరి ఈమెనెమంటారు అంటే కామేశ్వరీ అని పూజిస్తారు.
కాంక్షితమగు కాంక్షకు విషయభూతములైన ఈ తల్లి కామేశ్వరీ.
ప్రార్థించబడని కోరికలను కూడా ప్రసాదించే తల్లి కామేశ్వరీ.
ఓం కామేశ్వర్యై నమః

———

కామకోటినిలయా

మరి మేము ఈ తల్లిని ఎక్కడ సేవించగలము అంటే మనకు చిరునామా కూడా చెబుతున్నారు. కామకోటిలో యని. కామకోటిలో నిలయమైన ఈ తల్లి కామేశ్వరి.
శివునకై తపస్సు చేసి ఆ ఈశత్వమును స్వాధినం చేసుకున్న శ్రీచక్రవాసిని.

ఓం కామకోటినిలయాయై నమః

---

కాంక్షితార్థతా

కాంక్షితములకు అర్థములనిచ్చునది. కోరికలు తీర్చే తల్లి. ఈ కామకోటిలోని తల్లిని సేవిస్తే కోరిన కోరికలతో పాటూ మోక్షమన్నదీ ఇచ్చి ఉపాసకులకు మోక్షప్రదాయిని.
ఈ తల్లే కామాక్షీ.
ఓం కాంక్షితార్థతాయై నమః

---

లకారిణీ లబ్ధరూపా లబ్ధధీర్లబ్ధవాంచితా
లబ్ధపావమనోదూరా లబ్ధాహంకారదుర్గమా॥

---

లకారిణీ
లకారము రూపముగా కలది.
లకారము మూడవ కూటమిలో మూడవ వర్ణం(అక్షరముగా)గా ఉన్నదని భావన.
ఓం లకారిణ్యై నమః

---

లబ్ధరూపా

లబ్ధమగు రూపము కలది.
సగుణ రూపము, నిర్గుణ రూపములులన్నీ ఆ తల్లివే.
ఇవే గుణములు అని చెప్పలేనిది. అన్ని గుణములు కలదీ. కాబట్టి లబ్ధరూపా.

రూపాలకు అతీతమైనది రూపం తీసుకునేదని భావన.

ఓం లబ్ధరూపాయై నమః

---

లబ్ధధీః

లబ్ధమగు బుద్ధులు కలది. అంతఃకరణ వృత్తులు ధీ శబ్దంచే చెప్పబడుతుంది.

పరమాత్మ సర్వత్రా స్వప్రకాశముతో ఉన్నా
మట్టి కుండలా వ్యక్తమైనట్లు (మారినట్లుగా) బుద్ధి వలన తెలియపడుచున్నాడు. అంతఃకరణములో ప్రతిఫలించే చిద్రుపము జీవుడు.
జీవుడికి, ఆత్మకు, ఈశ్వరునికి బ్రహ్మం యందు ఉంచే చైతన్యం ఒక్కటే. బుద్ధి యందు ప్రతిఫలించిన చిద్రూపము లబ్ధధీః.

ప్రత్యగాత్మ - పరమాత్మలను వేరు చేసేది మాయ. మాయ వలన ప్రత్యగాత్మ తాను పరమాత్మకు వేరని తలుస్తాడు. కాని మహావాక్య విచారం వలన నేను బ్రహ్మం అన్న బుద్ధి వికసిస్తుంది. లబ్ధధీః అన్నది ఈ జ్ఞానం బుద్ధి యంచు ప్రచోదనం కావటమే.

ఓం లబ్ధధియై నమః

———-

లబ్ధవాంచితా

లబ్ధమగు వాంచితములు కలది.

వాంఛకు విషయభూతమైనది ఇష్టం. పొందవలసినదేదీ లేదిని జగన్మాత. అంటే అమ్మవారు ఆప్తకామయన్నమాట.

ఓం లబ్ధవాంచితాయై నమః

———

లబ్ధపాపమనోదూర

పాపం పొందిన మనస్సు కలవారికి అమ్మవారు దూరంగా ఉంటుంది. పాపచింతన కలవారు లబ్ధపాపులు. వర్ణాశ్రమవిధులను ఆచరించటము ధర్మాచారణము. అది ఈశ్వరార్పణబుద్ధి తో చెయ్యాలి. అది మోక్షహేతువు. ఈశ్వర స్పృహలేని వారు పాపచింతన కలవారు. వారికి అమ్మవారిని పొందటం దుర్లభం.

ఓం లబ్ధరాపమనోదూరాయై నమః

——

లబ్ధాహంకారదుర్గమా

అహంకారమున్నవారు పొందలేనిది అమ్మవారు. అహంకారమనగా అభిమానం. అహంకారం అసుర ప్రవృత్తి. తామస రాజస ప్రవృత్తు అహంకారములు. ఇటు వంటి దుణములున్నవారు అమ్మవారిని తెలుసుకోలేరు. దంబము, దర్పము, అభిమానము, క్రోదము, పారుష్యము, అజ్ఞానము, అసురీసంపదలని భగవద్గీతలో చెప్పబడింది.

సత్వగుణములున్నవారు ప్రకాశవంతులై ఉంటారు.

అసురీ గుణములను వదిలించుకుంటే గానీ అమ్మ అనుభవంలోకి రాదు.

వేదాంత విజ్ఞానముతో నిశ్చయమగు బ్రహ్మజ్ఞానం పొంది సర్వ కర్మలు సన్యసించిశుద్ధసత్త్వులకే మోక్షము లభ్యమని శ్రుతి వాక్యం.

ఓం లబ్ధాహంకారదుర్గమాయై నమః

---

లబ్ధశక్తిర్లబ్ధదేహా లబ్ధైశ్వర్యసమున్నతిః
లబ్ధవద్ధిర్లబ్ధలీలా లబ్ధయౌవనశాలినీ॥

---

లబ్ధశక్తి

లబ్ధమైన శక్తి కలది.

సకల సామర్థ్యములను కలిగుటకు హేతువైన మాయాశక్తి కలిగియుండటం.

మహేశ్వరుని ఆత్మశక్తియే జగత్కారణముని మునులు దర్శించారు. ఈ శక్తే ప్రకృతి శక్తి. సర్వశక్తివంతమైనది. అదే లబ్ధశక్తి.

ఓం లబ్ధశక్త్యై నమః

---

లబ్ధదేహా

లబ్ధదేహా అంటే విగ్రహం కలది. కర్మల వలన శరీరం మానవశరీరం. అమ్మవారికి కర్మలు ఉండవు. అన్ని కర్మలూ ఈమె అధీనమైఉంటాయి. భక్తుల కోసం అవతారం ధరించింది కాబట్టి లబ్ధదేహా.

ఓం లబ్ధదేహాయై నమః

———-

లబ్దైశ్వర్యసమున్నతిః

ఐశ్వర్యము కల అధిపత్యం.

"నా యొక్క దివ్యమైన ఐశ్వర్యముకు అంతంలేదు" అన్న స్మృతులు "సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽంతర్యామ్యేష యోనిః సర్వశ్య" అన్నది.

పరమేశ్వరుడు సర్వేశ్వరుడు, సర్వజ్ఞుడు, అంతర్యామి అన్నింటికీ కారణము.

ఈశ్వరుని ఉపాసించిన మునులు నిరుపాధిక మహేశ్వర్యము కలిగి యున్నారు.

ఓం లబ్దైశ్వర్యసమున్నత్యై నమః

——

లబ్ధవృద్ధిః

వృద్ధి అంటే వ్యాప్తి. లబ్ధవృద్ధి అంటే సర్వవ్యాపకత్వంకు సూచన.

అమ్మవారిని ఆశ్రయించే సర్వ రూపాలున్నవి. సర్వరూపాలు అమ్మవారి నుంచి వ్యాపిస్తున్నవని భావన.

ఓం లబ్ధవృద్ధ్యై నమః

——

లబ్ధలీలా

లీలలంటే అన్య ప్రయోజనకరమగు వ్యాపారములు. పనులు. అమ్మవారి కార్యాములు లీలలు.

లబ్ధమగు లీలలు చేయునది. లేదా కలిగినది.

ఓం లబ్ధలీలాయ్యై నమః

——-

లబ్ధయౌవనశాలునీ

అస్థిత్వం, జననము, వృద్ధి మానవులకు సహజం.
ఇవి లేనివి జగదంబ. సదా యౌవనంలో ఉంటుంది. ఈమెకు జరాబాల్యాలు లేవు. ఏకరూపంగా ఉంటుంది.
“అజరోఽమృతతోఽభయో బ్రహ్మ” అనిన ఉపనిషత్ మాట.
ఏకరూపముగా ఉన్న తల్లి లబ్ధయవ్వనశాలినీ.

ఓం లబ్ధయవ్వనశాలిన్యై నమః

---

లబ్ధాతిశయసర్వాంగసౌందర్యా లబ్ధవిభ్రమా
లబ్ధరాగా లబ్ధపతిర్లబ్ధనానాగమస్థితిః॥

—

లబ్ధాతిశయసర్వాంగసౌందర్యా

సర్వాంగములందు లబ్ధమైన సౌందర్యాతిశయం కలది. సుందరమైనది సౌందర్యం. సర్వాంగముల యొక్క అతిశయ సౌందర్యం. అట్టి సౌందర్యం ఈయె యందు లబ్ధమైయింది. నిగుడీకృతమైయింది. యథాశాస్త్రోక్తమగు అవయములు కలది. సరివమనోహరమైన మూర్తి.
“స తప్య పిరతిమాఽస్తి” ఈశ్వరునికి ఉపమానభూతమైనది లేదని ఉపనిషత్ చెబుతుంది.

ఓం లబ్ధాతిశయసర్వాంగసౌందర్యాయై నమః

---

లబ్ధవిభ్రమా

విభ్రవము అంటే బాలక్రీడ. అంటే పిల్లలాట. చాలా చిన్న క్రీడ. అమ్మవారికి ప్రపంచ విన్యాసం బాలల ఆట వంటిదని భావన. ఇది అమ్మవారి సర్వాత్మకత్వమును, సర్వకర్తృత్వమును సూచిస్తుంది.

ఓం లబ్ధవిభ్రమాయై నమః

---

లబ్ధరాగా

సజాతీయమగు రాగము అంటేకామము కలిగియున్నది.
"సోఽకామయత" అని తైతిరియం చెబుతుంది. అంటే అనేకం కావాలన్న కోరిక. ఒక్కటిగా యున్న పరమాత్మ అనేకం కావాలన్న కోరికే సృష్టికి మూలం కదా. అదే లబ్ధరాగా.

ఓం లబ్ధరాగాయై నమః

---

లబ్ధపతి

స్వేచ్ఛచే స్వయంవరమున లబ్ధమైన కామేశ్వరుడ్ని పతిగా పొందినది యని భావం. లబ్ధపతి.

ఓం లబ్ధపతయే నమః

---

ఓం లబ్ధమానాగమస్థితిః

లబ్ధమగు అనేక ఆగమముల స్థితి కలిగినది.

ఆగమము అంతటా కర్మోపాసనా జ్ఞానకాండల చేత వాటి అంగములు గమనం చేయునది. అంటే ప్రకాశింపచేయునది.

ఆగమములు అనగా వేదాలు. స్థితి అంటే పరిపాలన.

వేదాలు చేప్పిన మర్యాద, కర్మోపాసనా, జ్ఞానకాండలలో చెప్పబడింది. అది అమ్మవారి గురించి చెప్పబడినదే.

వేదములు స్వతఃప్రమాణములు. మరో పిరమాణమక్కర్లేదు.

“సర్వే వేదా యత్రైకం భవతి” సర్వవేదములు బ్రహ్మం యందు ఏకమవుతున్నవి.

వేదాలను ప్రళయకాలంలో సంరక్షించి, సృష్ట్యాదియందు హిరణ్యగర్భునియందు ప్రతిభాసింపచేస్తుంది అమ్మవారు.

తాను దంపతీ రూపం ధరించి ధర్మాలను అనుష్ఠించి ఇతరులచే అనుష్ఠింపచేస్తుంది.

ఓం లబ్ధనానాగమస్థిత్యై నమః

---

లబ్ధభోగా లబ్ధసుఖా లబ్ధహర్షాభిపూరితా
హ్రీంకారమూర్తి హ్రీంకారసౌధశృంగకపోతికా ॥

లబ్ధభోగా

లబ్ధమగు భోగం కలది.

భోగమంటే సుఖమని అర్థం. సుఖాలను మాత్రమే కలిగియున్నది అమ్మవారు.

ఆనందస్వరూపమే అమ్మవారు. కాబట్టి సిద్ధిస్వరూపి. నిత్యమైన ఆనందముకు రూపమే ఆమె.

ఓం లబ్ధభోగాయై నమః

———-

లబ్ధసుఖా

లబ్ధమగు సుఖం. అనుకూలత్వం తెలియచేయునది. అనుకూలతయా వేదనీయం సుఖం అని సుఖానికి నిర్వచనం.

ఓం లబ్ధసుఖాయై నమః

———-

లబ్ధహర్షాభిపూరితా

లబ్ధమగు హక్షం చేత అభిపూరిత. హర్షమనగా తృప్తి వలన కలుగునట్టి చిత్తోల్లాసము. ప్రసన్న ముఖము కలిగిన వారికి హర్షం అభివ్యక్తికరించబడుతుంది. అట్టి హర్షం ఎక్కువతక్కువలు లేకుండా యుంటుంది. హర్షమునకు ఆశ్రయముగా కలది. నిత్య ప్రసన్నముఖి గా ఉన్నది అమ్మవారు.

ఓం లబ్ధర్షాభిపూరితాయై నమః

———

హ్రీంకారమూర్తి.

చెప్పబడినది, చెప్పునట్టిదానికి అభేదం హ్రీం.
వాచ్యముకు, వాచకముకు భేదము లేదిక్కడ.
హ్రీంకారమే మూర్తిగా కలది.
ఓం హ్రీంకారమూర్త్యై నమః

———-

హ్రీంకారసౌధశృంగకపోతికా

హ్రీంకారమన్న సౌధము యొక్క శృంగమున ఈమె కపోతిక(పావురము).
సుధా(సున్నం) మయమగునది సౌధము.
శృంగమనగా శిఖరము. సౌధశికరము.
నిరుపాధికమగు విశ్రాంతి వలన కలుగు సుఖానిభముకు హ్రీంకారము హేతువు. ఇది సౌధముతో పోల్చబడింది.

హ్రీంకారములోని హ శ్వేతవర్ణం.
రేఫము లోహితవర్ణము. ఇటుకలతో కట్టిబడిన అధోబిత్తికి ఉపమానం. పరదేవత ఇక్కడ కపోతికతో పోల్చబడింది.

ఓం హ్రీంకారసౌధశృంగకపోతికాయై నమః

---

హ్రీంకారదుగ్ధాబ్ధిసుధా హ్రీంకారకమలేందిరా
హ్రీంకారమణిదీపార్చి హ్రీంకారతరుశారికా ॥
———-

హ్రీంకారదుగ్ధాబ్ధిసుధా

హ్రీంకారమను పాల సముద్రమందు సుధ వంటిది అమ్మవారు.
దోహము (పితుకుట) వలన కలుగునది దుగ్ధము. దుగ్ధాబ్ధి అంటే క్షీరసముద్రం. క్షీరసముద్రంలో సంజీవకత్వం అంటే అమృతత్వం ఉంది. హకారము శ్వేతవర్ణము కలిగి ఉంటుంది. మరియు అమృతహేతువు కాబట్టి దుగ్ధబ్ధిగా చెప్పబడింది.
హ్రీకారమన్న పాల సముద్రంలో అమృతంగా అమ్మవారిని సేవించిన వారికి నిత్యత్వం కానవస్తుంది.

ఓం హ్రీంకారదుగ్ధాబ్ధిసుధాయై నమః

---

హ్రీకారకమలేందిరా
హ్రీకారమను కమలము నందు లక్ష్మి అమ్మవారు.
హ్రీకారము విచిత్ర వర్ణము కలిగి ఉంది. పరమ ప్రీతికరమైనది. ఇక్కడ హ్రీంకారము కమలముతో

పోల్చపడింది. హ్రీంకార వాచార్థం పరదేవతే. సర్వపురుషార్థాలు కలగచేస్తుంది. హ్రీకారములో అమ్మవారు కొలువైవుంటుంది. లక్ష్మీదేవి కమలములో నివాసముంటుంది. అలా హ్రీంకారమందు పరదేవత కొలువై ఉంటుంది.

ఓం హ్రీకారకమలేందిరాయై నమః

---

హ్రీంకారమణిదీపార్చిః

హ్రీంకార మన్న మణిదీపములో అర్చిస్సు అంటే వెలుగు అమ్మవారు.
అధిదైవికమైన ప్రమాదాలు లేని మణిదీపం. మణిదీపము యొక్క ప్రకాశము అమ్మవారు.
ఈ ప్రకాశము విలువ మహాతిశయము. అమ్మవారు నిరవధికమగు మహాత్త్వము కలిగిన హ్రీంకాకము యొక్క వాచ్యార్థం. హ్రోంకారోపాసకులకు అమ్మవారు ప్రకాశమవుతుంది. హ్రీంకారమును ఉపాసించిన వారికి ఇష్టపదార్థం లభ్యమై జీవితం సుఖమయవవుతుంది.

ఓం హ్రీంకారమణిదీపార్చిషే నమః

---

హ్రీంకారతరుశాయికా

హ్రీంకారమన్న వృక్షమందు ఈమె శారిక. అంటే చిలుక.
తరువంటే తరింపచేయునది. ఫలాలకై తననాశ్రయించిన వారికి ఫలమిచ్చేది వృక్షం. అటువంటి తరువు మీద ఎర్రని కాళ్ళు కలిగిన చిలుక ఈమె.
చిలుక మనుష్య బాష మాట్లాడుతుంది.
హ్రీంకార సంబంధిచిన వేదవాక్కును ప్రకాశింపచేయుటే చిలకపలుకులని అర్థం.

ఓం హ్రీంకారతరుశారికాయై నమః

---

హ్రీంకారపేటకమణి ర్హ్రీంకారదర్శబింబితా
హ్రీంకారకోశాసిలతా హ్రీంకారస్థాననర్తకీ॥

హ్రీంకారపేటకమణి.

హ్రీంకార మన్న పేటిక(పెట్టి) యందు అమ్మవారు మణివంటిది.

హ్రీంకారము గుప్తప్రణవము. దాచుకోవలసినది. దాచుకోతగినది. గుహ్యామైనది. కాబట్టి ఇలా ఉదహరించబడినది. ఇది ఎంతో ఘనమైనదని చెప్పబడింది.

ఓం హ్రీంకారపేటకమణయై నమః

---

హ్రీంకారదర్శబింబితా

హ్రీంకారమన్న అద్దములో అమ్మవారు ప్రతిబింబమట.

హ్రీంకారము వేదములో చెప్పబడింది. ఇది ఆదర్శసామ్యము.

హ్రీంకారములో ప్రతిబింబమై ఓప్పుచున్నదని భావము.

ఓం హ్రీంకారదర్శబింబ్తాయై నమః

---

హ్రీంకారకోశాసిలతా

హ్రీంకారమన్న కోశమందు అమ్మవారు అసిసత. అంటే ఖడ్గధార.

హ్రీంకారము కోశము. ఈమె అసిలత. అతి ధీర్ఘమైన ఖడ్గం.
సర్వదుఃఖములు ఖడ్గంచే నిరోధించబడును. అలాగే పరదేవతచే సర్వదుఃఖాలు నిరోదించబడతాయి.
ఓం హ్రీంకారకోశాసిలతాయై నమః

---

హ్రీంకారాస్థాననర్తకీ

హ్రీంకారమన్న ఆస్థానములో అమ్మవారు నర్తకి. అమ్మవారు మహామాయ. మాయచేత కప్పబడిన వారు విచిత్రమైనవి చేయును. అమ్మవారు వారిచే చిత్రవిచిత్రమైనవి చేయించును.
భక్తితో శరణుకోరిన వారికి నిజతత్త్వం తెలియపరుచును.
అందుచేత హ్రీంకారమందు ఈమె నర్తకిగా చెప్పబడింది.
ఓం హ్రీంకారాస్థాననర్తక్యై నమః

---

హ్రీంకారవేదోపనిష ద్ధ్రీంకారధ్వరదక్షిణా
హ్రీంకారనందనారామ నవకల్పకవల్లరీ॥

హ్రీంకారవేదోపనిషత్

హ్రీంకారమన్న వేదమునకు పరదేవత ఉపనిషత్‌వంటిది.
హ్రీంకారమన్న దీని వలన సర్వమూ విదితమవుతున్నది. హ్రీంకారము వేదమే. హ్రీంకారవేదము.
వేదసామాన్యధర్మమగు అజ్ఞాతజ్ఞాపకత్వం ఇందులో ఉంది కాబట్టి హ్రీంకారం వేదమని చెప్పబడింది.
హ్రీంకారం యొక్క ఉపనిషత్ అంటే వేదాంతభాగం లక్ష్యార్థం "తద్బ్రహ్మోపనిషత్ పరమ్" బ్రహ్మం ఉపనిషత్‌పరము.
బ్రహ్మవేత్తలు వేదమునసుసరించి అంటే స్వాధ్యాయముచే ఔపనిషదుడగు పురుషుని తెలిసికోయత్నం

చేస్తారు.

కర్మోపాసకులు జ్ఞానసాధనముకు వినియోగిస్తారు.

అవిద్య వలన తమస్సులో పడుతారు. కేవలం విద్యనుపాసించే వారు మరింత తమస్సులో పడుతారని శ్రుతివాక్యం.

ఆత్మకాముడైనవారు బ్రహ్మమును చేరుతారు.

ఇవి శ్రుతులచే చెప్పబడినవి. ఉపనిషత్తులు మోక్షహేతువులు.

కర్మోపాసన చెప్పు వేదభాగము కంటే జ్ఞానము ను ప్రతిపాదించు వేదభాగము ఉత్తమము. ఫలమెక్కువ.

అటువంటి వేదభాగము ఉపనిషత్తులు.

హ్రీంకారము పరదేవత ప్రకాశసాధనము. హ్రీంకారోపాసన ఫలము దేవత సాక్షాత్కారము. వేదానికి ఉపనిషత్తు ఎంత ముఖ్యమైనది తెలుపుతున్నదో అలా హ్రీంకారములో అమ్మవాకు ఉపనిషత్తులా ప్రధానమైనది.

హ్రీంకారము కేవల బ్రహ్మవిద్యే.

ఓం హ్రీంకారవేదోపనిషదే నమః

హ్రీంకారాధ్వరదక్షిణా.

హ్రీంకారమన్న యజ్ఞముకు అమ్మవారు దక్షిణ అంటే సమాప్తి సాధనము.

దక్షిణ ఇచ్చినప్పుడు యజ్ఞనము పూర్తి అవుతుంది.

హ్రీంకార జపమన్నది యజ్ఞమే.

యజ్ఞము వలన దక్షిణ లభ్యమవుతుంది.

హ్రీంకార జపము వలన పరదేవత అనుగ్రహం కలుగుతుంది.

హ్రీంకారం యొక్క లక్ష్యం జ్ఞానమే.

ఓం హ్రీంకారాధ్వరదక్షిణాయై నమః

---

హ్రీంకారనందనారామనవకల్పకవల్లరీ

నందనవనమంటే ఆనందవనము. దేవేంద్రుడు తిరుగాడు వనము నందనవనము.

నందనమగు ఆరామము నందనారామము.

నవమంటే నూతనము, అతికోమలం. కల్పించునది కల్పక. కల్పకమగు వల్లరి(తీగ).

హ్రీంకారనందనారామమందు అమ్మవారు కల్పకవల్లరి.

ఉపాసకులకు వారివారి సేవను బట్టి వారి వారి కరిమలను బట్టి సర్వార్ధములిచ్చు శక్తి కలిగియున్న కల్పకవల్లి సర్వోత్కృష్టత్వం చెప్పబడింది.

హ్రీంకారము నందనారామముతో ఉపమానముగా చెప్పబడింది.

సర్వార్థలను ఇచ్చునది, విశిష్టమైన పురుషార్థాలను కలిగియున్నది, సగుణనిర్గుణోపాసకులకు ఆయా దేవతారూపములో ప్రకాశించుటచేత సమిష్టిరూపత్వం కలిగినదవుటచే, అమ్మవారు కల్పకవల్లరిగా చెప్పబడింది.

ఓం హ్రీంకారనందనారామనవకల్పకవల్లర్యై నమః

--------------------

హ్రీంకారహిమవద్గంగా హ్రీంకారార్ణవకౌస్తుభా

హ్రీంకారమంత్రసర్వస్వా హ్రీంకారవరసౌఖ్యదా॥

---

హ్రీంకారహిమవద్గంగా

హ్రీంకారమనే హిమవంతముపై అమ్మవారు గంగవంటిది.

హిమము అంటే మంచు కలవాడు హిమవంతుడు. శీతలపర్వతరాజు. అమృతము ప్రసాదిస్తుంది కాబట్టి హ్రీంకారము శీతలత్వంగా చెప్పబడింది.

సకల పురుషార్థాలను ఇచ్చే గంగ ప్రవితమైనది. అట్టి పవిత్రమైన మంత్రదేవతా స్వరూపముగా అమ్మవారు హ్రీంకారమందు అభివ్యక్తమగుతున్నది.

ఓం హ్రీంకారహిమవద్గంగాయై నమః

——————-

హ్రీంకారార్ణవకౌస్తుభ

హ్రీంకారమన్న సముద్రములో అమ్మవారు కౌస్తుభమణి వంటిది.
క్షీరసముద్రములో పుట్టిన చతుర్దశ రత్నాలలో కౌస్తుభము శ్రేష్ఠము. అలాగే హ్రీంకారములో పరదేవత కూడా స్వయంప్రకాశత్వముచే ప్రకాశించుచున్నది. హ్రీంకారములో ఉన్న పరదేవతను ఉపాసించినవారికి నారాయణానుగ్రహం కలుగుతుంది.

ఓం హ్రీంకారార్ణవకౌస్తుభాయై నమః
—————-

హ్రీంకార మంత్ర సర్వస్వా

అమ్మవారు హ్రీంకార మంత్రం యొక్క సర్వస్వము. సర్వములగు స్వములు అంటే ధనము సర్వస్వం.
సకలాధకసాధనశక్తి, సకలసంపదా హ్రీంకార మంత్ర సర్వస్వము పరదేవతయే.

ఓం హ్రీంకారమంత్రసర్వస్వాయై నమః

————

హ్రీంకార పర సౌఖ్యదా

హ్రీంకారము జపించేవారికి అన్ని సౌఖ్యాలను సమకూరుస్తుంది అమ్మవారు.
హ్రీంకారజప పరులు, హ్రీంకారఘటితమగు శ్రీవిద్యా జపపరులకు చతుర్విధపురుషార్థప్రాప్తి, అందు వలన ఆనందం కలుగుతాయి.
బ్రహ్మం యొక్క ఆనందం తెలియినవారికి భయముండదు.

అదృశ్యుడు, లింగశరీరములేనివాడు, శబ్దములచే నిర్వచింపబడనివాడు, అభయస్థితిని పొందినవాడు అభయమొందుతాడు.

బ్రహ్మము విజ్ఞానస్వరూపము. ఆనందస్వరూపము.

బ్రహ్మమును ఎరిగినవాడు బ్రహ్మమే. శ్రుతులు స్వస్వరూపజ్ఞానమిస్తాయి.

స్వస్వరూపజ్ఞానమే బ్రహ్మం. అది తెలిసినవారి బ్రహ్మవేత్తలు. హ్రీంకార వల్ల ఇది సాధ్యము హ్రీకారము సర్వసౌఖ్యాలనిచ్చే సాధనము.

ఓం హ్రీంకారపరసౌఖ్యాదాయై నమః.

——-

నేటితో

శ్రీశ్రీశ్రీ పరమహంసపరివ్రాజక శ్రీమచ్ఛంకరభగవత్పాదులు ప్రసాదించిన లలితా త్రిశతి భాష్యము సంపూర్ణం.

శంకరుల భాష్యాని పద్యరూపముగా శ్రీ రాఘవనారాయణశాస్త్రులచే ఆంధ్రీకరించబడి, తదనంతరం గరికపాటి కృష్ణమూర్తిగారిచే సరళీకృతమై, పూజ్యగురుదేవులచే ప్రవచించబడి ఈ ఉపాధిచే యధాశక్తి తేటతెలుగులో లిఖించబడినది. ఇందు దోషములు ఈ ఉపాధివి. క్షమించప్రార్థన.